మరోమారు

## నోరు పారేసుకున్న పాక్ సైన్యం

- ఉగ్రవాదుల తరహాలో భారత్‌కు హెచ్చరికలు
- సింధూ నీటిని ఆపేస్తే... మీ ఊపిరి నిలిపేస్తామంటూ ప్రేలాపనలు
- పాక్ ఆర్మీ ప్రతినిధి లెఫ్టినెంట్ జనరల్ అహ్మద్ షరీఫ్ తాజా వ్యాఖ్యలు



4

TV3 CHANNEL

## బంగ్లాదేశ్‌లో మరోమారు అనిశ్చితి

- సైన్యాధ్యక్షుడు వకారుజ్జమాన్‌తో విభేదాలు తీవ్రం
- రాజీనామాకు సిద్ధపడ్డ తాత్కాలిక అధ్యక్షుడు మహ్మద్ యూనస్

4లో....

WWW.ninadam.co.in

# నినాదం

తెలుగు దినపత్రిక

శనివారం మే 24, 2025

సంపుటి - 21 | పేజీలు -12 + 8
సంచిక 247 | వెల - 7

నిఖార్సైన జర్నలిజం

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Warangal, Nizamabad, Nalgonda, Mahabubnagar, Khammam, Karimnagar, Hyderabad, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

పిడుగుల శబ్దాలు..

## తూటాల మోతలు...

- ఇంద్రావతీ నదీ తీరంలో ఎన్‌కౌంటర్
- నలుగురు మావోయిస్టుల మృతి
- అబూజ్‌మడ్‌లో ఆగని అరణ్య రోధనలు
- వర్షంలోను భద్రతాబలగాల కూంబింగ్





వివరాలు 2లో..

తెల్ల ఏనుగులా

## కాళేశ్వరం

- పునాదులు లేకుండా కట్టిన ఏకైక నిర్మాణం
- కమిషన్ నోటీసులు ఇస్తే విపరీత వ్యాఖ్యలా
- తప్పు చేయకుంటే విచారణకు రావాలి
- బిఆర్ఎస్ తీరుపై మండిపడ్డ మంత్రి ఉత్తమ్



వివరాలు 2లో..



అండగా ఉంటే...

# అద్భుతాలు చేస్తా

ఎన్నికలప్పుడే రాజకీయాలు... అందరినీ కలుపుకుని పోతా : సీఎం

కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే రైతులను అప్పులబాధ నుంచి తప్పించాం. రైతు భరోసా పథకం అందుబాటులోకి తెచ్చాం. గతంలో వరి వేస్తే ఉరే అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించాం....

జహీరాబాద్ పారిశ్రామికవాడ భూసేకరణలో అన్యాయం జరిగిందని తన దృష్టికి వచ్చింది. భూములు ఇచ్చిన రైతులకు పరిహారం పెంచాం.. జహీరాబాద్ నిమ్జ్‌లో భూములు కోల్పోయిన కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తాం....

- రాష్ట్రాభివృద్ధి కోసం ప్రధానిని కలుస్తూనే ఉంటా
- కెసిఆర్ తన 40 ఏళ్ల అనుభవాన్ని అభివృద్ధికి కేటాయించాలి
- నిమ్జ్ భూ బాధితులకు న్యాయం చేస్తాం
- వారికి పరిహారం న్యాయం చేసే బాధ్యత జగ్గారెడ్డిదే
- జహీరాబాద్ పర్యటనలో సిఎం రేవంత్ రెడ్డి





**సంగారెడ్డి, (నినాదం):**

ఎన్నికలప్పుడే రాజకీయాలు అని.. తర్వాత అందరినీ కలుపుకుని ముందుకెళ్తామని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ అభివృద్ధికి నిరంతరం పనిచేస్తా. ఎన్నిసార్లయినా మోదీని కలుస్తాం.. తెలంగాణకు అవసరమైన నిధులు తీసుకొస్తామని వెల్లడించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పరస్పర సహకారంతోనే అభివృద్ధి సాధ్యమని ముఖ్యమంత్రి అన్నారు. జిల్లా పర్యటనలో భాగంగా శుక్రవారం జహీరాబాద్ హుగ్గెల్లిలో బసవేశ్వర విగ్రహాన్ని సీఎం ఆవిష్కరించారు. ఆపై కేంద్రీయ విద్యాలయం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు దామోదర రాజనర్సింహ, కొండా సురేఖ పాల్గొన్నారు. అనంతరం పస్తాపూర్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. జహీరాబాద్ పారిశ్రామికవాడ భూసేకరణలో అన్యాయం జరిగిందని తన దృష్టికి వచ్చిందన్నారు. భూములు ఇచ్చిన రైతులకు పరిహారం పెంచామని.. జహీరాబాద్ నిమ్జ్‌లో భూములు కోల్పోయిన కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తామని... నిమ్జ్‌లో భూములు కోల్పోయిన 5,612 కుటుంబాలకు ఇళ్లు మంజూరు చేస్తామని ప్రకటించారు. మెదక్ జిల్లా పేరు చెబితేనే ఇందిరమ్మ గుర్తొస్తుందని ముఖ్యమంత్రి అన్నారు. మెదక్ ప్రజలను కాంగ్రెస్ ఎల్లప్పుడూ గుర్తుపెట్టు కుంటుందన్నారు. గేట్ వే ఆఫ్ ఇండస్ట్రీస్‌గా జహీరాబాద్ కావాలని కృషి చేశామని తెలిపారు. జహీరాబాద్‌కు అవసరమైన నిధులు మంజూరు చేస్తామన్నారు. నారాయణ్‌ఖేడ్ అభివృద్ధిపై ▸▸తరువాయి 2లో



అందరికీ నాణ్యమైన విద్య

## అదే ప్రభుత్వ లక్ష్యం

**టీవీ 9, క్యాబ్ కన్సల్టెంట్స్ ఎడ్యుకేషన్ ఎక్స్ పో-2025 ప్రారంభోత్సవంలో మంత్రి శ్రీధర్ బాబు**



**హైదరాబాద్, (నినాదం):**

అందరికీ నాణ్యమైన విద్యను అందించడమే సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, అందుకు అనుగుణంగానే ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నామని రాష్ట్ర ఐటీ పరిశ్రమల, శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. శుక్రవారం హెచ్ఐసీసీలో టీవీ 9, క్యాబ్ కన్సల్టెంట్స్ సంయుక్తాధ్వర్యంలో ఏర్పాటు చేసిన "ఎడ్యుకేషన్ ఎక్స్ పో– 2025"ను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. విద్య, వైద్యంపై తమ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ఈ సందర్భంగా ఆయనవివరించారు. బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రంలో విద్యా వ్యవస్థ నిర్లక్ష్యానికి గురైందని, దాన్ని తిరిగి గాడిలో పెట్టి అందరికి నాణ్యమైన విద్యను అందించేందుకు శ్రీకారం చుట్టామన్నారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థ అభివృద్ధికి అప్పుడూ... ఇప్పుడూ కాంగ్రెస్ పార్టీ మాత్రమే కృషి చేసిందన్నారు. ▸▸తరువాయి 2లో

సత్ఫలితాలనిస్తున్న రేవంత్ రెడ్డి

## ఢిల్లీ పర్యటనలు



3

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనలు ఫలితాలనిస్తున్నాయి. కంటోన్మెంట్ భూము ల నుంచి మొదలు ఒక్కటొక్కటిగా కేంద్రం నుంచి సాధించుకోవాల్సిన అంశాలపై రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న విజ్ఞప్తులు, సంప్రదింపులు సాకారమవుతున్నాయి.

## క్యాంపు ఖాళీ చేయాలి

నినాదం ఎఫెక్టు

- కాంట్రాక్టరుకు సింగరేణి నోటీసు
- నినాదం కథనానికి స్పందించిన అధికారులు

**పెద్దపల్లి ప్రతినిధి, మే 23(నినాదం):**





తమ పరిధిలో అనధికార ప్రైవేటు క్యాంపు ఏర్పాటుచేసుకున్న కాంట్రాక్టరుకు సింగరేణి చీవాట్లు పెట్టింది. ఈమేరకు శుక్రవారం గోదావరిఖనికి చెందిన మల్లికార్జున ట్రాన్స్ పోర్టు బాధ్యులకు నోటీసు సైతం జారీచేసింది. 'మైనింగ్ ఏరియాలో ప్రైవేటు క్యాంపు' అనే శీర్షికన నినాదం ప్రధాన సంచికలో శుక్రవారం ప్రత్యేక కథనం ప్రచురితమైంది. ఈమేరకు సింగరేణి అధికారులు, పై విధంగా స్పందించారు. క్యాంపు ఖాళీచేసేందుకు గానూ ఒక రోజు గడువిచ్చారు.ఆలోపు చేయకుంటే తమ సిబ్బందే తదుపరిచర్యలు తీసుకుంటారని నోటీసులో పేర్కొన్నారు.సింగరేణి సంస్థతో తమకు గల పనుల ఒప్పంద గడువు అయిపోయినా క్యాంపును వాడుకుంటున్నారని, తక్షణమే ఖాళీ చేయాలని ఈ సందర్భంగా హెచ్చరించారు.

## లిక్కర్ స్కామ్‌లో జగన్‌పై నిందలు

5

*లేనిపోని ఆరోపణలతో అబద్దాలు - ప్రభుత్వ తీరుపై మండిపడ్డ సాకే శైలజానాథ్*

కవిత లేఖ ఓటిటి

## ఫ్యామిలీ డ్రామా

- *కాంగ్రెస్ వదిలిన బాణం అంటూ బండి సెటైర్స్*
- *కవిత లేఖ డ్రామా వెనక రేవంత్ : రఘునందన రావు*
- *వందేళ్లయినా కెసిఆర్ ఫ్యామిలీ అంతా ఒక్కటే*
- *లేఖను సృష్టించాల్సిన పని రేవంత్‌కు ఎందుకు?*
- *బిఆర్ఎస్ డ్రామాలో భాగమే కవిత లేఖ: కోమటిరెడ్డి*



2

**హైదరాబాద్, (నినాదం):**

బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌కు ఆయన కుమార్తె, ఆ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత రాసిన లేఖ ప్రస్తుతం తెలంగాణ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ లేఖపై ఇప్పటికే రేవంత్ క్యాబినెట్‌లోని పలువురు మంత్రులు స్పందించారు. తాజాగా కవిత లేఖపై బీజేపీ సైతం స్పందించింది. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తన ట్విట్టర్ వేదికగా శుక్రవారం స్పందించారు.

కోటాలోనే ఎందుకీ

# ఆత్మహత్యలు





- ప్రభుత్వం వీటిని ఎందుకు పట్టించుకోవడం లేదు
- వరుస ఆత్మహత్యలపై నిలదీసిన సుప్రీం ధర్మాసనం

***ఈ ఏడాది ఇప్పటికే 14 మంది విద్యార్థులు బలవంతంగా ప్రాణాలు తీసుకోవడాన్ని తీవ్రంగా పరిగణించిన సుప్రీంకోర్టు...***

**న్యూఢిల్లీ, (నినాదం):**

రాజస్థాన్‌లో విద్యార్థుల వరుస ఆత్మహత్యలపై సర్వోన్నత న్యాయస్థానం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. కోటాలోనే ఇలాంటివి ఎందుకు చోటు చేసుకుంటున్నాయంటూ ఆ రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. ఈ ఏడాది ఇప్పటికే 14 మంది విద్యా ర్థులు బలవంతంగా ప్రాణాలు తీసుకోవడాన్ని తీవ్రంగా పరిగణిం చిన సుప్రీంకోర్టు.. రాష్ట్ర ప్రభు త్వంగా ఏం చేస్తున్నారంటూ నిలదీసింది. కోటా, ఐఐటీ ఖరగ్ పుర్లకు చెందిన ఇద్దరు విద్యార్థుల ఆత్మ హత్యల కేసులను విచారించిన జస్టిస్ జేబీ పార్దీ వాలా, జస్టిస్ఆర్. మహదేవన్ల ధర్మా సనం.. ఎఫ్ఐఆర్ నమోదులో పోలీసుల వైఖరిని తప్పు పట్టింది. ఐఐటీ ఖరగ్ పుర్కు చెందిన విద్యార్థి (22) ఆత్మహత్యకు సంబంధిం చిన కేసును సుప్రీం విచారించింది. మే 4న హాస్టల్ గది లో ఉరి వేసుకొని మరణించగా.. పోలీసులు మా త్రం మే 8న ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. కేసు నమోదుకు నాలుగు రోజులు ఆలస్యం ఎందుకు అయ్యిం దని సంబంధిత పోలీసు అధికారిని ధర్మాసనం ప్రశ్నించింది. ఈ కేసులను తేలికగా తీసుకోవద్దని, చాలా తీవ్రత కలిగిన అంశాలని పేర్కొంది. ఉన్నత విద్యాసంస్థల్లో విద్యార్థుల వరుస ఆత్మహత్యలకు సంబంధించి మార్చి 24న ఇచ్చిన తీర్పును ప్రస్తావించిన న్యాయస్థానం.. ఇటువంటి కేసుల్లో ఎఫ్ ఐఆర్ త్వరగా నమోదుచేయడం ఎంతో ముఖ్యమని స్పష్టం చేసింది. ఈ సందర్భంగా పోలీసు అధికారి, ఐఐటీ ఖరగ్పుర్ తరఫు న్యాయ వాది ఇచ్చిన వివరణలపై సుప్రీం ధర్మాసనం అసంతృప్తి వ్యక్తంచేసింది. కోటాలో నీట్కు సన్నద్ధమవుతోన్న విద్యార్థిని ▸▸తరువాయి 2లో

# అభివృద్ధికి సహకరించండి



- ఎస్సీ, ఎస్టీల ఇళ్లపై ఉచితంగా సోలార్ ఏర్పాటు
- బీసీలకు పదివే సబ్సిడీ అందించాలని వినతి
- క్లీన్ ఎనర్జీకి సహకరించాలని కేంద్రమంత్రికి వినతి
- జితేంద్ర సింగ్‌తో భేటీ.. అంతరిక్ష తయారీ ఆవిష్కరణపై చర్చ
- రెండు స్పేస్ సిటీల అభివృద్ధికి ప్రతిపాదనలు సమర్పణ
- సిఆర్ పాటిల్‌తో భేటీలో బనకచర్లపై ప్రత్యేకంగా చర్చ
- గోదావరి మిగులు జలాలు వాడుకోవడమే ప్రధాన లక్ష్యమని వెల్లడి

***ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఢిల్లీ పర్యటనలో బిజీబిజీగా ఉన్నారు. కేంద్రమంత్రులతో సీఎం వరుసగా భేటీలు అవుతున్నారు. శుక్రవారం ఉదయం న్యూ రెన్యువబుల్ ఎనర్జీ మంత్రి ప్రహ్లాద్ జోషితో ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. ఈ సమావేశంపై సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా సీఎం స్పందించారు. న్యూ రెన్యువబుల్ ఎనర్జీ మంత్రి ప్రహ్లాద్ జోషితో సమావేశం సంతృప్తిని ఇచ్చిందన్నారు. పీఎం సూర్యఘర్ ముక్తి బిజిలి యోజన రూఫ్ టాప్ సోలార్ కెపాసిటీ అలోకేషన్ పథకం కింద ఆంధ్రప్రదేశ్‌కు అనుమతి ఇవ్వాలని కోరినట్లు తెలిపారు.***

**న్యూఢిల్లీ, (నినాదం):**

20 లక్షల ఎస్సీ, ఎస్టీల ఇళ్లపై ఉచితంగా సోలార్ ఏర్పాటు లక్ష్యాన్ని సాధించేందుకు సహకరించాలని కోరామన్నారు. ప్రతి నియోజకవర్గంలో బీసీలకు పదివేల రూపాయల వరకూ సబ్సీడీతో సోలార్ రూఫ్ టాప్‌లో సోలార్ ప్యానల్ ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు వెల్లడించామని చెప్పారు. కేంద్ర సహకారంతో విద్యుత్తు ధరలు తగ్గించడంతో పాటు క్లీన్ ఎనర్జీకి తమ వంతు సహకారం అందిస్తామని వెల్లడించినట్లు చంద్రబాబు ట్వీట్ చేశారు. కాగా.. ఉదయం కేంద్రమంత్రి ప్రహాద్ జోషిని సీఎం చంద్రబాబు కలిశారు. ఈ సందర్భంగా పీఎం సూర్య ఘర్ యోజన కింద 20 లక్షల ఎస్సీ, ఎస్టీ గృహాలకు రూఫ్‌టాప్ సోలార్ కేటాయింపులు ఇవ్వాలని సీఎం కోరారు. హరిత ఇంధనాన్ని ప్రజలకు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ▸▸తరువాయి 5లో

## రూ.200 కోట్ల స్థలం కబ్జా

జూబ్లీహిల్స్‌లో కూల్చేసి స్వాధీనం చేసుకున్న హైడ్రా


**హైదరాబాద్, (నినాదం):**



జూబ్లీహిల్స్‌లో దాదాపు రూ.200 కోట్లు విలువ చేసే రెండెకరాల పార్క్ స్థలాన్ని ఆక్రమణదారుల చెర నుంచి హైడ్రా విడిపించింది. ప్రభుత్వ స్థలాలన్ని కబ్జాచేయడమే గాకుండా ▸▸తరువాయి 2లో

## మైసూర్ పాక్‌లో... పాక్ మాయం !

- ఇక స్వీట్లల్లో పాక్ స్థానంలో శ్రీ చేరిక
- మైసూర్ శ్రీగా స్వీటుకు నామకరణం





**జయపుర, (నినాదం):**

మైసూర్పాక్‌లో పాక్ మాయమయ్యింది. దాని స్థానంలో శ్రీ వచ్చిచేరింది. ఇప్పుడు మైసేర్ పాక్ స్వీటుకాస్తా మైసూర్ శ్రీ గా మారింది. వినడానికి ఆశ్చర్యంగా ఉన్నా ముమ్మాటికీ నిజం. పాక్ అనే శబ్దం లేకుండా స్వీట్ల పేర్లన్నీ మారాయి. చివరన అన్నింటికీ శ్రీ చేరింది.


2

## మళ్లీ జడలు విప్పుతున్న కరోనా

- ఉభయ తెలుగు రాష్ట్రాల్లో కేసుల నమోదు
- అప్రమత్తంగా ఉండాలని వైద్యుల హెచ్చరిక

**విజయవాడ/హైదరాబాద్(నినాదం):**

యావత్ ప్రపంచాన్నీ వైరస్‌తో వణికించిన కరోనా మహమ్మారి మళ్లీ జడలు విప్పుతోన్న సూచనలు కనిపిస్తున్నాయి. దేశంలో గత నాలుగు రోజులుగా అక్కడక్కడా కరోనా మాట వినిపిస్తున్న సంగతి తెలిసిందే. తెలుగు రాష్ట్రాల్లో కరోనా పాజిటివ్ కేసులు నమోదు అవుతున్నాయి. అయితే, తాజాగా తెలంగాణలో కరోనా కేసు నమోదు నమోదైంది.



5

మిస్ వరల్డ్ పోటీల్లో

## హెడ్ టు హెడ్ ఛాలెంజ్

సామాజిక సమస్యలపై స్పందించిన అందాల భామలు

2



## అందరికీ నాణ్యమైన విద్య అదే ప్రభుత్వ లక్ష్యం

మన విద్యార్థులు ఇతర రాష్ట్రాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఇక్కడే అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యను అందించేందుకు 1991-1992లోనే అప్పటి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఓ వైపు సర్కార్ బడులను బలోపేతం చేస్తూనే మరోవైపు ప్రైవేట్ విద్యా సంస్థల ఏర్పాటును ప్రోత్సహించిందన్నారు. ప్రైవేట్ విద్యా సంస్థలకు ధీటుగా సర్కార్ బడులను తీర్చి దిద్దేందుకు చిత్తశుద్ధితో పని చేస్తున్నామన్నారు. తెలంగాణ యువత ప్రతిభే మనకు పెద్ద ఆస్తి అని, అందుకే ప్రపంచ స్థాయి దిగ్గజ కంపెనీలు మన దగ్గర పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొస్తున్నాయన్నారు. రాష్ట్రంలో ఏటా 2.5 లక్షల మంది గ్రాడ్యుయేట్ పట్టా తీసుకుంటున్నారని, కానీ... వారిలో చాలా మందికి పరిశ్రమలకు అవసరమైన కనీస నైపుణ్యాలు ఉండటం లేదన్నారు. ఈ అంతరాన్ని తగ్గించేందుకు ప్రైవేట్ విద్యా సంస్థలు కృషి చేయాలని సూచించారు. నాణ్యమైన విద్యను అందించి విద్యార్థులను అత్యుత్తమ నైపుణ్య మానవ వనరులుగా తీర్చి దిద్దాలని, అందుకోసం "యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్శిటీ"తో భాగస్వామ్యం కావాలని వారిని కోరారు. ఉన్నత విద్యపై తల్లిదండ్రులు, విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న టీవీ 9 యాజమాన్యాన్ని ఆయన అభినందించారు. ఇలాంటి సదస్సులను గ్రామీణ ప్రాంతాల్లోనూ నిర్వహించేందుకు ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ బాలాకృష్ణా రెడ్డి, పలు ప్రైవేట్ విద్యాసంస్థలు, క్యాబ్ కన్సల్టెంట్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## మైసూర్ పాక్‌లో... పాక్ మాయం !

పహల్గాం ఉగ్ర దాడి, ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో పాకిస్థాన్‌పై యావత్ భారతీయులు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తోన్న ఆ దేశాన్ని అంతర్జాతీయ సమాజంలో ఏకాకిని చేయాలన్న డిమాండ్లు వినిపించాయి. ఇదే సమయంలో నెట్టింట మరో చర్చ మొదలైంది. మైసూర్‌పాక్ పేరును మార్చాలని కొందరు సోషల్‌మీడియాలో ప్రతిపాదనలు చేశారు. కొందరైతే మరో అడుగు ముందుకేసి దీనిపై మీమ్స్ కూడా చేశారు. ఈ డిమాండ్ ఓ వ్యాపారికి బాగా నచ్చేసింది. అందుకే తమ దుకాణంలో విక్రయించే స్వీట్లలో 'పాక్' పదాన్ని తీసేసి కొత్త పేర్లు పెట్టారు. మైసూర్ పాక్ ను 'మైసూర్ శ్రీ'గా మార్చేశారు. రాజస్థాన్‌లోని జైపూర్‌లో గల ప్రముఖ 'త్యోహార్ స్వీట్స్' యజమాని ఈమేరకు తమ దుకాణంలో మార్పులు చేశారు. మైసూర్ పాక్‌తో పాటు-.. మోతీ పాక్, ఆమ్ పాక్, గోండ్ పాక్ పేర్లను మార్చి.. మైసూర్ శ్రీ, మోతీ శ్రీ, ఆమ్ శ్రీ, గోండ్ శ్రీ అని కొత్త పేర్లు పెట్టారు. స్వర్ణ భాషం పాక్, చాందీ భాషమ్ పాక్‌ను కూడా స్వర్ణ శ్రీ, చాందీ శ్రీగా మార్చేశారు. దీనిపై ఆ దుకాణం యజమాని మాట్లాడుతూ.. దేశభక్తి అనేది కేవలం సరిహద్దుల్లో ఉంటే సరిపోదు. ప్రతి పౌరుడికి దేశంపై ప్రేమ ఉండాలి. అందుకే మేం ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు.వాస్తవానికి 'పాక్' అనే పదం పాకం నుంచి వచ్చింది. కొన్ని భాషల్లో చక్కర లేదా బెల్లంతో చేసే పదార్థాన్ని కూడా పాకం అని పిలుస్తాం. ఇక్కడ ఈ పదానికి పాకిస్థాన్‌తో సంబంధం లేకపోయి నప్పటికీ.. దాన్ని పలికే శబ్దం ఆ దేశాన్ని గుర్తుచేసేలా ఉండటంతోనే పేరు మార్చినట్లు తెలిపారు. 'శ్రీ' అనే పదం శుభానికి సూచికగా పెట్టినట్లు పేర్కొన్నారు. మొత్తానికి ఉత్తరాది మైసూర్ శ్రీ ఇప్పుడు ఫేమస్కానుంది.

## కోటాలోనే ఎందుకీ ఆత్మహత్యలు

ఆత్మ హత్య చేసుకోగా.. ఎఫ్ఐఆర్ నమోదు చేయకపోవడాన్ని ధర్మాసనం తప్పుపట్టింది. గతంలో న్యాయస్థానం ఇచ్చిన తీర్పును ధిక్కరిస్తున్నారని, ఎఫ్ఐఆర్ ఎందుకు నమోదు చేయలేదని నిలదీసింది. సంబంధిత పోలీసు అధికారి విధి నిర్వహణలో విఫలమయ్యారని, కోర్టు ఆదేశాలను ఆయన పాటించలేదని పేర్కొంది. దీనిపై జులై 14 సదరు పోలీసు అధికారి హాజరై వివరణ ఇవ్వాలని సమన్లు జారీచేసింది. రాష్ట్ర ప్రభుత్వంగా ఏం చేస్తున్నారు? కోటాలోనే విద్యార్థులు ఎందుకు ఆత్మహత్య చేసుకుంటున్నారు? ఈ విషయంపై ఎందుకు ఆలోచించడం లేదని రాజస్థాన్ ప్రభుత్వం తరపు న్యాయవాదిని సుప్రీం ధర్మాసనం ప్రశ్నించింది. ఇందుకు న్యాయవాది బదులిస్తూ.. ఆత్మహత్యల కేసులను పరిశీలించేందుకు ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేశామని చెప్పారు.

## రూ.200 కోట్ల స్థలం కబ్జా

తనదే స్థలం అంటూ సుప్రీం దాకా వెళ్లగా కోర్టు దానిని తిరస్కరించింది.దీంతో హైడ్రా రంగప్రవేశం చేసి స్థలంలో ఉన్న కట్టడాలను కూల్చేసి దానిని కాపాడిరది. జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 41 పెద్దమ్మ గుడి సమీపంలో నాలాతో పాటు పార్క్ రహదారిని ఆక్రమించి నిర్మించిన భవనాలను హైడ్రా సిబ్బంది శుక్రవారం నేలమట్టం చేసింది. ఇంటిని అద్దెకు తీసుకొని ఆ ఇంటి యజమానికి తెలియకుండా చుట్టూ ఉన్న ప్రభుత్వ, ప్రజావసరాల కోసం ఉద్దేశించిన స్థలాలను ఆక్రమించిన కబ్జాదారుడు.. హోటల్, హాస్టల్‌కు అద్దెక్కిచ్చి నెలకు రూ.10లక్షలు వసూలు చేస్తున్నాడు. ఈ విషయంపై హైడ్రాకు ఇంటి యజమాని ఫిర్యాదు చేయడంతో స్పందించిన హైడ్రా.. గతంలోనే కిరాయిదారుడికి నోటీసులు ఇచ్చింది. సదరు కిరాయిదారుడు సుప్రీంకోర్టును ఆశ్రయించాడు. ఆ నిర్మాణాలపై ఎలాంటి హక్కు లేదని.. రోడ్డు, నాలాను ఆక్రమించి భవనాలు ఎలా నిర్మిస్తారని ఆగ్రహం వ్యక్తం చేసింది. నాలాతో పాటు రోడ్డును ఆక్రమించి చేపట్టిన నిర్మాణాలను వెంటనే తొలగించాలని ఆదేశించడంతో హైడ్రా రంగంలోకి దిగింది. దీంతో శుక్రవారం బుల్డోజర్లతో విరుచుకుపడి వాటిని నేలమట్టం చేసింది. ఆ ప్రదేశంలో జీహెచ్ఎంసీ చక్కటి పార్క్‌ను ఏర్పాటు- చేయనున్నట్టు- హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు. హైడ్రా చర్యలను స్థానికులు అభినందించారు. ప్రభుత్వభూమిని కాపాడారని కొనియాడారు. ఈ కూల్చివేతల సందర్భంగా బందోబస్తు ఏర్పాటు చేశారు.

## మిస్ వరల్డ్ పోటీల్లో హెడ్ టు హెడ్ ఛాలెంజ్

హైదరాబాద్, (నినాదం): 72వ మిస్ వరల్డ్ పోటీల్లో కీలక భాగమైన హెడ్ టు హెడ్ ఛాలెంజ్ ఫైనల్ హైదరాబాద్‌లోని హోటల్ ట్రైడెంట్‌లో అట్టహాసంగా జరిగింది. ఆఫ్రికా, ఆసియా, ఓషియానియా, అమెరికా, కరేబియన్ నుంచి ఐదుగురు చొప్పున మొత్తం ఇరవై మంది అందగత్తెలు సామాజిక సమస్యలపై తమదైన శైలిలో స్పందించారు. తమ వాక్చాతుర్యంతో అందరినీ ఆకట్టు-కున్నారు. ఇక, ఈ పోటీ-ల్లో గెలిచిన వారిని కాంటినెంట్ టాప్ 10కి ఎంపిక చేశారు. బ్రెజిల్, సురినామ్, కేమెన్ ఐలాండ్స్, గయానా, ట్రినిడాడ్ , టొబాగో నుంచి వచ్చిన పోటీ-దారులకు.. 'హైదరాబాద్‌కు వచ్చిన తర్వాత తెలంగాణలో మహిళల భద్రత, సాధికారతపై ప్రపంచానికి మీరు ఏ సందేశాన్ని ఇస్తారు..' అనే ప్రశ్న అడిగారు. ఇందుకు మిస్ గయానా సమాధానం ఇస్తూ.. 'మహిళలు ఎక్కడి-కై-నా వెళ్ళగలరు. భద్రత అనేది హక్కు. మహిళలు స్వేచ్ఛగా జీవించడానికి తెలంగాణ అనువైన ప్రదేశం' అని ప్రశంసించారు. కాంటినెంట్ తుది రౌండ్ విజేతగా నిలిచిన మిస్ ట్రినిడాడ్ ,టొబాగో మాట్లాడుతూ.. 'ప్రగతి, సాధికారత ఒకటే. ఈ రెండిటిపై తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటు-న్న చర్యలు అభినందనీయం. సగం జనాభా వెనుకబడి ఉంటే విజయం సాధించలేము. మరీ ముఖ్యంగా మహిళలను ముందుకు నడిపిస్తున్న తెలంగాణకు ధన్యవాదాలు' అని ఆమె అన్నారు. అందగత్తెలు మహిళా సాధికారత విషయంలో తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల్ని




# అండగా ఉంటే అద్భుతాలు చేస్తా

ప్రత్యేకంగా సమిక్ష చేస్తామన్నారు. భవిష్యత్‌లోనూ మెదక్‌లో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని చెప్పారు. సింగూరు ప్రాజెక్ట్‌ను ఎకో టూరిజం కింద తీర్చిదిద్దుతామన్నారు. సింగూరును పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు నిధులు ఇస్తామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే రైతులను అప్పులబాధ నుంచి తప్పించామని.. రైతు భరోసా పథకం అందుబాటులోకి తెచ్చామని తెలిపారు. గతంలో వరి వేస్తే ఉరే అన్నారని గుర్తుచేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించామన్నారు. ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కోసం రూ.5 వేల కోట్లకు పైగా కేటాయించామని చెప్పారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసేందుకు కంకణం కట్టు-కున్నామని స్పష్టం చేశారు. ఆడబిడ్డను ఆర్థికంగా నిలబెట్టేందుకు కృషి చేస్తున్నామన్నారు.ఆడబిడ్డ ఆర్థికంగా నిలబడితే కుటుంబాలు బాగుపడతాయని తెలిపారు. ఐదేళ్లలోపు కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా మారుస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని చెప్పారు. రూ.3 లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చామన్నారు. మీరు అండగా ఉండండి... ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసే బాధ్యత నాదని సిఎం రేవంత్ వెల్లడిరచారు. గత ప్రభుత్వ నేత అలిగి ఫామ్‌హౌస్‌లో పడుకున్నారంటూ విమర్శించారు. అభివృద్ధి కోసం కేంద్రంతో కలిసి పనిచేస్తామని అన్నారు. ప్రతిపక్ష నేత అసెంబ్లీకి రావాలని... సలహాలు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ప్రతిపక్ష రాజకీయ నాయకులు అసెంబ్లీకి రావాలని మరోసారి సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మీ 40 ఏళ్ల రాజకీయ అనుభవాన్ని మాకు చెప్పండని కోరారు. పదవి ఉంటేనే వస్తా అంటే ఎలా? అని ప్రశ్నించారు. మేము పదేళ్లు ప్రతిపక్షంలో ఉన్నామని.. ప్రతిపక్షంలో ఉంటే ప్రజల పక్షాన పోరాడాలని హితవు పలికారు. ఏ రోజు తాను సీఎంగా అహంకారానికి పోలేదని చెప్పారు. మీరు అండగా ఉంటే అద్భుతాలు చేస్తామని.. ప్రపంచంలో తెలంగాణని గొప్ప రాష్ట్రంగా తీర్చుదిద్దుతామని తెలిపారు. రైతులను అప్పుల బాధ నుంచి విముక్తి కలిగించామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రైతు భరోసాని 12 వేలకు పెంచి సహాయం అందిస్తున్నామని చెప్పారు. భూమి లేని రైతులకు కూడా సహాయం అందిస్తున్నామని తెలిపారు.. వరి వేసుకుంటే ఉరే అని ఆనాటి సీఎం అన్నారని.. కానీ నేడు వరి పంటకు బోనస్ ఇస్తున్నామన్నారు. 18 నెలల్లో మహాలక్ష్మి పథకం కోసం 5500 కోట్లు- కేటాయించామని.. కోటి మంది మహిళలను కొటేశ్వరులు చేయాలన్నదే తమ లక్ష్యమని పునరుద్ఘాటించారు. మిస్ వరల్డ్ కాంపిటీషన్ కి వచ్చిన వారు మన ఆడబిడ్డలు చేసిన వస్తువులను చూశారన్నారు.. మహిళలే బస్సులు కొని ఆర్టీసీకి కిరాయి ఇచ్చేలా చర్యలు తీసుకున్నట్లు- వివరించారు. ఇందిరమ్మని ఆదర్శంగా తీసుకుని సోనియమ్మ స్ఫూర్తితో ఆడబిడ్డలు ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేస్తామని భరోసా ఇచ్చారు.తెలంగాణ ఉద్యమంలో కీలకంగా ఉన్న యువతకు గత పదేళ్లుగా ఉద్యోగాలు లేవని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ ఉద్యమంలో తాను ముందున్న అన్న వ్యక్తి ఇంట్లో మాత్రం అందరికి ఉద్యోగాలు వచ్చాయని విమర్శించారు.. నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి కోసం చర్యలు తీసుకుంటు-న్నామని.. మీ అందరూ అండగా ఉంటే ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యమని చెప్పారు.అలాగే సీఎం రేవంత్‌రెడ్డి జగ్గారెడ్డి గురించి మాట్లాడారు. జగ్గారెడ్డి భూములు కోల్పోతున్న వారికి న్యాయం చేస్తారు. వారికి ఇళ్ల పట్టాలు అందించే బాధ్యత జగ్గారెడ్డికి అప్పజెబుతున్నా. వారికి మంచి భోజనం పెట్టించి జగ్గారెడ్డి పట్టాలు ఇస్తారు. జహీరాబాద్ అభివృద్ధి కోసం ప్రత్యేక సమీక్ష చేసి నిధులు మంజూరు చేస్తాం. ఎన్నికలు వచ్చినప్పుడే రాజకీయాలు...ఆ తర్వాత అభివృద్ధి మన అజెండా. సంజీవ రెడ్డి, సురేష్ షెట్కార్ నారాయణఖేడ్ కి రెండు కళ్ళలాంటి వారు. పటాన్ చెరు మినీ ఇండియా ప్రాంతం. ఇఊఉర, ఇఉర, కఒః, ఇక్రిశాట్ ఇవన్నీ కాంగ్రెస్ హయాంలో వచ్చినవే.. సింగూరు నుంచి మంజీరా జలాలు హైదరాబాద్ దాహార్తిని తీరుస్తున్నాయి. సింగూరు ప్రాజె క్టును టూరిజం హబ్ గా మారుస్తాంఅని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు.

# ఆపరేషన్ సిందూర్‌తో గట్టి జవాబిచ్చాం

### ప్రపంచానికి మన సత్తాను చాటగలిగాం - బిఎస్ఎఫ్ కార్యక్రమంలో అమిత్ షా

**న్యూఢిల్లీ, (నినాదం):** ఆపరేషన్ సిందూర్ ద్వారా పాక్‌కు బుద్ది చెప్పడమే గాకుండా, భారత సైనిక శక్తి పాటవాన్నిప్రపంచానికి తెలియ చేశామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు దేశ రాజధానిలో జరిగిన 22వ బీఎస్ఎఫ్ పదవి పురస్కార కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా 'ఆపరేషన్ సిందూర్'ను ప్రశంసించారు. ఈ ఆపరేషన్‌లో భారత సైన్యం, బీఎస్ఎఫ్, ఇంటెలిజెన్స్ ఏజెన్సీలు అద్భుతంగా పనిచేశాయని, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో ఆపరేషన్ విజయవంతమైందన్నారు. గతంలో పాకిస్థాన్ ఆధ్వర్యంలో జరిగిన దాడులకు ఆయా ప్రభుత్వాలు తగిన సమాధానం ఇవ్వలేదని అమిత్ షా విమర్శించారు. కానీ 2014లో నరేంద్ర మోదీ నాయకత్వంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ పరిస్థితి మారిందన్నారు. ఉగ్రవాద దాడులకు గట్టి సమాధానం ఇవ్వడమే కాదు, భారత్ అంటే ప్రపంచానికి తెలిసేలా చేశామన్నారు. 2014లో బీజేపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత, ఉరీలో జరిగిన దాడి దేశాన్ని కలచివేసింది. ఈ దాడిలో భారత సైనికులను ఉగ్రవాదులు దారుణంగా హతమార్చారు. దీనికి సమాధానంగా భారత సైన్యం మొదటిసారిగా శత్రు భూభాగంలోకి చొచ్చుకెళ్లి సర్జికల్ స్ట్రయిక్ నిర్వహించింది. ఈ ఆపరేషన్ ద్వారా పాకిస్థాన్ ఉగ్రవాద శిబిరాలను భారత్ ధ్వంసం చేసింది. ఈ సర్జికల్ ద్వారా ప్రపంచవ్యాప్తంగా భారత సైన్యం శక్తిని చాటిచెప్పింది. ఉరీ దాడి తర్వాత, 2019లో పుల్వామాలో మరో దాడి



జరిగింది. ఈ దాడిలో 40 మంది సీఆర్పీఎఫ్ జవాన్లు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనకు సమాధానంగా భారత వైమానిక దళం ఎయిర్ స్ట్రయిక్ నిర్వహించి, పాకిస్థాన్‌లోని ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేసింది. ఈ ఆపరేషన్ ద్వారా భారత్.. సాయుధ బలగాల సామర్థ్యాన్ని మరోసారి నిరూపించిందన్నారు. పహల్గామ్ దాడి తరవాత తగిన గుణపాఠం చెబుతామని ప్రదాని బీహార్‌లో ప్రకటించారని, అందుకు అనుగుణంగానే ఉగ్ర శిబిరాలపై దాడి చేశామని అన్నారు. కానీ పాక్ మాత్రం జనావాసాలు, విమాన స్థావరాలపై దాడులకు తెగించిందని అన్నారు. వాటిని మన రక్షణ దళాలు సమర్థంగా తిప్పికొట్టడమే గాకుండా పాక్ కోలుకోలేని విధంగా జవాబిచ్చామని అమిత్ షా అన్నారు.

# ప్రకాశం జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

**కారును ఢీకొన్న లారీ: ఆరుగురు దుర్మరణం**

ఒంగోలు, : ప్రకాశం జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కొమరోలు మండలం తాటిచెర్లమోటు- వద్ద శుక్రవారం మధ్యాహ్నం కారును ఎదురుగా వస్తున్న లారీ ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ఆరుగురు అక్కడికక్కడే మరణించారు. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు వెంటనే స్పందించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని.. క్షతగాత్రులను గిద్దలూరు ప్రభుతాసుపత్రికి తరలించారు. అయితే వారి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు వెల్లడిరచారు. మరోవైపు మృతదేహాలను పోలీసులు స్వాధీనం చేసుకున్న అనంతరం పోస్ట్‌మార్టం నిమిత్తం ఒంగోలు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతులంతా స్టువర్ట్‌పురం వాసులను పోలీసులు తెలిపారు. కారులోని వారంతా మహానంది వద్దనున్న మహాబలిపురం వెళ్లి.. బాపట్ల తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం చోటు- చేసుకుందని వెల్లడిరచారు. ఈ ప్రమాదంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు- పోలీసులు వివరించారు. ప్రమాద సమయానికి ముందు కారు, లారీలు రెండు అధిక వేగంతో ప్రయాణిస్తున్నాయని.. అందుకే ప్రమాద తీవ్రత బాగా పెరిగిందని పోలీసులు తెలిపారు. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న వారంతా మరణించారని చెప్పారు. కారు ముందు భాగం తీవ్రంగా దెబ్బతిందని పేర్కొన్నారు.

# కవిత లేఖ ఓటిటి ఫ్యామిలీ డ్రామా

కాంగ్రెస్ వదిలిన బాణం అనే శీర్షికతో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత.. డాడీకి రాసిన లేఖ ఒక ఓటీటీ ఫ్యామిలీ డ్రామాగా మారవచ్చునని ఆయన వ్యంగ్యంగా అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు.. తెలంగాణను విఫలం చేశాయని మండిపడ్డారు. ఈ నేపథ్యంలో వారంత కలిసి బీజేపీని నిందిస్తున్నారని చెప్పారు. కుటుంబ పాలనను తమ పార్టీ నిత్యం వ్యతిరేకిస్తునే ఉందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అది గాంధీ ఫ్యామిలీ అయినా.. కల్వకుంట్ల ఫ్యామిలీ అయినా అని కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు. కుటుంబ పార్టీలు వారి వ్యక్తిగత సంక్షోభాలను ప్రజాభావోద్వేగంగా మార్చడానికి ప్రయత్నిస్తాయన్నారు. ఎవరైనా దోషి అయితే.. వారిని ఏదీ రక్షించ లేదన్నారు. కానీ ఈ అంశాన్ని తెలంగాణ చూస్తుందని.. ఆ క్రమంలో ఈ డ్రామాను తీవ్రంగా పరిగణించడం లేదని తెలిపారు. అయితే ప్రతీ సర్వేలో భారతీయ జనతా పార్టీ గ్రాఫ్ పెరుగుతుందన్నారు. శబ్దం లేకుం డా, అధికారం లేకుండా, కేవలం ప్రజల నమ్మకంతోనే తమ పార్టీ ప్రజల్లో అంతర్లీన ప్రవాహంగా వెళ్తుందని ఆయన పేర్కొన్నారు. ప్రజలు నిజమైన మార్పుతోపాటు అభివృద్ధిని సైతం కోరుకుంటున్నారని తెలిపారు. రాజకీయం.. కుటుంబ డ్రామా కాదన్నారు. ఆ మార్పు బీజేపీతోనే అవుతుందని కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు. ఇక కల్వకుంట్ల కవిత లేఖపై బీజేపీ ఎంపీ ఎం. రఘునందన్ రావు స్పందించారు. కవిత లేఖ రాజకీయ పంచాయితీనా? ఆస్తుల పంచాయితీనా? అంటూ ఆయన సందేహం వ్యక్తం చేశారు. కవిత మరో షర్మిల కాబోతున్నట్లు- కనిపిస్తోందని జోస్యం చెప్పారు. కాంగ్రెస్ పార్టీలోకి కవిత వెళ్లే అవకాశాలు కనపడుతున్నాయన్నారు. కవిత లేఖ డ్రామా వెనుక సీఎం రేవంత్ రెడ్డి ఉన్నట్లు కనిపిస్తోందని చెప్పారు. కేసీఆర్ కుటుం బంలో వారసత్వ చిచ్చు నిజమని తెలుస్తోందన్నారు. కవితను బయటకు పంపేందుకే కేటీఆర్, హరీశ్ రావు ఒకటయ్యారని తెలిపారు. ఎవరు ఏం చేసినా తెలంగాణలో మాత్రం బీజేపీదే అధికారమని ఎంపీ రఘునందన్ రావు స్పష్టం చేశారు. ఆర్టిఫిషియల్ లేఖను కూడా ఎమ్మెల్సీ కవిత సరిగా రాయ లేక పోయారని మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి విమర్శించారు. లేఖకు, ఎమ్మెల్సీ కవితకు సంబంధమే లేదని కోమటిరెడ్డి తెలిపారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, మాజీ మంత్రి హరీష్ రావు కలిసి కవిత పేరుతో లేఖ రాశారని అన్నారు. కోమటి రెడ్డి మీడి యాతో మాట్లాడుతూ.. లెటర్ ఆలోచన ఎలా వచ్చిందో, ఎక్కడ ప్లాన్ వేశారో తనకంతా తెలుసునని చెప్పారు. 20 లేదా 30 సీట్లలోనే బిఆర్ఎస్ పోటీ చేస్తుందని, బిఆర్ఎస్ వచ్చే ఎన్నికల్లో బిజెపితో కలుస్తుందని జోస్యం చెప్పారు. వందేళ్లయినా కెసిఆర్ కుటుంబం కలిసే ఉంటుందని, కెసిఆర్ కుటుంబంలో కలహాలు అనేది పెద్ద డ్రామా అని ఎద్దేవా చేశారు. కవిత గురించి ఆలోచించే సమయం తనకే లేదని, ఇక మా సిఎం రేవంత్ రెడ్డికి ఎక్కడ ఉంటుందని ప్రశ్నిం చారు. వరంగల్ లో కెసిఆర్ పెట్టిన సభ తాను ఒక్కడినే పెట్టగలనని కోమటి రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. భారాసకు భవిష్యత్తు లేదని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. మాజీ సీఎం కేసీఆర్‌కు ఆయన కుమార్తె, ఎమ్మెల్సీ కవిత రాసినట్లు- బయటకు వచ్చిన లేఖపై ఆయన స్పందించారు. ఆ లేఖ.. ఓ జోక్ అని వ్యాఖ్యానించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కోమటిరెడ్డి మాట్లాడారు. మాజీ ఎంపీ, ప్రస్తుత ఎమ్మెల్సీ రాసే లేఖ ఓ పద్ధతిగా ఉందా? ఆ లేఖను సృష్టించాల్సిన అవసరం మాకేంటి? భారాసలో చీలిక ఏమీ లేదు.. ఇదంతా ఓ డ్రామా. దానిలో భాగమే ఈ లేఖ. తండ్రికి లేఖ రాయాల్సిన అవసరమేంటి? ఆమె నేరుగా చెప్పొచ్చు కదా! కల్వకుంట్ల కుటుంబంలో విభేదాలు వస్తాయంటే ఎవరైనా నమ్ముతారా? వారు గొడవపడరు.. ఒకవేళ అలా జరిగితే అది ఆస్తుల గురించే అవుతుందని కోమటిరెడ్డి వ్యాఖ్యానించారు.

IN THE COURT OF THE HON'BLE ADDL JUNIOR CIVIL JUDGE CUM VII ADDL METROPOLITAN MAGISTRATE, R.R.DISTRICT, AT: HAYATHNAGAR
O.S.No.401 OF 2025
Between:
Munnangi Venkata Ravamma and others ...PLAINTIFFS
All Concerned and others ...DEFENDANTS
To,
All Concerned. .... DEFENDANT No.1
AND
It is hereby informed to the General Public that the Plaintiff's filed the above suit to declare them as the legal heirs of M.V.Narsimha Rao S/o. M.V.Raghavaiah who died intestate on 06-09-2004, and also to declare them as owners of below-mentioned schedule property and the same is posted on 18-06- 2025. If any person is having any objections, they may appear before the court either in person or through an advocate, or else the Hon'ble court may pass appropriate orders.
\\ By the order of the court//
SCHEDULE PROPERTY
All that House bearing No.B-1198 (MCPL H.No. 6-3-1198) in Category LIG in Phase III in Sy No.201 in the site measuring 133.33 Sq Yards or 111.48 Sq Mts with a Plinth area 38.72 Sq Yards or 32.37 Sq Mtrs Situated at Vanasthalipuram Residential Complex. NGO's Colony, Saheb Near Kalan, L.B.Nagar Municipality, Hyderabad East, through a Registered Sale Deed bearing Document No. 2100 of 2003, Dated:17-02-2003, Registered in the office of SRO Hyderabad East, (Hayathnagar) Ranga Reddy District and Bounded by:-
EAST : H.No. B-1197, WEST H.No. B-1199, NORTH : 7.62 M Road, SOUTH: H.No. B-1191.
K. SRINIVAS REDDY
B.Com., LL.B., (ACS)
ADVOCATE
Resident:
Pot No. 25, H.No. 4-12-522, Street No.5, High Court Colony, Vanasthalipuram, Hyderabad.
Cell No. 9440891830.

IN THE COURT OF THE HON'BLE XXI JUNIOR CIVIL JUDGE; CITY CIVIL COURT; AT:: HYDERABAD
O.S.NO. 1599 OF 2025
BETWEEN:
(1) Smt. Muduganti Surekha Reddy, W/o Late Muduganti Vishwanath Reddy,Aged about: 58 years, Occ: House Wife,
(2) Sri Muduganti Bharath Simha Reddy, S/o Late Muduganti Vishwanath Reddy,Aged about: 34 years, Occ: Advocate,
(3) Muduganti Hinduja Reddy, D/o Late Muduganti Vishwanath Reddy, Aged about: 29 years, Occ: Business,
(The plaintiffs 1 to 3 are R/o Plot No. 85 & 86, Women's Co-Operative Society,Road No.5, Jubilee Hills, Hyderabad.Telangana - 500 033.
.....Plaintiffs.
A N D
(1) All Concerned
(2) The Mandal Revenue Officer, Now called as Tahasildar, Shaikpet Mandal,having it's office in Road No.2, Venkateshwara Nagar,Aurora Colony, Banjara Hills, Hyderabad, Telangana - 500 034.
.....Defendants.
To,
All Concerned. (Defendant No.1)
Please take notice that the above named plaintiffs have filed the above said suit O.S.No. 1599/2025 for declaring them as legal heirs of deceased Late Muduganti Vishwanath Reddy, who died on 30-08-2025 to declare that the plaintiffs are the sole legal representatives of the deceased Late Muduganti Vishwanath Reddy, who is the husband of the plaintiff No.1 and the father of the plaintiffs 2 and 3 herein and the said case is posted to 10.06.2025. If any person or persons are having any objection for the same, they are requested to appear before the above said court on 10.06.2025 at 10.30 a.m. either in person or through an advocate, otherwise, the matter will be decided as per law.
//BY ORDER OF THE COURT//
Smt. D. Naga Mallika, Advocate
Office at Plot no. 85 & 86, Women's Co-operative Society, Road No.5, Jubilee Hills, Hyderabad-33.
Cell No. 9393482412
E-mail - mallika.duggaraju@gmail.com

## పిడుగుల శబ్దాలు..తూటాల మోతలు...

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):**

ఒకవైపు ఉరుములు మెరుపులు పిడుగుల శబ్దాలు...మరోవైపు తుపాకుల తూటాల పేలుళ్లలో దండకారణ్యం దద్దరిల్లుతోంది. ఆపరేషన్ కగార్ పేరుతో రాష్ట్ర సరిహద్దుల్లో భద్రతా బలగాల కూంబింగ్ కొనసాగుతూనే ఉంది. రెండు రోజుల క్రితం అబూజ్‌మడ్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో 27మంది మావోయిస్టులు మృతి చెందిన సంఘటన మరువక ముందే చత్తీస్‌ఘడ్ రాష్ట్ర సరిహద్దు ఇంద్రావతీ నది తీరంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో నలుగురు మావోయిస్టులు మృతి చెందినట్లు సమాచారం. మావోయిస్టుల ఏరివేతే లక్ష్యంగా ముందుకు సాగుతున్న భద్రతా బలగాల కూబింగ్, ఎదురుకాల్పులతో అబూజ్‌మడ్ దండకారణ్యంలో అరణ్యరోధనలు వినిపిస్తున్నాయి. అయితే కీకారణ్యంలో బారీ వర్షం కురుస్తున్నా అడుగువేయలేని పరిస్థితులు ఉన్నా బలగాలు ముందుకు దూసుకెళ్తున్నాయి. ఈ క్రమంలో ఇంద్రావతీ నది తీరంలో మావోయిస్టులు సంచరిస్తున్నారనే సమాచారంతో సీఆర్పీఎస్ జవాన్లు, సీ60 కమాండోలు నదీ తీరంలో గాలింపు చర్యలు చేపట్టాయి. గడ్చిరోలి జిల్లా భామ్రేఘాడ్ సమీపంలోని కవాండే, నెల్గుండ ఇంద్రావతి నది తీరంలో కూబింగ్ చేస్తున్న భద్రతా బలగాలకు ఎదురుపడ్డ మావోయిస్టులకు మధ్య ఎదురు కాల్పులు జరిగాయి. రెండు గంటల పాటు జరిగిన ఎదురుకాల్పుల అనంతరం ఘటనా స్థలంలో నాలుగు మృతదేహాలు లభ్యం అయినట్లు పోలీస్ అధికారి వెల్లడించారు. అలాగే కొన్ని ఆయుధాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఇలా వరుసగా జరుగుతున్న ఎన్‌కౌంటర్‌లతో మావోయిస్టు పార్టీ బారీ మూల్యం చెల్లించుకుంటోంది. ఇటు చత్తీస్‌ఘడ్ దండకారణ్యం, సరిహద్దు ప్రాంతాలతో పాటు కర్రెగుట్టల్లో భద్రతా బలగాలు చేపట్టిన ఆపరేషన్‌లు మావోయిస్టులపై పై చేయి సాధించినట్లు తెలుస్తోంది. మావోయిస్టుల ఏరివేతే లక్ష్యంగా సాగుతున్న ఈ ఆపరేషన్‌లతో దండకారణ్యంపై మావోయిస్టు పార్టీ పట్టు కోల్పోతుందనే ప్రచారం జరుగుతోంది.

## తెల్ల ఏనుగులా కాళేశ్వరం

**హైదరాబాద్, (నినాదం):**

కాళేశ్వరంలో అక్రమాలు తేల్చేందుకే దేశంలోనే పేరు మోసిన సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ ఘోష్ ఆధ్వర్యంలో కమిషన్ వేశామని తెలంగాణ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు. తప్పు చేయకుంటే నోటీసులు ఇచ్చినప్పుడు హాజరు కాకుండా అనవసర వాదనలు ఎందుకని అన్నారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి సీతక్కతో కలిసి మీడియాతో మాట్లాడారు. ఏ తప్పూ చేయకుంటే నోటీసు ఇవ్వగానే అంత ఉలుకు ఎందుకని ప్రశ్నించారు. నోటీసు ఇవ్వగానే కమిషన్‌ను తప్పుబడుతూ మాట్లాడటం విచారకరమన్న ఉత్తమ్.. ఇందిరగాంధీ లాంటి వాళ్లే కమిషన్ ముందు విచారణకు హాజరయ్యారని గుర్తు చేశారు. నోటీసులు ఇచ్చాక జ్యుడీషియల్ కమిషన్‌నే కించపరిచేలా మాట్లాడుతున్నారని విమర్శించారు. చట్టపరమైన చర్యలు తీసుకునేందుకే జ్యుడీషియల్ కమిషన్ వేశామన్నారు. బాంబులు వేశారని చెబుతున్నారు.. అప్పుడు మీరే ప్రభుత్వంలో ఉన్నారు. మేడిగడ్డపై బాంబులు వేస్తే అప్పుడు ఎఫ్ఐఆర్‌లో ఎందుకు పేర్కొనలేదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టును తెల్ల ఏనుగుతో పోల్చుతూ కాగ్ నివేదికలో పేర్కొంది. భారాస నేతలు జేబులు నింపుకొనేందుకు మేడిగడ్డ ప్రాజెక్టు ప్రాంతం మార్చారు. డీపీఆర్‌లో పేర్కొన్న ప్రదేశం కాకుండా మరోచోట ప్రాజెక్టు కట్టారు. నాలుగు రెట్లు- వ్యయం పెరిగిన ప్రాజెక్టుతో అదనపు ఆయకట్టు- నామమాత్రంగా పెరిగింది. కేవలం కమీషన్ల కోసమే ప్రాజెక్టు ప్రాంతం మార్చారు. కాళేశ్వరం తెల్ల ఏనుగుగా మారబోతోందని కేంద్ర సంస్థలు చెప్పాయి. భారాస ఎంపీల మద్దతుతోనే ఎన్డీఎస్ఏ చట్టం వచ్చింది. కాళేశ్వరం డీపీఆర్, రీడిజైన్, నిర్మాణంలో లోపాలు ఉన్నాయని ఎన్డీఎస్ఏ చెప్పింది. ప్రాజెక్టును పునఃవినియోగంలోకి తేవడంపై మేం చాలా అధ్యయనం చేస్తున్నాం. ప్రాజెక్టు పునాదుల్లోనే ఎన్నో లోపాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. కూలిపోయిన ప్రాజెక్టును అద్భుతమని నిస్సిగ్గుగా మాట్లాడుతున్నారు. జ్యుడీషియల్ కమిషన్ ముందు హాజరై వాళ్ల వాదన ఏంటో వినిపించాలని ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు.

## చీటింగ్ కేసులో ట్యాపింగ్ శ్రవణ్ రావు

### కస్టడీ విచారణకు తీసుకున్న పోలీసులు

హైదరాబాద్: చీటింగ్ కేసులో శ్రవణ్ రావును పోలీసులు కస్టడీలోకి తీసుకుని విచారిస్తున్నారు. అఖండ సంస్థను మోసం చేసిన వ్యవహారంపై సీసీఎస్ పోలీసులు ఆరా తీస్తున్నారు. రూ.6.58 కోట్లపై ప్రశ్నించడంతో పాటు బ్యాంకు లావాదేవీలను పరిశీలిస్తున్నారు. చీటింగ్ కేసులో శ్రవణ్ రావును నాంపల్లి కోర్టు ఒక్కరోజు పాటు కస్టడీకి అనుమతించిన విషయం తెలిసిందే. దీంతో చంచల్‌గూడ జైలులో రిమాండ్‌లో ఉన్న శ్రవణ్ రావును శుక్రవారం సీసీఎస్ పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక నిందితుడిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న శ్రవణ్ రావుపై చీటింగ్ కేసు నమోదు అయ్యింది. అఖండ సంస్థకు కోట్లలో నష్టం కలిగించడంతో పాటు మోసానికి పాల్పడ్డారంటూ బాధితులు సీసీఎస్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎకోర్ ఇండస్ట్రీ నుంచి ముడి ఇనుమును కొనుగోలు చేస్తే టన్నుకు భారీగా లాభం ఉంటుందంటూ అఖండ ఎంటర్ ప్రైసెస్ సంస్థ నుంచి రూ. రూ.6.58 కోట్లు తీసుకుని మోసానికి పాల్పడ్డాడు శ్రవణ్ రావు. అయితే డబ్బులు తీసుకున్నాక కట్టకుండా అమెరికాకు పారిపోయాడంటూ అఖండ సంస్థ పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో శ్రవణ్‌రావుపై పోలీసులు కేసు నమోదు చేసి ఈనెల 13న అరెస్ట్ చేశారు. ఆపై జ్యుడిషియల్ రిమాండ్‌కు తరలించారు. ఈ కేసులో శ్రవణ్ రావుకు సంబంధించిన బ్యాంక్ లావాదేవీలు, ఆయన కంపెనీకి సంబంధించిన ఆర్థిక పరమైన లావాదేవీలను పూర్తిస్థాయిలో పరిశీలిస్తున్నారు. ఇదే కేసులో శ్రవణ్ రావుతో పాటు ఆయన భార్య స్వాతి రావును కూడా చేర్చారు. ఈ కేసులో శ్రవణ్ రావు భార్య ఏ4 నిందితురాలిగా ఉన్నారు.

# పుష్కరాలకు పోటెత్తుతున్న భక్తులు

- నది అమ్మ తల్లికి సారె చీరె
- ట్రాఫిక్ జామ్‌లు.. దారి మళ్లింపులు





జయశంకర్ భూపాలపల్లి బ్యూరో / మహాదేవపూర్ 23, ( నినాదం న్యూస్): దక్షిణ కాశి శైవ క్షేత్రంగా పేరుగాంచిన కాళేశ్వర క్షేత్రంలో జరుగుతున్న సరస్వతి పుష్కరాలకు తొమ్మిదవ రోజు భక్తులు పోటెత్తారు. దీంతో కాళేశ్వరం రహదారులన్నీ ట్రాఫిక్ జామ్ కాగా అధికార యంత్రాంగం దారి మళ్లింపు చర్యలను చేపట్టారు. ఉదయం నుండే భక్తులు కాళేశ్వరం క్షేత్రానికి ఆర్టీసీ బస్సులు, ప్రైవేట్ వాహనాలలో వచ్చారు. దీంతో ట్రాఫిక్ పోలీస్ ఏర్పాటు చేశారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే లు అధికారులకు సూచనలు ఇస్తూ అన్నారం పూసుకుపల్లి మీదుగా ట్రాఫిక్ ను మళ్లించారు. పార్కింగ్ స్థలాల నుండి ఘాట్ల వద్దకు భక్తులు వెళ్లి స్నానాలు ఆచరించేందుకు ఉచిత బస్సులను ఏర్పాటు చేశారు. సుమారు మూడు లక్షల మంది భక్తులు కాళేశ్వరం పుష్కర స్నానాలు ఆచరించినందుకు వివిధ ప్రాంతాల నుండి కాళేశ్వరం చేరుకున్నారు.

**నది అమ్మ తల్లికి సారె చీర...**

సరస్వతి పుష్కరాలలో పుణ్యస్నానాలు ఆచరించేందుకు వచ్చిన భక్తులు నది అమ్మ తల్లికి సారె చీర వాయినం గా అందిస్తున్నారు. పుష్కర జ్యోతులను వెలిగించి నదిలో వదిలితమ భక్తిని చాటుకుంటున్నారు.అత్యంత భక్తి శ్రద్ధలతో భక్తులు పుష్కర స్నానాలు ఆచరించి వివిధ రకాలుగా వారి యొక్క భక్తిని చాటుకుంటున్నారు.

**కాళేశ్వర ముక్తీశ్వరుడికి నవరత్న మాల హారతి**

సరస్వతీ పుష్కరాలలో అత్యంత కాశీ పండితులతో నిర్వహిస్తున్న నవరత్న మాల హారతి భక్తులను ఆకట్టుకుంటుంది. ప్రతిరోజు త్రివేణి సంగమ ఆవరణలో సాయంత్రం 7:30 గంటల నుండి 45 నిమిషాల పాటు సాగే ఈ హారతిని భక్తులు వీక్షిస్తున్నారు. కాగా శుక్రవారం శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామికి కాశి పండితులు ఆలయంలో నవరత్న మాల హారతిని సమర్పించారు.

**పుష్కర స్నానమాచరించిన హంపి పీఠాధిపతి**

కాళేశ్వర క్షేత్రంలో సరస్వతి పుష్కరాలలో 9వ రోజు శుక్రవారం హంపి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విరూపాక్ష విద్యారణ్య స్వామి పుష్కర స్నానాన్ని ఆచరించారు. అనంతరం శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారులు ఆలయ మర్యాదలతో ఆయనకు స్వాగతం పలికారు.

**పుష్కర స్నానమాచరించిన సర్పంపేట ఎమ్మెల్యే**

శుక్రవారం సరస్వతి పుష్కరాలలో సర్పంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పుష్కర స్నానమాచరించారు అనంతరం శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆయనకు ఆలయ అధికారులు పూజారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.

**దర్శనంలో వేగం పెంచండి**

శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దర్శనం కొరకు వచ్చే భక్తులకు వేగంగా దర్శనం చేయించి పంపి ఇబ్బందిని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆలయ అధికారులను ఆదేశించారు. భక్తుల తాకిడి అధికంగా ఉండని వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు చోటు చేసుకోకుండా భక్తులకు దర్శనం త్వరగా కల్పించాలని ఆయన అధికారులకుసూచించారు.

**ఆకట్టుకుంటున్న జ్ఞాన సరస్వతి**

కాళేశ్వర క్షేత్రంలో సరస్వతి ఘాట్ వద్ద ఏర్పాటుచేసిన జ్ఞాన సరస్వతి విగ్రహం భక్తులను ఆకట్టుకుంటుంది. పుష్కర స్నానం ఆచరించిన భక్తులు ఘాట్ వద్ద ఉన్న జ్ఞాన సరస్వతి విగ్రహం వద్ద సెల్ఫీలు ఫోటోలు దిగుతూ ఆనందపడుతున్నారు.



## సత్ఫలితాలనిస్తున్న రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనలు



హైదరాబాద్, 23 (నినాదం న్యూస్): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనలు ఫలితాలనిస్తున్నాయి. కంటోన్మెంట్ భూముల నుంచి మొదలు ఒక్కొక్కటిగా కేంద్రం నుంచి సాధించుకొస్తున్న అంశాలపై రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న విజ్ఞప్తులు, సంప్రదింపులు సాకారమవుతున్నాయి.

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనల వలన చేకూరిన ఫలితాలు**

- తెలంగాణ ఐపీఎస్ క్యాడర్ సంఖ్య 139 నుంచి 151కి పెంచిన కేంద్ర ప్రభుత్వం...
- హైదరాబాద్‌కు 2,000 ఎలక్ట్రిక్ బస్సులు కేటాయించిన కేంద్రం...
- రాష్ట్ర విభజన అనంతరం కేటాయించిన ఐపీఎస్ అధికారులు రాష్ట్ర అవసరాలకు ఏమాత్రం సరిపోవడం లేదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాలకు వివరించిన ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి...
- తెలంగాణకు అదనంగా 29 మంది ఐపీఎస్ పోస్టులు కేటాయించాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాకు పలుమార్లు లేఖలు సమర్పించిన సీఎం
- దేశంలోనే ప్రధాన అయిదు నగరాల్లో హైదరాబాద్ ఉండడం.. నానాటికీ పెరుగుతున్న డ్రగ్స్, సైబర్ నేరాలు, పట్టణీకరణ నేపథ్యంలో ఐపీఎస్ అధికారుల సేవలు అవసరమని ప్రధానమంత్రి, కేంద్ర హోం శాఖ మంత్రికి వివరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- తెలంగాణకు అదనంగా ఐపీఎస్ అధికారుల పోస్టులు రాబట్టడంలో పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైంది...
- ప్రధానమంత్రి, కేంద్ర హోం శాఖ మంత్రులను కలిసిన ప్రతిసారి ఐపీఎస్ క్యాడర్ పోస్టుల పెంపుపై విజ్ఞప్తి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- ఐపీఎస్ క్యాడర్ పెంపు విషయంలో కేంద్ర ప్రభుత్వం లేవనెత్తిన సందేహాలకు సుదీర్ఘమైన వివరణలు ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం...
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి.. సమర్పించిన వివరాలతో సంతృప్తి చెందిన కేంద్ర ప్రభుత్వం, తెలంగాణకు అదనంగా 12 ఐపీఎస్ క్యాడర్ పోస్టులు పెంచుతూ నోటిఫికేషన్ జారీ చేసిన కేంద్ర ప్రభుత్వం
- హైదరాబాద్ నగర విస్తీర్ణం భారీగా పెరగడం... నానాటికీ కాలుష్యం పెరుగుతున్నందున కాలుష్య నివారణతో పాటు ఆధునిక నగర అవసరాలకు తగినట్లు ఎలక్ట్రిక్ వాహనాలు కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని పలుమార్లు కోరిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- ఈ ఏడాది జనవరి 16న ఢిల్లీలో కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి హెచ్.డి.కుమారస్వామి, ఆ శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మలతో భేటీ అయిన ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి
- పీఎం ఈ-డ్రైవ్ పథకం కింద హైదరాబాద్ నగరానికి ఎలక్ట్రిక్ బస్సులు కేటాయించాలని కేంద్ర మంత్రులకు విజ్ఞప్తి చేసిన సీఎం..
- ప్రస్తుతం ఉన్న డీజిల్ బస్సులకు ఎలక్ట్రిక్ కిట్ అమర్చి రిట్రో ఫిట్మెంట్ పద్ధతిలో ఎలక్ట్రిక్ బస్సులుగా మార్చేందుకు అవకాశం ఉన్న విషయాన్ని కేంద్ర మంత్రి కుమారస్వామి దృష్టికి నాటి సమావేశంలో సీఎం తీసుకెళ్లారు.
- ఎలక్ట్రిక్ బస్సులతో ప్రస్తుతం ఉన్న ఆర్టీసీ డ్రైవర్ల జీవనోపాధి దెబ్బతినకుండా మాడాలని.. అందుకే డీజిల్ బస్సులను రిట్రోఫిట్మెంట్ పద్ధతిలో ఎలక్ట్రిక్ బస్సులుగా మార్చాలన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- వచ్చే ఏడాది మార్చి నాటికి హైదరాబాద్ నగరంలో పరుగులు పెట్టనున్న ఎలక్ట్రిక్ బస్సులు.... నగరంలో కాలుష్యానికి చెక్ పెట్టేందుకు ప్రత్యేక దృష్టి సారించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.

## ఇందిరమ్మ ఇళ్ల హక్కు పత్రాలను అందజేసిన ఎంపీడీవో రవీందర్ రెడ్డి




దమ్మపేట, మే 23(నినాదం న్యూస్): మండల కేంద్రంలోని గ్రామపం చాయతీ కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఆదేశానుసారం గ్రామ పంచాయతీ పరిధిలో మంజూరైన 79 మంది ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు స్థానిక ఎంపీడీవో రవీందర్ రెడ్డి హక్కు పత్రాలను అందజేశారు. ఇందిరమ్మ కమిటీ సభ్యులు కందుల వెంకటేశ్వరరావు, పసుమర్తి చిన్న బాబు, రొయ్యల కుమార్, పెదబాబు, చిట్టిబాబు, సీనియర్ నాయకులు రావు గంగాధర్, పగడాల రాంబాబు, చిన్నంశెట్టి యుగంధర్, చామర్తి గోపి శాస్త్రి, పంచాయతీ కార్యదర్శి సంజీవరెడ్డి, పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## గిరిజన ప్రాంతాల్లో నివసించే యువత అన్ని రంగాల్లో ముందుండాలి

**- జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్**



దమ్మపేట, మే 23(నినాదం న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశాల మేరకు జిల్లాలోని గిరిజన ప్రాంతాలు మరియు మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసించే ఆదివాసీ ప్రజలకు, మైదాన ప్రాంతాల్లోని వలస గిరిజన యువతకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వివిధ రకాల కార్యక్రమాలను చేపట్టడం జరుగు తుంది. దీనిలో భాగంగానే శు క్రవారం దమ్మపేట పోలీసుల ఆధ్వర్యంల మండల పరిధిలోని కొండ రెడ్ల గ్రామమైన పూసుకుం టలో ఉండే 12 మంది యువకుల కు డ్రైవింగ్ లైసెన్సులను ఇప్పించ డం జరిగిందని ఎస్సై సాయికిశోర్ రెడ్డి తెలిపారు. ఈ క్రమంలో శు క్రవారం ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ చేతుల మీదుగా వారికి లైసెన్స్ కాపీలను అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గిరిజన ప్రాంతాలు, ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే యువతకు పోలీస్ శాఖ అన్ని రకాలుగా అండగా ఉంటుందని తెలిపారు. వారికి క్రీడా పోటీలు నిర్వహించడం, ఉద్యోగాలు సాధించేలా వారిని ప్రోత్సహించి కోచింగ్ ఇప్పించడం వంటి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని అన్నారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని ఏజెన్సీ ప్రాంతాలలో నివసించే యువతకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో డ్రైవింగ్ లైసెన్స్ లను ఇప్పించడం జరుగుతుందని తెలిపారు. పూసుకుంట గ్రామ యువతను గ్రామ సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. దమ్మపేట ఎస్సై సాయి కిషోర్ రెడ్డి పాల్గొన్నారు.


**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
స్ట్రెస్డ్ అస్సెట్ రికవరీ బ్రాంచ్ (కోడ్-05172)
2వ అంతస్తు, TSRTC కమ్యూటర్ అమెనిటి సెంటర్, బస్ టెర్మినల్ కాంప్లెక్స్, కోఠి, హైదరాబాద్-500095, టి.ఎస్. ఇ-మెయిల్ : sbi.05172@sbi.co.in

**చరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన**

ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయునది ఏమనగా క్రింద తెలిపిన చరాస్తిని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు తనఖా/చార్జ్ చేయగా వాటిని సెక్యూర్డ్ క్రెడిటార్‌గా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సెక్యూర్డ్ క్రెడిటార్ భౌతికముగా స్వాధీనం చేసుకొని, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు చెందిన బకాయి మొత్తము **తేది: 23.05.2025** నాటికి **రూ. 99,39,258/- (రూపాయలు తొంభై తొమ్మిది లక్షల ముప్పై తొమ్మిది వేల రెండు వందల యాభై ఎనిమిది మాత్రమే) + తేది: 24.05.2025** నుండి వడ్డీ మరియు ఇతర అనుషంగిక ఖర్చులు/చార్జీలతో రుణగ్రహీతలైన **శ్రీ వినాయక అల్లాయ్ క్యాస్టింగ్స్, ప్రొప్రైటర్ కర్ర మనీలా**, సర్వే నెం. 337, షెడ్ నెం బి2, ఐడిఏ రాంపూర్, హన్మకొండ-506003, **కర్ర మనీలా**, ఫ్లాట్ నెం 504, గంగసాని సూర్య టవర్స్ అపార్ట్‌మెంట్స్, ఫారెస్ట్ ఆఫీస్ వెనుక వైపు, రెవెన్యూ కాలనీ, సుబేదారి, హన్మకొండ-506 001, **కర్ర మనీలా**, ఇ.నెం. 1-52-1-245, 4వ స్ట్రీట్, భవానీపురం కాలనీ, చందా నగర్, హైదరాబాద్-500050 వారి నుండి వసూలు చేసుకొనుటకు క్రింద తెలిపిన ఆస్తిని **"ఎక్కడ ఎలా ఉందో మరియు ఏది ఎలా ఉందో మరియు ఏదైతే ఎలా ఉందో అది అలానే ప్రాతిపదికన" తేది: 30.05.2025**న అమ్మబడును.
**రిజర్వు ధర: రూ. 17,06,000/- (రూపాయలు పదిహేడు లక్షల ఆరు వేలు మాత్రమే) మరియు ధరావత్తు రూ. 1,70,600/- (రూపాయలు ఒక లక్షా డెబ్బై వేల ఆరు వందలు మాత్రమే)**

**ఏవైనా తెలిసినంతవరకు రుణములతో చరాస్తి యొక్క సంక్షిప్త వివరణ:**
హన్మకొండ-506003, ఐడిఏ రాంపూర్, సర్వే నెం. 337, షెడ్ నెం. బి2లో గల శ్రీ వినాయక అల్లాయ్ క్యాస్టింగ్స్‌తో గల అద్దె ఆవరణములో లభించిన క్యాస్టింగ్ మరియు ఫోర్జింగ్ కొరకు వినియోగించిన ప్లాంట్ & మెషినరీ యావదాస్తి. (GPS: 17.56'37"N, 79.27'47" E) వివరములు ఈ క్రింది విధముగా ఉన్నవి.

| క్ర. సం. | మెషినరీ వివరణ | సం॥ | పార్టీ |
|---|---|---|---|
| 1 | Induction furnace (175 kW) + Crisibles (150 kg/300 kg) with bus brands and water leads + Hydraullic Power Jack + Cooling tower & etc. (S.No.47AB1KCO1122). | 2023 | ఇండో పవర్ ఇంజనీర్ |
| 2 | Heat Treatment furnace | 2023 | ఆర్ఆర్ ఇండస్ట్రీస్ |
| 3 | Grinding Machine-Swing type, sand muller with MS Box. | 2023 | ఆర్ఆర్ ఇండస్ట్రీస్ |
| 4 | Hammer Machine-5KG | 2023 | శ్రీ సంతోష్ ఎంటర్‌ప్రైజెస్ |
| 5 | Flexible Grinder | 2023 | ఎలక్ట్రోమెక్ ఇంజనీర్స్ |
| 6 | Mono Block Pump (2HP)- Kirloskar | 2023 | ఫార్మ్ ఎయిడ్స్ |
| 7 | MS Tank | 2023 | ఆర్ఆర్ ఇండస్ట్రీస్ |

**రిజర్వు ధర: రూ. 17,06,000/-, ధరావత్తు: రూ. 1,70,600/-, బయానా ఆఖరి తేది: 30.05.2025, వేలం తేది: 30.05.2025, సమయం: ఉ. 11.00 గం॥ల నుండి మ. 2.00 గం॥ల వరకు**
**ఆస్తి ఐడి: SBIN200068224617**

బ్యాంక్ ఆమోదిత సర్వీస్ ప్రొవైడర్ మెస్సర్స్ SISL ఇన్ఫోటెక్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా వెబ్ పోర్టల్ https://baanknet.com ద్వారా ఇ-వేలం నిర్వహించబడుతుంది. ఆసక్తిగల బిడ్డర్లు ఇ-వేలం వెబ్‌సైట్‌లో తమంతటా తాము రిజిస్టర్ కావలెను మరియు https://baanknet.com లో ఏర్పాటు చేసిన మార్గదర్శకాల ప్రకారం సర్వీస్ ప్రొవైడర్స్‌చే కల్పించబడిన వర్చ్యువల్ వ్యాలెట్‌లో ధరావత్తు డిపాజిట్ చేయాలి. ఆసక్తిగల బిడ్డర్లు లాగిన్ ఐడి & పాస్‌వర్డ్ కల్పించడంలో, డేటా అప్‌లోడింగ్, బిడ్ డాక్యుమెంట్స్ దాఖలు, శిక్షణ/ డెమాన్‌స్ట్రేషన్ తో సహాయం అవసరమైతే, ఆన్‌లైన్ అంతర్గత బిడ్డింగ్ మొదలైన వాటి కొరకు వెబ్‌సైట్ https://baanknet.com ను దర్శించగలరు. అమ్మకము యొక్క వివరమైన నియమనిబంధనల కొరకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సెక్యూర్డ్ క్రెడిటార్‌వారి వెబ్‌సైట్ https://www.sbi.co.in/మరియు వెబ్‌సైట్ https://baanknet.comలో ఏర్పాటు చేసిన లింక్‌ను రెఫర్ చేయబడును. తదుపరి వివరముల కొరకు ఏదైనా పని దినమున ముందస్తు అనుమతితో **తేది: 29.05.2025న సా॥ 5.00గం॥లోగా** దిగువ తెలిపిన అధికార్లను సంప్రదించగలరు. శ్రీ ఎస్. ప్రతీక్ యాదవ్, మేనేజర్, మొబైల్ నెం. 7981035599, శ్రీ టి.ఎం జయరాముడు, చీఫ్ మేనేజర్, మొబైల్ నెం. 9494431902.

తేది: 23.05.2025, ప్రదేశం: హైదరాబాద్ సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SARB-1, Hyd.



**बैंक ऑफ़ इंडिया Bank of India BOI**
**రికవరీ -శాఖ**
10-1-1199/2, పిటిఐ బిల్డింగ్, 2వ అంతస్తు, ఎ.సి. గార్డ్స్, హైదరాబాద్-500004.
ఫోన్: 040-23322861, 23315574, ఇ-మెయిల్: assetrecovery.telangana@bankofindia.co.in
**SARFAESI యాక్ట్, 2002 & అందులో పొందుపరచిన రూల్స్ క్రింద ఇ-వేలం అమ్మకపు ప్రకటన**

ఈ నోటీసు ద్వారా సాధారణ ప్రజానీకమునకు మరియు ప్రత్యేకించి క్రింద తెలిపిన రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) మరియు రుణగ్రహీతలు & హామీదారుల చట్టబద్ధ వారసులకు తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు క్రింద తెలిపిన స్థిరాస్తులను తనఖా/కుదవ పెట్టగా వాటిని సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారి స్వాధీనం చేసుకొని క్రింద తెలిపిన రుణగ్రహీతలు/హామీదారుల నుండి వారి ఖాతాలో ప్రత్యేకంగా తెలిపినట్లు బకాయిల వసూలు కొరకు క్రింద తెలిపిన ఆస్తులను **"అక్కడ ఏమున్నదో అది" "అక్కడ ఎలా ఉన్నదో అలా" "అక్కడ ఏదైతే ఉన్నదో అది మొత్తం"** ప్రాతిపదికన విక్రయించనున్నారు. రిజర్వు ధర మరియు బయానా దిగువ తెలుపబడినవి. తెలిసినంతవరకు తాకట్టు రుణభారములతో ఏవైనా ఉంటే వాటితో కలిపి స్థిరాస్తి వివరణ ఈ క్రింది విధంగా ఉన్నవి.

**అమ్మకం తేది & సమయం: 25.06.2025 ఉ॥ 11.00 గం.ల నుండి సా॥ 5.00 గం.ల వరకు** (అమ్మకం ముగిసేంత వరకు 10 నిమిషాల అపరిమిత పొడిగింపులతో)

1) ఆస్తి కొనుగోలుకు సంబంధించి ఏదైనా ఇతర విచారణ కొరకు లేదా ఇందుకు సంబంధించి అన్ని ఇతర విషయములు (నియమ నిబంధనలలో తెలిపిన విధముగా వారి ఆన్‌లైన్ బిడ్ దాఖలు చేయుట మినహాయించి) కొరకు మరియు బిడ్డులో పాల్గొనేందుకు ఏదైన విచారణల కొరకు దిగువ తెలుపబడిన విధముగా రికవరీ డిపార్ట్‌మెంట్ లేదా విడివిడిగా ఖాతాకు ఇవ్వబడిన సంప్రదించు వివరాలు ప్రకారం బ్యాంక్ యొక్క సంబంధిత బ్రాంచ్‌ను సంప్రదించవలసినదిగా సాధారణ ప్రజానీకాన్ని మరియు ఆసక్తి గల కొనుగోలుదారులకు సూచించడమైనది. 2) సాధారణ ప్రజానీకమును/ఆసక్తి గల కొనుగోలుదారులను హెచ్చరించడమేమనగా థర్డ్ పార్టీలతో వ్యవహరించుట పూర్తిగా వారి యొక్క రిస్కు మరియు సొంత బాధ్యతలపై ఉంటుంది మరియు ఏదేని ఈ విషయంలో థర్డ్ పార్టీతో వారి నిర్వహించే చెల్లింపులకు, లావాదేవీలకు బ్యాంక్ వారు బాధ్యత వహించరు. 3) ఆస్తిపై విజేత బిడ్డరు ద్వారా చెల్లించవలసిన బకాయి మొత్తమునకు సంబంధించి తెలియజేయునది ఏమనగా బిడ్డింగ్ ప్రక్రియ (నియమ నిబంధనల ప్రకారము)లో కోట్ చేసిన వారి ఆఖరి బిడ్ మొత్తము + వర్తించు పన్నులు (స్టాంప్ డ్యూటీ, చార్జీలు/అమ్మకము సర్టిఫికెట్ రిజిస్ట్రేషన్ నిమిత్తము రుసుములను బిడ్డరే విడివిడిగా భరించవలెను). 4) బ్యాంకుకు తెలియనందున ఏదైన ఎస్ఆర్ఓ వద్ద ఆస్తి రిజిస్ట్రేషన్ యొక్క ఏవైన నిషేధములున్ననూ కొనుగోలుదారులను సదరు ఆస్తికి సంబంధించి వారంతటవారే విచారించుకొని సంతృప్తి చెందవలెను.

| క్ర. సం. | బ్రాంచ్ పేరు, రుణగ్రహీత/హామీదారులు/రుణగ్రహీతలు & హామీదారుల యొక్క చట్టబద్ధ వారసుల పేరు మరియు చిరునామా, తదుపరి వడ్డీతో మొత్తము బకాయి, డిమాండ్ నోటీసు తేది (సెక్షన్ 13(2) క్రింద), స్వాధీనత తేది (సెక్షన్ 13(4) క్రింద) |
|---|---|
| 1. | **ఎల్.బి. నగర్ బ్రాంచ్: 1. తిరుమల శ్రావన్ (రుణగ్రహీత)**, 5-185, ఇం.నెం. 14135 నుండి 5359, కుత్బుల్లాపూర్, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ-500055, మొబైల్ నెం. 9705582137. **బకాయి మొత్తం: రూ. 17.08 లక్షలు + 01.05.2018** నుండి సాలుకు @ 9.10% చొప్పున నెలసరి వాయిదాలపై వడ్డీ మరియు ఖర్చులు, వ్యయములు మొ॥గు॥ కలుపుకొని. **డిమాండ్ నోటీసు తేది: 17.11.2018, స్వాధీనతా తేది: 06.02.2019.** **విక్రయించబడునున్న బ్యాంకుకు తనఖా పెట్టబడిన స్థిరాస్తి వివరాలు: షెడ్యూల్-ఎ: భూమి ఆస్తి యొక్క షెడ్యూల్:** మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, మల్కాజ్‌గిరి సర్కిల్ మరియు మం॥, ప్రస్తుతం గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి మల్కాజ్‌గిరిలోని, ఈస్ట్ ఆనంద్‌బాగ్, తాళ్ళ బస్తి వద్ద సర్వే నెం. 517 మరియు 520/ఎ లలో 299 చ॥గ॥లు లేదా 250 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 85లోని నివాస నెం. 25-2/85 యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** 20'0 అడుగుల వెడల్పు రోడ్డు, **దక్షిణం:** ఇం.నెం. 25-2/86, **తూర్పు:** పొరుగువారి ఆస్తి, **పడమర:** ప్లాట్ నెం. 83లోని ఇల్లు. **షెడ్యూల్-బి: ఫ్లాట్ ఆస్తి యొక్క షెడ్యూల్:** మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, మల్కాజ్‌గిరి సర్కిల్ మరియు మం॥, ప్రస్తుతం గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి మల్కాజ్‌గిరిలోని, ఈస్ట్ ఆనంద్‌బాగ్, తాళ్ళ బస్తి వద్ద సర్వే నెం. 517 మరియు 520/ఎ లలో 299 చ॥గ॥లు లేదా 250 చ॥మీ॥ల కలిగిన ప్లాట్ నెం. 85లో గల శాంతి ప్రియ రెసిడెన్సీ నందు 40 చ॥గ॥లు లేదా 33.44 చ॥మీ॥ల అవిభాజ్యవాటా విస్తీర్ణము కలిగి 920 చ॥అ॥ల ప్లింత్ ఏరియా కామన్ ఏరియాలు కలుపుకొని, కారిడార్లు, ప్యాసేజీలు, స్టెయిర్ కేస్ మరియు ఒక టూ వీలర్ పార్కింగ్‌తో పాటు 4వ అంతస్తులోని నివాస ఫ్లాట్ నెం. ఎఫ్ఎఫ్1లో గల మున్సిపల్ నెం. 25/2/85 యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** ఖాళీ ప్రదేశం, **దక్షిణం:** ఫ్లాట్ నెం. ఎఫ్ఎఫ్ 3, **తూర్పు:** ఖాళీ ప్రదేశం, **పడమర:** కారిడార్ & ఫ్లాట్ నెం. ఎఫ్ఎఫ్2. డాక్యుమెంట్ నెం. & తేది: 4281/2017, ఎస్ఆర్ఓ పేరు: మల్కాజ్‌గిరి: **PROPERTY ID: BKID000869900002. GOOGLE CO-ORDINATES: 17.453361, 78.541361.** |
| | **స్వాధీనత రకము: భౌతికముగా, రిజర్వు ధర: రూ. 17,11,000.00, బయానా: రూ. 1,71,100.00, బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 25,000.00** |
| 2. | **గచ్చిబౌలి బ్రాంచ్: శ్రీ గిరగాని ప్రభాకర్ గౌడ్ మరియు శ్రీమతి గిరగాని నిర్మళ (మరణించినారు) యొక్క చట్టబద్ధవారసులు: శ్రీ గిరగాని సతీష్**, పి నెం. 34/ఎంఐజి 1, సర్వే నెం. 145(పి) & 146, చింతల్ గ్రా॥, కుత్బుల్లాపూర్, హైదరాబాద్-500054, **శ్రీమతి కూటూరు కవిత భర్త కూటూరు రాజు గౌడ్**, ఇం.నెం. 6-10-103/3/ఎ, వినాయక్ నగర్, బాలానగర్, హైదరాబాద్-500042, **శ్రీమతి సురభి స్వప్న భర్త మహేష్ గౌడ్**, ఇం.నెం. 1-31, బొంతపల్లి, మెదక్, తెలంగాణ-502313, శ్రీ గిరగాని సతీష్, ఇం.నెం. 42-188, అంజయ్య నగర్, జగత్‌గిరిగుట్ట, హైదరాబాద్-500037. **బకాయి మొత్తం: రూ. 36,96,827/- (రూపాయలు ముప్పై ఆరు లక్షల తొంభై ఆరు వేల ఎనిమిది వందల ఇరవై ఏడు మాత్రమే) + 18.05.2022** నుండి సాలుకు @ 10.75% చొప్పున నెలసరి వాయిదాలపై వడ్డీ మరియు ఖర్చులు, వ్యయములు మొ॥గు॥ కలుపుకొని. **డిమాండ్ నోటీసు తేది: 03.08.2023, స్వాధీనతా తేది: 28.02.2024.** **విక్రయించబడునున్న బ్యాంకుకు తనఖా పెట్టబడిన స్థిరాస్తి వివరాలు: షెడ్యూల్-ఎ:** రంగారెడ్డి జిల్లా, సబ్ జిల్లా కుత్బుల్లాపూర్, కుత్బుల్లాపూర్ సర్కిల్, జిహెచ్ఎంసి, కుత్బుల్లాపూర్ మం॥, కుత్బుల్లాపూర్, చింతల్ గ్రా॥ వద్ద సర్వే నెంలు. 145(పి) & 146లోని బ్లాక్ నెం. 5తో కవరు చేయబడిన 300 చ॥గ॥లు లేదా 250.83 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 34/ఎంఐజి-1 యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** ప్లాట్ నెం. 33/ఎంఐజి-1, **దక్షిణం:** ప్లాట్ నెం. 35/ఎంఐజి-1, **తూర్పు:** 40' వెడల్పు రోడ్డు, **పడమర:** ప్లాట్ నెం. 39/ఎంఐజి-1, డాక్యుమెంట్ నెం. & తేది: 10284/2012, తేది: 29.08.2012, ఎస్ఆర్ఓ పేరు: ఎస్ఆర్ఓ కుత్బుల్లాపూర్. **PROPERTY ID: BKID000563600005. GOOGLE CO-ORDINATES: 17.487015, 78.447365.** |
| | **స్వాధీనత రకము: లాంఛనముగా, రిజర్వు ధర: రూ. 2,26,83,000.00, బయానా: రూ. 22,68,300.00, బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 2,25,000.00** |

**నియమ నిబంధనలు:**
1) ఆస్తి వివరముల కొరకు https://baanknet.com ను దర్శించండి.
2) వేలము అమ్మకము/బిడ్డింగ్ వెబ్‌సైట్ https://baanknet.com/eauction-psb/x-login ద్వారా తేది: 25.06.2025న ఉ. 11.00 గం॥ల నుండి సా. 05.00 గం॥ల వరకు (అమ్మకం ముగిసేంత వరకు 10 నిమిషాల అపరిమిత పొడిగింపులతో) ఇ-వేలం నిర్వహించబడును.
3) ఆసక్తి గల బిడ్డర్లు పోర్టల్ https://baanknet.com/eauction-psb/bidder-registration వద్ద వారి పేర్లను ఒకసారి నమోదు చేసుకోవలెను మరియు యూజర్ ఐడి & పాస్‌వర్డ్ పొందవలెను. అవి సదరు పోర్టల్‌పై ఆన్‌లైన్ ఇ-వేలములో పాల్గొనుటకు అనుమతించబడును. బయానాను వారి baanknet e-wallet కు డిపాజిట్ చేయవలెను.
4) బిడ్లను పై పోర్టల్ ద్వారా ఆన్‌లైన్ విధానము ద్వారా దాఖలు చేయవలెను మరియు బిడ్డరు ఇ-వేలంలో పాల్గొనుటకు బయానా కొరకు వారి వ్యాలెట్‌లో సరిపడేంత నగదు కలిగియుండవలెను.
5) ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలములో పాల్గొనేందుకు మరియు రిజిస్టర్ చేసుకునేందుకు చెల్లుబాటగు ఇ-మెయిల్ అడ్రస్ & మొబైల్ నం. ను కలిగియుండవలెను.
6) ఇ-వేలము అమ్మకములో భాగముగా మరియు వారి బిడ్ల దాఖలుకు ముందు ఇ-వేలము అమ్మకము యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు మా వెబ్‌సైట్ https://www.bankofindia.co.in ను దర్శించవలసినదిగా బిడ్డర్లకు సూచించడమైనది.
7) అమ్మకము సెక్యూర్ క్రెడిటార్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి వెబ్‌సైట్ https://www.bankofindia.co.in/ లో ఏర్పాటు చేసిన సవివరమైన నియమ నిబంధనలకు లోబడియుండును.
8) సంబంధిత బ్రాంచ్ వారి ముందస్తు అనుమతితో ఆస్తి తనిఖీ, సంప్రదించు వివరములు పైన పేర్కొనబడినవి.
9) అమ్మకం క్రింద కొనుగోలుదారులకు ఏవైన భూముల భౌతిక స్వాధీనతకు వాటి సరిహద్దు రేఖలకు బ్యాంక్ వారు బాధ్యత వహించరు.
10) ఇతర చట్టబద్ధమైన బకాయిలు, రిజిస్ట్రేషన్ ఛార్జీలు & స్టాంప్ డ్యూటీ మొదలైన వాటితో సహా వేలం కొనుగోలుదారులు టిడిఎస్‌ని భరించవలెను.
గమనిక: గెలుపొందిన బిడ్డరు అమ్మకము రోజున లేదా మరుసటి పనిదినము దాటకుండా బయానాతో కలుపుకొని అమ్మకము ధరలోని 25%ను చెల్లించవలెను మరియు మిగిలిన అమ్మకము ధర మొత్తమును వారికి తెలియజేసిన అమ్మకము అంగీకరించిన/ఖరారైన 15 రోజులలోగా చెల్లించవలెను.

తేది: 24.05.2025, ప్రదేశం: హైదరాబాద్ సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ ఇండియా



**SHESHADRI INDUSTRIES LIMITED** CIN: L17291TG2009PLC064849
రిజిస్టర్డ్ ఆఫీస్: 6వ అంతస్తు, సూర్య టవర్స్, 105, ఎస్.పి.రోడ్, సికింద్రాబాద్ - 500003 ఫోన్: 91-40-27843333 వెబ్‌సైట్: www.sheshadri.in, ఇమెయిల్: info@sheshadri.in
**31.12.2024 నాటి త్రైమాసికపు మరియు తొమ్మిది నెలల ముగింపు కొరకు ఆడిట్‌కాని ఆర్థిక ఫలితాల స్టేట్‌మెంట్ సమూనా** రూ. లక్షలలో

| వివరములు | త్రైమాసికపు ముగింపు 31-12-2024 (ఆడిట్ కానివి) | 30-09-2024 (ఆడిట్ కానివి) | 31-12-2023 (ఆడిట్ కానివి) | తొమ్మిది నెలల ముగింపు 31-12-2024 (ఆడిట్ కానివి) | 31-12-2023 (ఆడిట్ కానివి) | సం॥ర ముగింపు 31-03-2024 (ఆడిట్ అయినవి) |
|---|---|---|---|---|---|---|
| ఆపరేషన్స్ నుండి మొత్తము ఆదాయము (నికరం) | 873.69 | 1,001.79 | 406.19 | 2,557.45 | 1,942.23 | 2,877.05 |
| ప్రస్తుత కాలమునకు నికర లాభము/(నష్టము) (పన్ను, మినహాయింపు మరియు/ లేదా అసాధారణ ఐటమ్స్ పూర్వము) | 160.11 | 122.74 | (192.83) | 223.91 | (403.13) | (378.42) |
| ప్రస్తుత కాలమునకు నికర లాభము/(నష్టము) పన్నుకు ముందు (మినహాయించిన మరియు/ లేదా అసాధారణ ఐటమ్స్ తర్వాత) | 160.11 | 122.74 | (179.40) | 223.91 | (219.84) | (237.02) |
| ప్రస్తుత కాలమునకు నికర లాభము/(నష్టము) పన్ను తర్వాత (మినహాయింపు మరియు/ లేదా అసాధారణ ఐటమ్స్ తర్వాత) | 160.11 | 122.74 | (179.40) | 223.91 | (219.84) | (252.90) |
| ప్రస్తుత కాలమునకు మొత్తం సమగ్ర ఆదాయం (ప్రస్తుత కాలమునకు లాభము/ (నష్టము) కలిగియుండి) (పన్ను తర్వాత) మరియు ఇతర సమగ్ర ఆదాయము (పన్ను తర్వాత) | 160.11 | 122.74 | (179.40) | 223.91 | (219.84) | (252.90) |
| ఈక్విటీ షేర్ క్యాపిటల్ | 495.96 | 495.96 | 495.96 | 495.96 | 495.96 | 495.96 |
| రిజర్వులు (రివాల్యుయేషన్ రిజర్వు మినహాయించి క్రితం సంవత్సరం ఆడిట్ అయిన బ్యాలెన్స్ షీట్‌లో చూపిన విధంగా) | | | | | | |
| ఒక షేర్ నుండి ఆదాయములు (వార్షికం కానిది) | | | | | | |
| బేసిక్ : (రూ.) | 3.23 | 2.47 | (3.62) | 4.51 | (4.43) | (5.10) |
| డైల్యూటెడ్ : (రూ.) | 3.23 | 2.47 | (3.62) | 1.29 | (0.82) | (5.10) |

**గమనిక:** పైన తెలిపిన త్రైమాసిక ముగింపు ఆర్థిక ఫలితాల వివరమైన నమూనా సారాంశము SEBI (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ మరియు డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజ్ వద్ద దాఖలు చేయబడినవి. ఆడిట్ చేసిన త్రైమాసిక ఆర్థిక ఫలితాల పూర్తి నమూనా కంపెనీ వెబ్‌సైట్ (www.sheshadri.in) వద్ద మరియు స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్ (www.bseindia.com) వద్ద లభించును.

బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ తరఫున మరియు కొరకు
శేషాద్రి ఇండస్ట్రీస్ లిమిటెడ్
జితేందర్ కుమార్ అగర్వాల్
మేనేజింగ్ డైరెక్టర్
(DIN: 00041946)
ప్రదేశము: హైదరాబాద్
తేది: 04.02.2025



**NCC బ్లూవాటర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్**
(CIN: L05005TG1992PLC014678)
రిజిస్టర్డ్ ఆఫీస్ : NCC హౌస్, మాదాపూర్, హైదరాబాద్-500081, ఫోన్ నెం. 040-2326 8868, ఫ్యాక్స్ నెం. 040-23125555, E-mail: investors@nccbpl.com / www.nccbpl.com
**పార్ట్ 1 : 31 మార్చి, 2025 నాటి సంవత్సరపు ముగింపు కొరకు ఆడిట్ అయిన ఆర్థిక ఫలితాల స్టేట్‌మెంట్** (రూ.లక్షలలో)

| క్ర. సం. | వివరములు | త్రైమాసిక ముగింపు 31.03.2025 (ఆడిట్ అయిన) | 31.03.2024 (ఆడిట్ అయిన) | సంవత్సర ముగింపు 31.03.2025 (ఆడిట్ అయిన) | 31.03.2024 (ఆడిట్ అయిన) |
|---|---|---|---|---|---|
| 1 | ఆపరేషన్స్ నుండి మొత్తము ఆదాయము | 13.00 | 20.42 | 51.89 | 77.01 |
| 2 | ప్రస్తుత కాలమునకు నికర లాభము/(నష్టము) (పన్నుకు, మినహాయింపు మరియు/ లేదా అసాధారణ ఐటమ్స్ పూర్వము) | 10.20 | 17.29 | 25.47 | 59.07 |
| 3 | ప్రస్తుత కాలమునకు నికర లాభము/(నష్టము) పన్నుకు పూర్వము, (మినహాయింపు మరియు/ లేదా అసాధారణ ఐటమ్స్ తర్వాత) | 10.20 | 17.29 | 460.21 | 59.07 |
| 4 | ప్రస్తుత కాలమునకు నికర లాభము/(నష్టము) పన్నుకు తర్వాత, (మినహాయింపు మరియు/ లేదా అసాధారణ ఐటమ్స్ తర్వాత) | (33.68) | 12.79 | 349.65 | 43.67 |
| 5 | చెల్లించిన ఈక్విటీ షేర్ క్యాపిటల్ (ఒక షేర్‌కు రూ.10/- ముఖ విలువ) | 775.00 | 775.00 | 775.00 | 775.00 |
| 6 | ప్రస్తుత కాలమునకు ఒక్క షేర్‌కు ఆదాయములు (ఒక్కొక్కటి రూ. 10/- చొప్పున) (వార్షికము కానివి) బేసిక్ & డైల్యూటెడ్ | -0.43 | 0.17 | 4.51 | 0.56 |

**గమనిక:**
1) పైన తెలిపిన ఫలితాలు తేది: 23 మే, 2025న జరిగిన కంపెనీ బోర్డు డైరెక్టర్ల సమావేశంలో ఆమోదించబడినవి మరియు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి.
2) SEBI (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ మరియు డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 33 క్రింద అవసరమైనట్టుగా స్టాక్ ఎక్స్ఛేంజీల వద్ద దాఖలు చేయబడిన త్రైమాసికపు/ వార్షిక ఆర్థిక ఫలితాల వివరణాత్మక నమూనా సారాంశం పైన తెలుపబడినది. త్రైమాసికపు/ వార్షిక ఆర్థిక ఫలితాల పూర్తి నమూనా స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్స్ (www.bseindia.com మరియు www.nccbpl.com) వద్ద లభిస్తాయి.
3) 31 మార్చి, 2025 మరియు 31 మార్చి, 2024 త్రైమాసికపు ముగింపు కొరకు గణాంకాలు వరుసగా 31 మార్చి, 2025, 31 మార్చి, 2024 ముగింపు పూర్తి ఆర్థిక సంవత్సరాల ఆడిట్ అయిన గణాంకాలు మధ్య మిగిలిన గణాంకాలుగా ఉన్నవి మరియు వరుసగా డిసెంబర్ 31, 2024 మరియు డిసెంబర్ 31, 2023 ముగింపు తొమ్మిది నెలల వరకు గణాంకాలు సంవత్సరం నుండి తేదికి ప్రచురించబడినది.
4) 31 డిసెంబర్, 2024 నాటి త్రైమాసికపు/ తొమ్మిది నెలల ముగింపు కొరకు భూమి అమ్మకంపై లాభమునకు సంబంధించి అసాధారణ ఐటము రూ. 434.74 లక్షలు.

బోర్డు ఆదేశానుసారం
ఎన్‌సిసి బ్లూవాటర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ తరఫున
యు. జయచంద్ర అడిషనల్, డైరెక్టర్& సిఇవో.
DIN : 02428646
ప్రదేశము: హైదరాబాద్
తేది: 23.05.2025
ఫలితాలు చూడడానికి క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి



**DANLAW TECHNOLOGIES INDIA LIMITED**
Unit Nos. 201, 202 & 203, Gowra Fountainhead, Huda Techno Enclave, Madhapur, Hyderabad - 500081
CIN : L72200TG1992PLC015099, Email ID: info@danlawtech.com Ph +91-40-23542499, Fax +91-40-23541671
**31 మార్చి, 2025 నాటి త్రైమాసికపు మరియు సంవత్సరపు ముగింపు కొరకు ఆడిట్ అయిన ఆర్థిక ఫలితాల నమూనా**
అకౌంటింగ్ స్టాండర్డ్ (Ind AS) ప్రకారం రూ. లక్షలలో

| వివరములు | త్రైమాసికపు ముగింపు 31-03-2025 (ఆడిట్ అయినవి) | 31-12-2024 (ఆడిట్ కానివి) | 31-03-2024 (ఆడిట్ అయినవి) | సంవత్సర ముగింపు 31-03-2025 (ఆడిట్ అయినవి) | 31-03-2024 (ఆడిట్ అయినవి) |
|---|---|---|---|---|---|
| (దిగువ గమనికలను రిఫర్ చేయండి) | | | | | |
| ఆపరేషన్స్ నుండి ఆదాయం | | | | | |
| (ఎ) ఆపరేషన్స్ నుండి రెవెన్యూ | 6,231.25 | 5,468.74 | 6,152.25 | 21,837.92 | 21,098.12 |
| (బి) ఇతర ఆదాయం | 25.26 | 22.70 | 13.02 | 96.36 | 27.83 |
| మొత్తం రెవెన్యూ | 6,256.51 | 5,491.43 | 6,165.27 | 21,934.28 | 21,125.95 |
| పన్నుకు పూర్వము ప్రస్తుత కాలముకు లాభము / (నష్టము) | 880.87 | 602.39 | 922.82 | 2,539.86 | 3,007.99 |
| పన్ను తర్వాత ప్రస్తుత కాలముకు లాభము / (నష్టము) | 651.88 | 441.41 | 662.30 | 1,892.02 | 2,222.56 |
| ప్రస్తుత కాలమునకు మొత్తం సమగ్ర ఆదాయం | 645.93 | 441.41 | 636.99 | 1,886.07 | 2,197.25 |
| ఈక్విటీ వాటా మూలధనం | 487.07 | 487.07 | 487.07 | 487.07 | 487.07 |
| గత అకౌంటింగ్ సంవత్సరపు బ్యాలెన్స్ షీట్ ప్రకారం రీవాల్యూయేషన్ రిజర్వులు మినహా రిజర్వులు | | | | 7,185.80 | 5,299.73 |
| ఒక వాటాకు ఆదాయములు | | | | | |
| (ఎ) బేసిక్ | 13.60 | 9.06 | 13.60 | 38.85 | 45.63 |
| (బి) డైల్యూటెడ్ | 13.60 | 9.06 | 13.60 | 38.85 | 45.63 |

**గమనికలు:**
1) పైన తెలిపిన ఫలితములు ఆడిట్ కమిటీచే సమీక్షించబడి మరియు మే 23, 2025న జరిగిన వారి సమావేశంలో డైరెక్టర్ల బోర్డుచే ఆమోదించబడినవి.
2) పైన తెలిపిన వివరమైన ఆర్థిక ఫలితాల నమూనా సెబీ (లిస్టింగ్ అండ్ అదర్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్ 2015లోని రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజ్ వద్ద దాఖలు చేయబడినవి. త్రైమాసికపు ఆర్థిక ఫలితాల పూర్తి నమూనా కంపెనీ వెబ్‌సైట్ అనగా www.danlawtechnologies.com మరియు స్టాక్‌ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్ అనగా www.bseindia.com లో లభించును.

బోర్డు డైరెక్టర్ల తరఫున మరియు కొరకు
రాజు ఎస్ దండు
చైర్మెన్
DIN : 00073484
ప్రదేశం: హైదరాబాద్
తేది: 23.05.2025
ఫలితాలు చూడడానికి క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి

సంపాదకీయం

## చిన్న గల్లీలు...
# పెద్ద ప్రమాదాలు !

వేసవి అనగానే ఎక్కడో ఒకచోట పెద్ద అగ్నిప్రమాదం అన్నది చూస్తూనే ఉన్నాం. గత నాలుగైదేళ్ల అనుభవాలు చూస్తే, అగ్నిప్రమాదాలు జరగడం సర్వసాధారణంగా మారింది. అప్పటికప్పుడు సహాయక చర్యలు తీసుకోవడం మినహా పెద్దగా ముందస్తు చర్యలు శూన్యం. ఇకపోతే ప్రమాదాలు మానవ తప్పిదాలే అన్నది తెలుసుకోవాలి. ఇందులో ప్రభుత్వాన్ని దోషిగా నిలబెట్టలేం. కాకపోతే ప్రమాదాలకు కారణాలను వెతికి నివారణ చర్యలు సూచించాల్సింది ప్రభుత్వమే. నిబంధనల ఉల్లంఘనలు, మౌలిక లోపాలు, భద్రత పట్ల నిర్లక్ష్యం వంటి పలు అంశాల పర్యవసానమే ప్రమాదాలకు కారణమని గుర్తించాలి. ఈ విపత్తుల విష వలయం నుండి బయటపడాలంటే, మన నగరాలు ఎందుకు అగ్నికి ఆహుతవుతున్నాయో సమగ్రంగా విశ్లేషించి, భవనాలను నిర్మించే, నియంత్రించే, నివసించే విధానంలో సమూల మార్పులు తీసుకురావాలి. అయితే ఎక్కువ ప్రమాదాలు చెత్తా చెదారం, పాతభవనాలు, గ్యాస్ పేలుళ్లు, ప్లాస్టిక్ సామాన్య గోడౌన్లలోనే జరుగుతున్నాయి. దీనికి కేవలం ప్రజల నిర్లక్ష్యంగానే చూడాలి. హైదరాబాద్ గుల్జార్ హౌజ్‌లో ఇటీవల సంభవించిన ఘోర అగ్నిప్రమాదం, ఎనిమిది మంది చిన్నారులతో సహా పదిహేడు నిండు ప్రాణాలను బలిగొంది. ఇది కేవలం వారి తప్పిదమే కారణమని తెలుసుకోవాలి. ప్రమాదం జరిగినప్పుడు అగ్నిమాపక సిబ్బంది వెళ్లడానికి కూడా వీలులేని ఇరుకు మెట్లను చూడవచ్చు. వేగంగా విస్తరిస్తున్న పట్టణ ప్రాంతాలు అగ్ని ప్రమాదాలకు కేంద్రాలుగా ఎలా మారుతున్నాయో ఈ దుర్ఘటన మరోసారి స్పష్టం చేసింది. వ్యవస్థీకృత లోపాలు, మౌలిక సదుపాయాల కొరత, సమిష్టి బాధ్యతలో ఉన్న వైఫల్యాల కారణంగా పదే పదే ప్రమాదాలు సంభవిస్తున్నాయనడానికి ఇది నిదర్శనం. ఇలాంటి ప్రమాదాలు యాదృచ్ఛికంగా జరిగినా, ఇందులో పొరపాట్లు కూడా ఇమిడి ఉన్నాయి. ప్రమాదం జరిగినప్పుడు వెళ్లడానికి వీలు లేనంత ఇరుకుగా మెట్ల మార్గాలు ఉంటున్నాయి. వీటిపై మళ్లీ పై అంతస్థులు అనధికారికంగా నిర్మిస్తున్నారు. ఇలాంటివి నిరోధించే వీలుంది. ఇలాంటి భవనాలను గుర్తించి అధికారులు చర్యలు తీసుకోవచ్చు. నిప్పు రవ్వలు మంటలు చెలరేగడానికి ముఖ్య కారణాలు చూస్తే నివసిస్తున్న వారి నిర్లక్ష్యం కనిపిస్తుంది. భవనాల్లో ఎప్పుడో వేసిన విద్యుత్ తీగలు వేలాడుతుంటాయి. నాసిరకం విద్యుత్ వైరింగ్, నిర్వహణ సరిగా లేని పాత వ్యవస్థలు, వాటిపై అధిక లోడు పడేలా ఎసిలు, ఫ్రిజ్‌లు, ఇతర గృహోపకరణాలు ఉపయోగించడం చూడవచ్చు. తాత్కాలిక మరమ్మతులతో షార్ట్ సర్క్యూట్లు, వైరింగ్ కాలిపోవడానికి ప్రధాన కారణాలుగా తెలుస్తోంది. ముఖ్యంగా పురాతన భవనాలలో, నిబంధనలకు విరుద్ధంగా విస్తరించిన నిర్మాణాలలో ఈ సమస్య తీవ్రంగా ఉంటోంది. ఇది నివాస, వాణిజ్య స్థలాలను క్షణంలో అంటుకునే పదార్థాలుగా మారుస్తుంది. వంట గ్యాస్ సిలిండర్ల లీకేజీలు, లోపభూయిష్టమైన రెగ్యులేటర్లు, గ్యాస్ పైప్‌లైన్లు కూడా ప్రమాదకరమే. సులభంగా మంటలు అంటుకునే పెయింట్లు, రసాయనాలు, ప్లాస్టిక్ వంటి వాటిని అజాగ్రత్తగా నిల్వ చేయడంతో పాటు మనుషుల నిర్లక్ష్యం కూడా ఇటువంటి ప్రమాదాలకు తోడవుతున్నాయి. అజాగ్రత్తగా వదిలేసిన సిగరెట్లు, వంట చేసేటప్పుడు శ్రద్ధ వహించకపోవడం, సరిగా పర్యవేక్షించకుండా హీటింగ్ పరికరాలు వాడటం వంటివి చిన్నగా మొదలై పెద్ద విపత్తులుగా రూపాంతరం చెందుతాయి. కనీస భద్రతా వ్యవస్థలు లేని ప్రదేశాలలో ఈ లోపాలు ప్రాణాంతకంగా మారతాయి. ప్రధానంగా లోడును పట్టించు కోకుండా ఉపయోగించే విద్యుత్ కారణంగా వైర్లు తగలబడి ప్రమాదాలకు దారితీస్తున్నాయి. పాతబస్తీ లాంటి చోట వాణిజ్య, నివాస స్థలాలు పక్కపక్కనే ఉండటం, ఒకే భవనాన్ని వివిధ అవసరాలకు వినియోగించడం అగ్ని ప్రమాదాలకు కారణంగా చూడాలి. హైదరాబాద్ పాతబస్తీ తిరిగి చూస్తే...ఇరుకైన వీధులు, ఒకదానికొకటి ఆనుకుని ఉండే భవనాలతో అస్తవ్యస్థంగా ఉంటాయి. ఇక్కడ గల్లీలు కూడా ఇరుకుగా ఉండి రాకపోకలకు ప్రతిబంధకంగా ఉన్నాయి. దీనికితోడు దొంగకరెంట్ వాడకం కూడా ఎక్కువే. ఓవర్‌లోడ్ అయిన ఎలక్ట్రికల్ సాకెట్లు, అడ్డంగా ఉన్న మెట్ల మార్గాలు వంటి చిన్న చిన్న భద్రతా లోపాలను ఒక పెద్ద ప్రమాదం జరిగే వరకు పట్టించుకోని ధోరణి ఎక్కువగా ఉంటుంది. ఇవన్నీ సవరించాల్సి ఉంది. ఇలాంటి వీధుల్లో ఆధునిక అగ్నిమాపక వాహనాలు, రెస్క్యూ పరికరాలు సంఘటనా స్థలానికి చేరుకోవడానికి, పనిచేయడానికి అనువుగా ఉండడం లేదు. దీంతో ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు సకాలంలో వాహనాలు చేరుకున్నా..గల్లీల్లో వెళ్లలేక పోవడంతో అవి పెద్ద ప్రమాదాలుగా మారుతున్నాయి. మంటలను నియంత్రించ లేకపోతున్నారు. అక్రమ నిర్మాణాలతో పాటు ఆక్రమణలు కూడా పాతబస్తీలో ఎక్కువే. ప్రమాదాలు జరిగితే ప్రాణాలను కాపాడే అవకాశాలను తక్కువేనని గుల్జార్ హౌజ్ ప్రమాదం గుర్తు చేసింది. ఎందుకంటే అక్కడ ఇరుకైన భవనంలో ఈ ప్రమాదం జరిగింది. కేవలం పొగతో ఊపిరాడ్ సగం జనం చచ్చారు. ప్రజలు తమకున్న చిన్న ఇంటిపై మరో అంతస్తు నిర్మించుకుంటున్నారు. మనిషి దూరేంత సందులో మెట్లు కడుతున్నారు. ఇలా చేయడం వల్ల ప్రమాదాలను నిరోధించలేకపోతున్నారు. అనేక భవనాలు, ముఖ్యంగా పెద్ద నివాస, వాణిజ్య సముదాయాలు కూడా, సరైన అగ్నిమాపక అనుమతులు లేకుండా లేదా కాలం చెల్లిన భద్రతా వ్యవస్థలతో పనిచేస్తున్నాయి. అంతేకాకుండా, అగ్నిప్రమాదాల పట్ల ప్రజలకు అవగాహన లేకపోవడం కూడా ప్రమాదాల తీవ్రతను పెంచుతున్నాయి. వాణిజ్య, నివాస, పారిశ్రామిక, ప్రభుత్వ భవనాలకు తప్పనిసరిగా నిర్ణీత కాల వ్యవధిలో అగ్నిప్రమాదాలకు సంబంధించి ఆడిట్‌లు నిర్వహించాలి. భవనాల యజమానులు, ఆపరేటర్లు, నిర్వాహకులు తమ ప్రాంగణాలలో అగ్ని ప్రమాదాలపట్ల అప్రమత్తంగా ఉండేలా ప్రమాణాలను పాటించే బాధ్యతను చట్టపరంగా చేయగలగాలి. విద్యుత్ వ్యవస్థలు, అగ్నిమాపక పరికరాలు, అత్యవసర నిష్క్రమణ మార్గాలను క్రమం తప్పకుండా తనిఖీ నిర్వహణ చేయడం విధిగా మారాలి. ప్రమాదం జరిగినప్పుడు సురక్షితంగా ఎలా బయటపడాలి వంటి విషయాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి. ముఖ్యంగా పాతబస్తీలో జరిగిన ఈ ఘటనతో నగరంలో అనేక చోట్ల ఇలాంటి ఇరుకైన భవనాల కోసం అసవరమైతే డెమో నిర్వహించాలి. నిరంతరాయంగా ప్రజలను అప్రమత్తం చేసేలా అధికారులు తనిఖీలు నిర్వహించడం కూడా అవసరమే. ఇది ఒక్క పాతబస్తీకే పరిమితం కారాదు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో అగ్నిప్రమాదాలపై ప్రజల్లో అవగాహనను పెంచాలి.

# మరోమారు నోరు పారేసుకున్న పాక్ సైన్యం

### ఉగ్రవాదుల తరహాలో భారత్‌కు హెచ్చరికలు
### సింధూ నీటిని ఆపేస్తే..మీ ఊపిరి నిలిపేస్తామంటూ ప్రేలాపనలు
### పాక్ ఆర్మీ ప్రతినిధి లెఫ్టినెంట్ జనరల్ అహ్మద్ షరీఫ్ తాజా వ్యాఖ్యలు

**ఇస్లామాబాద్:** భారత్‌ను ఉగ్రవాదులు ఎలా రెచ్చగొట్టేలా మాట్లాడుతున్నారో.. అదే తరహాలో పాక్ మిలటరీ అధికారులు సైతం వ్యాఖ్యలు చేస్తున్నారు. ఉగ్రవాదుల భాషనే అక్కడి సైనికాధికారులు ఉపయోగిస్తున్నారు. తాజాగా పాకిస్థాన్ మిలటరీ ప్రతినిధి లెఫ్టినెంట్ జనరల్ అహ్మద్ షరీఫ్ చౌదరి అదే రీతిలో వ్యవహరించారు. భారత్‌పై ఆగ్రహాన్ని ఆయన తన మాటల్లో వ్యక్తపరిచారు. గురువారం పాకిస్థాన్‌లోని ఒక యూనివర్సిటీలో అహ్మద్ షరీఫ్ చౌదరి ప్రసంగిస్తూ.. మీరు మా నీటిని నిలిపి వేస్తే.. మేము మీ ఊపిరిని ఆపేస్తామంటూ భారత్‌కు వ్యతిరేకంగా కీలక వ్యాఖ్యలు చేశారు. అయితే ఈ వ్యాఖ్యలు దాదాపుగా లష్కరే తోయిబా చీఫ్ హాఫీజ్ సయీద్ చేసిన వ్యాఖ్యలను పోలి ఉన్నాయి. పాక్ మిలటరీ ప్రతినిధి చేసిన ఈ వ్యాఖ్యలు భారత్‌ను బెదిరించినట్లుగా ఉందనే ఓ చర్చ సైతం సాగుతోంది. పహల్గాం ఉగ్రదాడి అనంతరం పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా భారత్ తీసుకున్న అతిపెద్ద నిర్ణయాల్లో సింధూ జలాల ఒప్పందాన్ని నిలిపివేయడం ఒకటి. ఈ నిర్ణయం తీసుకున్న అనంతరం ఇదే రీతిలో దాదాపుగా ఇదే తరహాలో లష్కరే తోయిబా చీఫ్ స్పందించిన విషయం విదితమే. పహల్గాంలో ఉగ్రదాడి జరిగిన సరిగ్గా నెల రోజులకే పాకిస్థాన్ మిలటరీ ప్రతినిధి అహ్మద్ షరీఫ్ చౌదరి ఈ తరహా వ్యాఖ్యలు చేయడం గమనార్హం. మరోవైపు ఆయన చేసిన ఈ వ్యాఖ్యలకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. భారత్, పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో దాయాదితో చేసుకున్న సింధూ జలాల ఒప్పందం అమలును నిలిపివేయాలని న్యూఢిల్లీ నిర్ణయించుకున్న విషయం తెలిసిందే. దీనిపై పాక్ నేతలు స్పందిస్తూ పలుమార్లు భారత్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారు. తాజాగా పాకిస్థాన్ సైనిక ప్రతినిధి లెఫ్టినెంట్ జనరల్ అహ్మద్ షరీఫ్ చౌదరి మాట్లాడుతూ భారత్‌పై ప్రేలాపనలు పేలారు. పాక్‌లోని ఓ విశ్వవిద్యాలయంలో జరిగిన కార్యక్రమంలో అహ్మద్ షరీఫ్ ప్రసంగిస్తూ..'భారత్ మాకు వచ్చే నీటిని అడ్డుకుంటే అక్కడి ప్రజల ఊపిరి ఆపేస్తాం. సింధూ నదిలో జలాలకు బదులుగా వారి రక్తం పారుతుంది' అని అన్నారు. ఆయన వ్యాఖ్యలను అఫ్గాన్ మాజీ పార్లమెంట్ సభ్యురాలు మరియం సోలైమాంఖిల్ తీవ్రంగా ఖండించారు. దేశానికి చెందిన ఓ సైనికాధికారి ఇలా మాట్లాడటం సరైన చర్య కాదని అన్నారు. లష్కరే తయ్యిబా చీఫ్ హాఫీజ్ సయీద్ సింధూ నది గురించి మాట్లాడుతూ ఇలాంటి వ్యాఖ్యలే చేశారని అన్నారు. 'కశ్మీర్‌లో డ్యాం నిర్మించడం ద్వారా పాక్‌కు నీళ్లు ఆపేస్తామని మీరంటున్నారు. పాక్‌ను నాశనం చేయాలని, చైనా-పాకిస్థాన్ ఆర్థిక నడవా ప్రణాళికలను విఫలం చేయాలని కోరుకుంటున్నారు. కానీ మీరు నీళ్లు ఆపేస్తే.. నదుల్లో మళ్లీ రక్తం పారుతుంది' అని అతడు అన్నాడని గుర్తు చేశారు. పాక్ అధికారులు అక్కడి ఉగ్రవాదుల స్క్రిప్ట్‌ను చదువుతున్నట్లు ఉందని పేర్కొన్నారు.




1960ల్లో భారత్, పాక్ మధ్య సింధూ నదీ జలాల ఒప్పందం కుదిరిన సంగతి తెలిసిందే. ఉగ్రదాడి దృష్ట్యా దీని అమలును న్యూఢిల్లీ నిలిపివేసింది. ఇది దాయాదికి కంటిమీద కునుకులేకుండా చేస్తోంది. దీంతో పాక్ నేతలు భారత్‌పై తీవ్ర విమర్శలు చేస్తున్నారు. పాక్ మాజీ విదేశాంగ మంత్రి భిలావల్ భుట్టో , పాక్ రక్షణ మంత్రి సైతం ఇటీవల ఈ విషయంలో భారత్‌పై నోరు పారేసుకున్నారు. సింధూ నది తమదేనని, ఆ నాగరికతకు నిజమైన సంరక్షకులం తామేనంటూ భారత్‌పై అక్కసు వెళ్లగక్కారు. గతంలో లష్కరే తయ్యిబా ఉగ్రవాది సైతం ఇవే వ్యాఖ్యలు చేయడం గమనార్హం. ఏప్రిల్ 22వ తేదీ పహల్గాంలో పర్యాటకులే లక్ష్యంగా ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో 26 మంది మరణించారు. సీమాంతర ఉగ్రవాదాన్ని పెంచిపోషిస్తున్న పాకిస్తాన్.. ఈ ఘటన వెనుక ఉంద నేందుకు కీలక సాక్ష్యాధారాలను భారత్ సంపాదిం చింది. దీంతో ఆ మరునాడే సింధూ జలాల ఒప్పం దాన్ని నిలిపివేస్తున్నట్లు భారత్ ప్రకటించింది. అంతే కాదు.. నీరు, రక్తం ఒకేసారి ప్రవహించవంటూ భారత్‌కీలక వ్యాఖ్యలు చేసింది. భారత్ తీసుకున్న ఈ నిర్ణయంపై లష్కరే తోయిబా చీఫ్ హాఫీజ్ సయీద్ తన అక్కసును వెళ్లగక్కిన సంగతి తెలిసిందే. ఆ క్రమంలో అతను సైతం ఇవే వ్యాఖ్యలు చేశారు. కాగా, 2008లో ముంబై ఉగ్రదాడికి కీలక సూత్రధారిగా హాఫీజ్ వ్యవహరించడమే కాకుండా.. భారత్, అమెరికాలకు వ్యతిరేకంగా రెచ్చగొట్టే ప్రసంగాలు చేయడంలో సిద్ధహస్తుడన్న సంగతి అందరికీ తెలిసిందే.

# బంగ్లాదేశ్‌లో మరోమారు అనిశ్చితి

### సైన్యాధ్యక్షుడు వకారుజ్జమాన్‌తో విభేదలు తీవ్రం
### రాజీనామాకు సిద్దపడ్డ తాత్కాలిక అధ్యక్షుడు మహ్మద్ యూనస్

**కాకినాడ, (నినాదం):** బంగ్లాదేశ్మరోమారు సంక్షోభం అంచుకు చేరింది. అక్కడి తాత్కాలిక ప్రభుత్వం ఇంకెంతో కాలం మనజాలదని పరిస్థితులు రుజువు చేస్తున్నారు. దీనికితోడు సైన్యంతో పొసగక బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వాధినేత మహ్మమద్ యూనస్ తన పదవికి రాజీనామా చేస్తారనే చర్చ సాగుతోంది. దేశంలో తాజాగా రాజకీయ అస్థిర పరిస్థితులు నెలకున్నాయి. అలాంటి వేళ.. ఆయన ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. రాజకీయ పార్టీలు ఏకాభిప్రాయం రావడంతో విఫలమవ్వడం వల్లే ఆయన ఈ నిర్ణయానికి వచ్చి ఉండవచ్చని స్థానిక మీడియా తన కథనంలో వెల్లడించింది. ఈ అంశంపై నేషనల్ సిటిజన్ పార్టీ నాయకుడు నిద్ ఇస్లాం స్పందించారు. గురువారం ఉదయం నుంచి మహ్మమద్ యూనస్ రాజీనామా చేస్తారనే వార్తలు వినిపిస్తున్నాయన్నారు. ఈ నేపథ్యంలో ఆయనతో కలిసి మాట్లాడినట్లు చెప్పారు. రాజీనామా అంశంపై ఆలోచిస్తున్నట్లు ఆయన చెప్పారన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో కొనసాగలేనని ఆయన పేర్కొన్నట్లు తెలిపారు. గత రెండు రోజులుగా యూనస్ ప్రభుత్వం పలు సవాళ్లను ఎదుర్కొంటుందన్నారు. వాటిలో ఏకీకృత మిలటరీ దళాలు అంశం ఒకటి అని వివరించారు. గతేడాది దేశంలో విద్యార్థుల తిరుగుబాటులో ఇవి కీలక భూమిక పోషించాయని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అయితే దేశ భద్రత దృష్ట్యా కొనసాగాలని తాను కోరానని.. అందుకు ఆయన సానుకూలంగా స్పందించారన్నారు. మరోవైపు తాత్కాలిక ప్రభుత్వ అధినేత యూనస్, ఆర్మీ చీఫ్ జనరల్ వకారుజ్జమాన్ మధ్య విభేదాలు తారాస్థాయికి



చేరుకున్నాయి. షేక్ హసీనా ప్రభుత్వం కూలిపోయిన తర్వాత ఏర్పడిన తాత్కాలిక ప్రభుత్వంలో మొదట్లో వీరిద్దరు మిత్రులుగానే ఉన్నారు. కానీ ఎన్నికల నిర్వహణ, సైనిక జోక్యం, యూనస్ తీసుకుంటున్న వివాదాస్పద నిర్ణయాల కారణంగా ఇద్దరి మధ్య బాగా దూరం పెరిగినట్లు తెలుస్తోంది. గతేడాది ఆగస్టులో విద్యార్థి నిరసనల కారణంగా ప్రధాని పదవికి రాజీనామా చేసి షేక్ హసీనా దేశం విడిచి వెళ్లిపోయారు. అనంతరం జరిగిన చర్చల్లో రిజర్వేషన్లలో సంస్కరణలు చేపడతామని.. అలాగే త్వరలో ఎన్నికలు నిర్వహిస్తామన్న హామీ ఇవ్వడం ద్వారా మహ్మద్ యూనస్ తాత్కాలిక ప్రభుత్వానికి నేతృత్వం వహించారు. దీంతో యూనస్‌కు ఆర్మీ చీఫ్ జనరల్ వకారుజ్జమాన్ మద్దతు సైతం తెలిపారు. కానీ బాధ్యతలు చేపట్టిన తర్వాత యూనస్.. గతంలో ఇచ్చిన హామీలను పక్కన పెట్టడంతో వీరి మధ్య దూరం పెరిగినట్లు తెలుస్తోంది. అంతేకాకుండా ఇస్లామిస్ట్ నాయకులతోపాటు, బంగ్లాదేశ్ రైఫిల్స్ తిరుగుబాటుదారులను జైలు నుంచి విడుదల చేయడంలో యూనస్ కీలకంగా వ్యవహరించారు. ఈ అంశం ఆర్మీ చీఫ్‌ను తీవ్ర కలవరపాటుకు గురిచేసిందని తెలుస్తోంది. దీంతో యూనస్‌తో ఆయన అంటిముట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని సమాచారం. గతేడాది బంగ్లాదేశ్‌లో రిజర్వేషన్లు సంస్కరించాలంటూ దేశవ్యాప్తంగా విద్యార్థులు ఆందోళనకు పిలుపు నిచ్చారు. ఈ ఆందోళనకు ప్రజలు సైతం మద్దతు తెలిపారు. దీంతో దేశవ్యాప్తంగా ఆందోళనలు ప్రారంభమైనాయి. ఆ క్రమంలో అధికార పార్టీ వర్గాలకు, ఆందోళనకారుల మధ్య ఘర్షణలు చెలరేగాయి. ఈ ఘర్షణల్లో దాదాపు వంద మంది పౌరులతోపాటు పలువురు పోలీసులు సైతం మరణించారు. దీంతో దేశంలోని పలు ప్రాంతాల్లో కర్ఫ్యూ విధించారు. ఆ కొద్ది రోజులకే మళ్లీ ప్రధాని పదవికి షేక్ హసీనా రాజీనామా డిమాండ్ చేస్తూ.. ఆందోళనలు మొదలయ్యాయి. ఇవి ఉద్రిక్తంగా మారడంతో.. ప్రధాన మంత్రి పదవికి షేక్ హసీనా రాజీనామా చేశారు. అనంతరం సైనిక రక్షణతో ఆమె భారత్‌కు చేరుకున్నారు. నాటి నుంచి ఆమె భారతలోనే ఆశ్రయం పొందుతున్న సంగతి తెలిసిందే.

## నేనూ ఈడి
# బాధితుడినే
### శివసేన ఎంపి సంజయ్ రౌత్



**ముంబై, (నినాదం):** ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఈడి బాధితుల్లో తానూ ఉన్నానని శివసేన ఎంపి సంజయ్ రౌత్ అన్నారు. బిజెపి, ప్రధాని మోడీల ఆయుధమని రౌత్ వ్యాఖ్యానించారు. తన నివాసంపై కూడా ఈడి దాడులు నిర్వహించిందని, తాను ఈడి బాధితుడినని అన్నారు. తమిళనాడు ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే రాష్ట్ర మార్కెటింగ్ కార్పోరేషన్ (టిఎఎస్‌ఎంఎసి)పై మనీలాండరింగ్‌కు సంబం ధించి ఈడి దర్యాప్తును సుప్రీంకోర్టు తప్పుపట్టింది. కేంద్ర ఏజన్సీ అన్ని పరిధులను దాటుతోందని, సమాఖ్య నిర్మాణాన్ని ఉల్లంఘిస్తోం దని పేర్కొన్న సంగతి తెలిసిందే. ఈ తీర్పుపై శుక్రవారం సంజరురౌత్ మీడియాతో మాట్లాడారు. 'సుప్రీం పేర్కొన్నట్లు ఈడి అన్ని హద్దులను దాటు తోంది. నేను కూడా ఈడి బాధితుడినే. నాలాంటి వారు చాలామంది ఉన్నారు. ఈడి అనేది బిజెపి, ప్రధాని, అమిత్ షాల ఆయుధం. ఈడి ఉన్నంత కాలం మోడీ-షాలద్వయం, బిజెపి ఉంటాయి' అని అన్నారు. విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్‌ని రాహుల్ గాంధీ ప్రశ్నించడంపై కూడా సంజయ్ రౌత్ స్పందించారు. రాహుల్ గాంధీ అడిగిన ప్రశ్నలో తప్పు లేదని సంజయ్ రౌత్ పేర్కొన్నారు. రాహు ల్ మాత్రమే కాదు దేశంలోని 140 కోట్ల మంది ప్రజలు తెలుసుకోవాల్సి ఉందని అన్నారు.

## రామ లక్ష్మణులే నేటి అన్నదమ్ములకు ఆదర్శం కావాలి !

(24 మే "జాతీయ సోదరుల దినం" సందర్భంగా)

తోబుట్టువు అయిన సోదరుడు మనకు దేవుడిచ్చిన ఆత్మీయ నేస్తం, జీవితకాల రక్షణ గొడుగు, ఓ సలహాదారు, బేషరతుగా అవసర సహాయం చేసే ఆపుదు, ఆటపట్టించే పేగు బంధం. సోదరుడు ఉన్నాడనే భావన మనకు కొండంత ఆత్మవిశ్వాసం. మనకు ఒక అన్న లేదా తమ్ముడు ఉన్నాడంటే చిన్ననాటి నుంచి ఆటపాటలు, జోకులు వేయడం, ఒకే వస్తువు కోసం ఇద్దరు తగువులాడడం, తరుచుగా చిన్న చిన్న గొడవలకు దిగడంతో పాటు వెంటనే తిరిగి కలిసిపోవడం, ఆపదలో తానే ముందుండి ఎదుర్కొనే ఆపన్నహస్తం కూడా సోదరుడే. హద్దులు లేని ప్రేమకు చిరునామాగా నిలుస్తున్న సోదరుడి ప్రాధాన్యాన్ని గుర్తించిన అమెరికన్ డెవిడ్ రోడ్స్ ప్రారంభించిన "జాతీయ సోదరుల దినం" లేదా "నేషనల్ బ్రదర్స్ డే" పాటించుట 2005 నుంచి ఆనవాయితీగా మారింది.

భారత సంస్కృతిలో అపూర్వ సోహొదరులు:

భారతీయ సంస్కృతిలో భాగమైన రక్షా బంధన్ లేదా రాఖీ పండుగ సోదరసోదరీమణుల మధ్య ప్రేమకు గుర్తుగా నిలబడుతున్నది. సోదరికి జీవితకాల రక్షణ గొడుగుగా సోదరుడు నిలబడడం ఈ పర్వదిన ప్రత్యేకత. అపూర్వ సోదరులకు ఆదర్శంగా రామాలయంలోని రామ, లక్ష్మణ, భరత, శత్రుఘ్నులు నిలుస్తున్నారు. భారతంలో పాండవులు కూడా ప్రేమ కలిగిన సోదరులకు నిదర్శనంగా నిలుస్తున్నారు. రామాయణంలోని రావణ, విభీషణులు సోదరులే అయినప్పటికీ వారి మధ్య సంబంధాలు తీవ్రమైన విభేదాలు మనకు ఒక గుణపాఠంగా నిలుస్తున్నాయి. అదే విధంగా సోదరులు ఎలా ఉండకూడదో తెలియజేయడానికి వాలీ, సుగ్రీవులు కూడా నిలుస్తున్నారు. భారత సంస్కృతిలో ఉమ్మడి కుటుంబాలు అపూర్వ సోదరుల కోవెలలుగా నిలిచేవి. కాలక్రమంలో ఉమ్మడి కుటుంబాలు కుచించుకుపోయి న్యూక్లియర్ ఫ్యామిలీలు మొలుస్తున్న వేళ, ఒక్కరే సంతానం ఉంటున్న ఇళ్లల్లో కనీసం ఇద్దరు సోదరులు ఉండడం ఓ అరుదైన సందర్భంగా చెప్పుకోవాలి. నేటి డిజిటల్ యుగంలో ఆస్తి కోసం అన్నదమ్ములు గొడవలకు దిగడమే కాకుండా హత్యల వరకు వెళ్లడం దురదృష్టకరం.

జాతీయ సోదరుల దినం వేదికగా తమ తమ సోదరులతో కలిసి బాల్య తీపి గుర్తులను నెమరు వేసుకోవడం, అందరూ కలిసి రోజంతా ఉల్లాసంగా గడపడం, అన్నదమ్ముల అనుబంధాలను ఆస్వాదించుకోవడం, వయసును మరిచి చిన్నపిల్లలుగా మారి చిన్నపాటి ఆటలు ఆడడం లాంటివి నిర్వహించవచ్చు. కవలలు, అన్నలు, తమ్ముళ్లకు ఈ రోజు ఓ పర్వదినం కావాలి. తమ మధ్య విభేదాలను చెరిపేసుకొని ముందుకు సాగడానికి ఈ రోజు ఉపయోగపడాలి. అన్నదమ్ముల బంధం పరమ పవిత్రం కావాలి. సోదరుడు ఉన్నాడనే భావనే ఓ శక్తివంతమైన ఊతం కావాలి. సోదరుల మధ్య స్వల్ప విభేదాలు సమసిపోవాలి. అసలైన భావోద్వేగ ప్రేమలు పంచుకునే అన్నదమ్ములు సమాజానికి మార్గనిర్దేశకులుగా నిలవాలి.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

# కన్నడ సాహిత్య కలికితురాయి బాను ముస్తాక్

కర్ణాటక రాష్ట్రానికి చెందిన ప్రముఖ రచయిత్రి, పాత్రికేయురాలు, మహిళా హక్కుల కార్యకర్త, ప్రసిద్ధ న్యాయవాది బాను ముస్తాక్ 2025 సంవత్సరానికి గాను ప్రతిష్టాత్మకమైన అంతర్జాతీయ బుకర్ బహుమతిని సాధించి కన్నడ సాహిత్య చరిత్రలో సరికొత్త చరిత్రను సృష్టించడం నిజంగా హర్షణీయం. దక్షిణ భారతదేశ మహిళల సమస్యలు, పోరాటాలకు సంబంధించి బాను ముస్తాక్ రచించిన చిన్న కథలకి సంబంధించి 'హసీనా అండ్ అదర్ స్టోరీస్'ణ సంకలనానికి అనువాదకురాలు దీపా భస్తీ అనువదించిన 'హార్ట్ లాంప్'ణ అంతర్జాతీయ బుకర్ బహుమతిని సాధించి తద్వారా బుకర్ బహుమతుల్లోనే సరికొత్త చరిత్రను సృష్టించింది అని చెప్పవచ్చు. ఈ రకంగా ఒక చిన్న కథా సంకలనం ద్వారా ఈ అంతర్జాతీయ స్థాయి బుకర్ బహుమతిని సాధించిన తొలి కన్నడ కథల సంకలనంగా 'హార్ట్ లాంప్'ణ నిలవడం విశేష ప్రాధాన్యాన్ని సంతరించుకుంది.

బాను ముస్తాక్ కన్నడ భాషలో అంతర్జాతీయ బుకర్ బహుమతిని గెలుచుకున్న మొదటి కన్నడ రచయిత్రి గాను, రెండవ భారతీయ రచయిత్రి గాను నవ చరిత్రను సృష్టించారు అని సగర్వంగా చెప్పవచ్చు. దక్షిణాది భాషలో బుకర్ బహుమతి లభించడం ఇదే తొలిసారి కావడం మరియు భారతీయ సాహిత్యానికి రెండోసారి కావడం గమనార్హం. 2022 లో గీతాంజలి శ్రీ రాసిన హిందీ నవల 'రేత్ కి సమాధి' ఆంగ్లంలో 'టూంబ్ ఆఫ్ సాండ్'ణ గాను అనువదించబడి అంతర్జాతీయ బుకర్ బహుమతిని పొందడం గమనార్హం. ఆ రకంగా వారిరువురూ అంతర్జాతీయ స్థాయి బుకర్ బహుమతులు సాధించడం తద్వారా ఆయా భాషలకు సైతం విశిష్ట ప్రాధాన్యాన్ని సంతరించి పెట్టారు అని నిస్సందేహంగా చెప్పవచ్చు.

సాధారణంగా దీర్ఘ రచనలకు దక్కే ఈ అంతర్జాతీయ బుకర్ బహుమతిని కథల సంపుటికి తొలిసారిగా ఇవ్వడాన్ని సైతం ప్రత్యేకంగా గమనించవచ్చు. కర్ణాటక రాష్ట్రానికి చెందిన కన్నడ మూల భాష అనువాదకురాలు దీపా భస్తీ అనువాదం చేసినందుకు గాను అంతర్జాతీయ బుకర్ బహుమతిని గెలుచుకున్న 'తొలి భారతీయ అనువాదకురాల్ణు గాను సరికొత్త చరిత్రని సృష్టించడం నిజంగా గర్వకారణంగా నిలిచింది. 'నా అందమైన భాషకు ఇది ఎంత అందమైన విజయమ్ణ అని అనువాదకురాలు దీపా భస్తీ పేర్కొనడం గమనార్హం. గతంలో ఆమె చేసిన అనేక అనువాదాలకు గాను 'పెన్ ట్రాన్స్లేట్స్ అవార్డుల్ణు సైతం వరించడం నిజంగా గర్వించదగ్గ విషయంగా చెప్పవచ్చు.

బాను ముస్తాక్ సామాజిక న్యాయం కోసం ఉద్యమించారు. మొదటగా దళిత హక్కుల ఉద్యమ పరిచయంతో మొదలైన ఆమె పోరాట జీవితం అనేక పోరాటాలకు బాసటగా నిలవడం గమనార్హం. ముస్లిం సామాజిక వర్గానికి చెందిన బాలికలు, యువతుల దైనందిన జీవితాలను బాను ముస్తాక్ తనదైన కోణంలో పరిచయం చేశారు. 1990 నుంచి 2023 మధ్యకాలం వరకు మహిళా సమస్యల నేపథ్యంగా రాయబడిన ఈ 'హార్ట్ లాంప్ణ సంపుటి 12 చిన్న కథల సంపుటి. పితృస్వామిక వ్యవస్థలో బందీలుగా నలిగిపోతున్న మహిళల జీవితాలు, పునరుత్పత్తి హక్కులు, విశ్వాసం, కులం, అధికారం మరియు అణచివేత మొదలైన విషయాల గురించి ఈ 'హార్ట్ లాంప్ణ సంపుటిలో ప్రస్తావించబడ్డాయి. నిజ జీవిత సంఘర్షణలకు అద్దం పట్టే విధంగా ఆయా కథలను రచయిత్రి అక్షరీకరించడం అనన్య సామాన్యం. అసమాన సామాజిక వ్యవస్థలో మహిళల హక్కుల కోసం అంతిమంగా మహిళా అభ్యున్నతి కోసం రచయిత్రి పడిన తపనని ఈ 'హార్ట్ లాంప్ణ సంపుటి వెల్లడించింది అని చెప్పవచ్చు.



బాను ముస్తాక్ కథలు పితృస్వామ్యానికి వ్యతిరేకంగా మహిళలు పోరాడే పోరాటాన్ని ప్రతిబింబిస్తాయి. ఆమె పితృస్వామ్యాన్ని నిర్మొహమాటంగా ప్రశ్నించారు. 'ప కథ కూడా చిన్నది కాదు అనే నమ్మకం నుండి ఈ పుస్తకం రూపుదిద్దుకుంది. మానవ అనుభవాల వస్త్రంలో ప్రతి దారం మొత్తం బరువును కలిగి ఉంటుంది. ఒక వ్యక్తిగా కాదు, చాలా మంది ఇతరులతో కలిసి కోరస్లో లేవనెత్తిన గొంతుగా భావిస్తే అంతర్జాతీయ బుకర్ బహుమతిని భిన్నత్వానికి లభించిన విజయంగాను, గొప్ప గౌరవం గాను భావిస్తాన్ణు అని బాను ముస్తాక్ పేర్కొనడాన్ని ప్రత్యేకంగా గమనించవచ్చు.

బాను ముస్తాక్ 1970 దశకం నుండి రచనా జీవితాన్ని ప్రారంభించి ఆరు కథా సంపుటాలు, ఒక కవితా సంపుటి, ఒక నవల మరియు ఒక వ్యాస సంపుటి మొదలైనవి రచించారు. ఆమె రచనలు తమిళం, మలయాళం, పంజాబీ, ఉర్దూ మరియు ఆంగ్ల భాషలలోకి అనువాదం అయ్యాయి. 'నా కథలన్నీ మహిళల గురించే. సమాజం, రాజకీయాలు, మతం మహిళల నుంచి ప్రశ్నించటానికి అవకాశం లేని రీతిలో విధేయతను కోరటం, ఈ క్రమంలో అమానుషమైన క్రూరత్వానికి వారిని బలి చేయటం, దాదాపుగా బానిసలుగా చూడటం వంటి విషయాలన్నీ నా కథల్లో వస్తువులుగా ఉన్నాయి. నా జీవిత అనుభవాలు, రోజువారీ పత్రికల్లో మహిళలపై జరుగుతున్న అత్యాచారాలకు సంబంధించిన వార్తలే నాకు ప్రేరణ. తరచుగా మనల్ని విభజించడానికి ప్రయత్నించే ప్రపంచంలోని ఈ సంక్లిష్ట పరిస్థితులలో మనం ఒకరి మనస్సులలో ఒకరుగా జీవించగలిగే పవిత్ర ప్రదేశాలలో సాహిత్యం ఒకటిగా కొన్ని పేజీలు మాత్రమే మిగిలిపోయింది. నిస్సహాయత, బాధ, అణచివేతలే నాలో భావోద్వేగంతో ఉన్న రచయితను తట్టి లేపాయ్ణ అని బాను ముస్తాక్ పేర్కొనడాన్ని ప్రత్యేకంగా గమనించవచ్చు. కేంద్ర సాహిత్య అకాడమి అవార్డు, దాన చింతామణి అత్తిమబ్బే అవార్డుతో సహా పలు అవార్డులు ఆమెని వరించాయి. అంతిమంగా కన్నడ మూల రచన అనువాదమైన 'హార్ట్ లాంప్ణ కథా సంకలనానికి బుకర్ బహుమతి లభించడం తద్వారా బాను ముస్తాక్'కన్నడ సాహిత్య కలికితురాయ్ణిగా నిలిచారు అని సగర్వంగా చెప్పవచ్చు.



- జె.జె.సి.పి. బాబూరావు
రీసెర్చ్ స్కాలర్
సెల్: 94933 19690

# ఉగ్రవాదుల ఉత్పత్తి కేంద్రం పాకిస్థాన్

### అక్కడి ప్రభుత్వం, ఆర్మీ పెంచి పోషిస్తున్నాయి
### నెదర్లాండ్స్ పర్యటనలో విదేశాంగ మంత్రి జైశంకర్

**న్యూఢిల్లీ, (నినాదం):** దశాబ్దాలుగా ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్థాన్ ఘటన జరిగిన ప్రతిసారీ తమకేమీ తెలియదన్నట్లు నటిస్తున్నదని భారత విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి ఎస్.జైశంకర్ మండిపడ్డారు. తమ నేలపై ఉగ్రవాదం లేదంటూ పాకిస్థాన్ చేస్తున్న ప్రకటనలను ఆయన ఖండించారు. ఉగ్రవాదాన్ని పెంచి పోషించడంలో పాకిస్థాన్ ప్రభుత్వంతోపాటు ఆ దేశ సైన్యం కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. యూరప్‌తో ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేసుకోవడంలో భాగంగా నెదర్లాండ్స్‌లో మంత్రి జై శంకర్ పర్యటిస్తున్నారు. ఈనేపథ్యంలో స్థానికమీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మంత్రి జైశంకర్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఇంకా ఆయన ఏమన్నారంటే.. ఐక్యరాజ్య సమితి విడుదల చేసిన జాబితాలోని ఉగ్రవాదులంతా పాకిస్థాన్‌లోనే ఉన్నారన్నారు. వారంతా పెద్దపెద్ద నగరాల్లో నివసిస్తున్నారని చెప్పుకొచ్చారు. అక్కడి నుంచే వారు ఈ ఉగ్రవాద చర్యలకు పాల్పడుతున్నారన్నారు. వారి చిరునామాలే కాదు.. ఎవరెవరితో వారు సంబంధాలు నెరుపుతున్నారో కూడా పాక్ ప్రభుత్వానికి తెలుసని వెల్లడించారు. అంతేకాదు వారంతా పట్టపగలు పాకిస్థాన్‌లో బహిరంగంగా తిరుగుతున్నారంటూ మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారతదేశ వైఖరిని ఈసందర్భంగా ఆయన పునరుద్ఘాటించారు. ఈ విషయంలో భారత్ ఒక ఖచ్చితమైన ముగింపును మాత్రం కోరుకుంటుం దన్నారు. తమకు పాకిస్థాన్‌పై ఆగ్రహం లేదని.. కానీ ఉగ్రవాదంపై ఉందని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు. పాకిస్థాన్‌లో లెక్కలేనన్ని ఉగ్రవాద స్థావరాలు ఉన్నాయని ఈ సందర్భంగా తెలిపారు. అలాంటి పాకిస్థాన్.. తమ దేశానికి ఉగ్రవాదంతో ఎటువంటి సంబంధం లేదంటూ చెప్పడం మూర్ఖత్వమే అవుతుందన్నారు. ఇరు దేశాల మధ్య కాల్పులు విరమణ ఒప్పందం ప్రస్తుతం కొనసాగుతుందని చెప్పారు. పాకిస్థాన్ నుంచి ఉగ్రవాదం ఇదే రీతిగా కొనసాగితే.. ఆ తర్వాత భారత్ నుంచి ఎదురయ్యే పరిణామాలను ఆ దేశం తప్పక ఎదుర్కోవాల్సి ఉంటుందని కేంద్ర మంత్రి జై శంకర్ హెచ్చరించారు. అలాగే భారత్‌కు ఉగ్రవాదం, జమ్మూకాశ్మీర్ అంశాలు వేర్వేరని స్పష్టం చేశారు. ఉగ్రవాదం అనేది స్వతంత్రమైనది. అదే విధంగా పూర్తిగా ఆమోదయోగ్యం కాని అంతర్జాతీయ నేరమన్నారు. దీన్ని ఎట్టి పరిస్థితుల్లో క్షమించకూడదని ఆయన పేర్కొన్నారు. జమ్మూ కాశ్మీర్‌లోని పర్యాటక రంగాన్ని ఉగ్రవాదులు లక్ష్యంగా చేసుకున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు భారత్, పాకిస్థాన్‌ల మధ్య మధ్యవర్తిత్వానికి నెరపడానికి అమెరికా దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ముందుకు వచ్చినట్లు వస్తున్న వార్తల్లో నిజం లేదన్నారు. ట్రంప్ మధ్యవర్తిత్వాన్ని భారత్ తోసిపుచ్చిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. కాశ్మీర్ అంశంలో మూడో ప్రమేయాన్ని తాము అంగీకరించబోమని కూడా మంత్రి జై శంకర్ స్పష్టం చేశారు. పాకిస్థాన్‌తో ఉగ్రవాదం, పివోకెల పైనే తమ చర్చలు ఉంటాయని అన్నారు.





# అభివృద్ధికి సహకరించండి



పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజ్లీ యోజన కింద రూఫ్‌టాప్ సోలార్ సామర్థ్య కేటాయింపుల కోసం ఓ ప్రతిపాదనను సమర్పించారు. 2025 జనవరిలో ఏపీడిస్కంలు సమర్పించిన ప్రతిపాదనకు త్వరితగతిన ఆమోదం తెలపాలని కేంద్రాన్ని కోరారు. ఈ ప్రతిపాదన కింద 20 లక్షల ఎస్సీ, ఎస్టీ గృహాలకు ఉచిత రూఫ్‌టాప్ సోలార్ సిస్టమ్‌లు లభిస్తాయని. అలాగే బీసీ గృహాలకు కిలోవాట్‌కు రూ.10,000 చొప్పున 2 కిలోవాట్ల వరకు అమర్చుకునేలా సబ్సిడీ అందుబాటులో ఉంటుందని తెలిపారు. రాష్ట్ర క్లీన్ ఎనర్జీ పాలసీ 2024-29 లో భాగంగా అదనంగా 72.6 గిగావాట్ల పునరుత్పాదక ఇంధనాన్ని, ఇందులో 40 గిగావాట్ల సౌరశక్తిని లక్ష్యంగా పెట్టుకుందని.. ఇది సామాన్యులకు కూడా సౌరశక్తిని అందుబాటులోకి తీసుకు వస్తుందన్నారు. ప్రతిపాదిత యుటిలిటీ- నేతృత్వంలోని రూఫ్‌టాప్ మోడల్ ఏపీ విద్యుత్ కొనుగోలు వ్యయాలను తగ్గించడంతో పాటు, బలహీన వర్గాలకు సాధికారత కల్పిస్తుందని, ఉద్యోగ కల్పనను ప్రోత్సహిస్తుందన్నారు. కేంద్రం సహకరిస్తే ఆంధ్రప్రదేశ్ పునరుత్పాదక ఇంధన వినియోగంలో దేశానికి మున్ముందు మార్గనిర్దేశర చేయగలదని, ఒక బెంచ్‌మార్క్‌ను నెలకొల్పుతుందని సీఎం చంద్రబాబు నాయుడు ధీమా వ్యక్తం చేశారు. అనంతరం కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో సీఎం చంద్రబాబు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రక్షణ, ఏరోస్పేస్ రంగాలలో ఆంధ్రప్రదేశ్ దూరదృష్టిని కేంద్ర రక్షణ మంత్రికి సీఎం వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లోని కీలక ప్రాంతాల్లో పారిశ్రామిక వృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాలు, పరిశోధన సహకారం, వ్యూహాత్మక సంస్థాపనలతో కూడిన సమగ్ర ప్రణాళికను వివరించారు. ఈ ప్రతిపాదనలలో ఇంటిగ్రేటెడ్ డిఫెన్స్ యూనిట్ల అభివృద్ధి, కీలక తయారీ యూనిట్ల పునరుద్ధరణ, స్వదేశీ విమానయాన కార్యక్రమాలకు మద్దతు, టెస్టింగ్, శిక్షణా కేంద్రాల ఏర్పాటు, ప్రత్యేకంగా స్థానికంగా లభించే సామర్థ్యాలను ప్రోత్సహించడానికి తగ్గ రక్షణ కేంద్రాల సృష్టి ఉన్నాయన్నారు. పటిష్టమైన మౌలిక సదుపాయాలు, నైపుణ్యం కలిగిన శ్రామికశక్తి, క్రియాశీలక విధాన వాతావరణంతో ఆత్మనిర్భర్ భారత్‌ను రక్షణ ఉత్పత్తి, ఆవిష్కరణల ద్వారా ముందుకు తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషించడానికి ఆంధ్రప్రదేశ్ సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. హస్తిన పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్ర మంత్రులతో వరుసగా భేటీ అవుతున్నారు. కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ, భూ విజ్ఞాన శాఖల మంత్రి జితేంద్ర సింగ్‌తో సీఎం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అంతరిక్ష తయారీ, ఆవిష్కరణలకు కీలక కేంద్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దేందుకు కేంద్ర ప్రభుత్వ మద్దతు కోరుతూ ఒక సమగ్ర ప్రతిపాదనను సీఎం సమర్పించారు. ఈ ప్రతిపాదనలో రాష్ట్ర మద్దతుతో రెండు స్పేస్ సిటీల అభివృద్ధికి సంబంధించిన వివరాలున్నాయి. వీటిలో ఒకటి ఇస్రో షార్ అంతరిక్ష కేంద్రం సమీపంలో, మరొకటి లేపాక్షి వద్ద ఉంటాయి. ఉపగ్రహాల ఉత్పత్తి, ప్రయోగ వాహనాల అభివృద్ధి, పరిశ్రమల సహకారానికి ఇవి సమగ్ర కేంద్రాలుగా ఉపయోగపడనున్నాయి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి అంతరిక్ష సాంకేతికత సలహాదారుగా ఇస్రో మాజీ ఛైర్మన్ డా.ఎస్. సోమనాథ్ నియామకం గురించి కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి ప్రత్యేకంగా తెలియజేశారు. ఆయన మార్గదర్శకత్వంలో అంతర్జాతీయంగా పోటీపడే అంతరిక్ష ఎకోసిస్టంను నిర్మించడంలో రాష్ట్ర ప్రయత్నాలకు ఈ నియామకం దిశానిర్దేశర చేస్తుందని వివరించారు. వ్యూహాత్మక స్థానం, పారిశ్రామిక బలం, భవిష్యత్తుకు సిద్ధమైన మౌలిక సదుపాయాలతో, భారతదేశ అంతరిక్ష రంగాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు ఆంధ్రప్రదేశ్ పూర్తిగా కట్టుబడి ఉందన్నారు.కేంద్రం ఈ విప్లవాత్మక మార్పులను గుర్తించి, తగిన విధంగా భాగస్వామ్యం కల్పిస్తుందనే ఆశాభావాన్ని ముఖ్యమంత్రి వ్యక్తం చేశారు. అంతకుముందు కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌ను సీఎం కలిశారు. ఈ సమావేశంలో పోలవరం బనకచెర్ల అనుసంధాన ప్రాజెక్టు ప్రతిపాదనను సమర్పించారు. గోదావరి వరద నీటిని ఏపీలోని కరువు పీడిత ప్రాంతాలకు మళ్లించడమే ఈ ప్రతిపాదిత ప్రాజెక్టు లక్ష్యం. జల్ జీవన్, బ్లూ రివల్యూషన్, మేక్ ఇన్ ఇండియా వంటి జాతీయ మిషన్ల అభివృద్ధికి ఈ ప్రాజెక్టు దోహదం చేస్తుందని పేర్కొన్నారు. రాష్ట్ర విభజన తర్వాత దిగువ రాష్ట్రంగా మిగులు జలాలపై ఆంధ్రప్రదేశ్‌కు ఉన్న హక్కును కూడా ఈ సందర్భంగా సీఎం వెల్లడిరచారు. పోలవరం- బనకచెర్ల అనుసంధాన ప్రాజెక్టుకు సంబంధించిన వివరాల డీపీఆర్ త్వరలో సమర్పిస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. ప్రాజెక్టు పనులను త్వరగా ముందుకు తీసుకెళ్లడానికి తక్షణ అనుమతులు మంజూరు చేయాలని కేంద్రమంత్రిని సీఎం చంద్రబాబు అభ్యర్థించారు. శుక్రవారం ఉదయం కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషీతో సీఎం సమావేశమై... ఏపీలో గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులకు సహకారంపై చర్చించారు. పీఎం సూర్యఘర్ యోజన కింద 20 లక్షల ఎస్సీ, ఎస్టీ గృహాలకు సోలార్ రూఫ్ టాప్ కేటాయింపులు ఇవ్వాలని కేంద్రమంత్రిని కోరారు. కేంద్రం సహకరిస్తే పునరుద్పాదన ఇంధన వినియోగంలో ఏపీ.. భవిష్యత్‌లో దేశానికి మార్గనిర్దేశం చేయగలదని అన్నారు. ఆపై రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో భేటీ- అయిన సీఎం చంద్రబాబు.. ఏపీలో వ్యూహాత్మక రక్షణ, ఏరో స్పేస్ ప్రాజెక్టులపై చర్చించారు. సిఎం వెంట కేంద్రమంత్రులు రామ్మోహన్ నాయుడు, చందరశేఖర్, ఎంపి లావు కృష్ణదేవరాయలు తదితరులు ఉన్నారు.

స్వాధీనత ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) (సదరు చట్టము) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (సదరు రూల్స్)లోని రూల్ 3తో చదువబడు సదరు చట్టములోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ అస్సెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్ వారు తేది: 20.12.2024తో డిమాండ్ నోటీస్ జారీ చేసి, ఎల్ఏఎన్ LAN: SVIJA0002660 క్రింద మొత్తాన్ని తేది: 13.05.2024 నాటికి రూ. 30,63,471.17/- (రూపాయలు ముప్పై లక్షల అరవై మూడు వేల నాలుగు వందల డెబ్బై ఒకటి మరియు పైసలు పదిహేడు మాత్రమే) మరియు 14-05-2024 నుండి విడిపించుకొను/చెల్లింపు తేది వరకు దానిపై తదుపరి వడ్డీతో తిరిగి చెల్లించమని రుణగ్రహీత(లు), హామీదారు(లు) మరియు తనఖాదారు(లు) అయిన విజయలక్ష్మి కాటాబత్తుల మరియు ఉడత ఉదయ దుర్గా శివ గంగాధర వర ప్రసాద్ వారిని కోరడమైనది.
రుణగ్రహీత/హామీదారు(లు)/తనఖాదారు(లు) సదరు మొత్తాలను చెల్లించుటలో విఫలమైనందు. సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదువబడు సదరు చట్టములోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ "ఎక్కడ ఎలా ఉన్నదో అక్కడ అలానే & అక్కడ ఏమున్నదో అదే" ప్రాతిపదికన దిగువ తెలియజయబడిన స్థిరాస్తిని Arcil వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు దిగువ లాంఛనప్రాయముగా స్వాధీనము చేసుకున్నారు.

| రుణగ్రహీత & హామీదారుల పేరు | డిమాండ్ నోటీస్ | స్వాధీనత తేది |
| --- | --- | --- |
| రుణగ్రహీత విజయలక్ష్మి కాటాబత్తుల డి.నెం. 15/2/18, సాల్ట్ బజార్, వైష్ణవి జ్యూవెల్లరీ ఎదురుగా, తెనాలి, గుంటూరు జిల్లా, ఆంధ్ర ప్రదేశ్, పిన్: 522501 | 13.05.2024 నాటికి రూ. 30,63,471.17/- (రూపాయలు ముప్పై లక్షల అరవై మూడు వేల నాలుగు వందల డెబ్బై ఒకటి మరియు పైసలు పదిహేడు మాత్రమే) మరియు 14.05.2024 నుండి వర్తింపుతో పైన తెలిపిన మొత్తము పై అంగీకరించిన రేటు వంతున భవిష్య వడ్డీ మరియు అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, చార్జీలు వగైరా. నోటీస్ తేది: 20.12.2024 | 21.05.2025 లాంఛనప్రాయ స్వాధీనత |

ఆస్తి వివరణ: విజయలక్ష్మి కాటాబత్తులచే యజమానింపబడుతున్న ఆస్తి- 618 చదరపు అడుగుల ఫ్లాట్ ఉన్న మొత్తం యావదాస్తి. ఈ క్రింది విధంగా సరిహద్దు చేయబడింది: గుంటూరు జిల్లా, తెనాలి సబ్-రిజిస్ట్రీ, తెనాలి వద్ద ఉన్న తెనాలి టౌన్, మారీసుపేట, రవి వారి వీధి, వార్డు నెం.2, బ్లాక్ నెం.14, డి.నెం. 14-29-41, ఎన్‌టీఎస్ నెం. 445/3, "సాయి హోమ్ రెసిడెన్సీ" లోని 618 చ.అ.ల ప్లింత్ ఏరియాతో మొదటి అంతస్తులో ఫ్లాట్ నెం. 101తో పాటు మొత్తం 261.37 చదరపు గజాలు లేదా 218.53 చదరపు మీటర్ల విస్తీర్ణము గల స్థలములో 23-76 చ.గ.లు లేదా 19.86 చ.మీ.ల విస్తీర్ణము గల అవిభాజ్య మరియు అనిర్దేశిత వాటా. సైట్ ప్రకారం సరిహద్దులు: ఉత్తరం: మడు అమ్మయ్య సైట్. దక్షిణం: ఆస్తికి అనుకుని ఉన్న మున్సిపల్ రోడ్. తూర్పు: బుచ్చి రామయ్య ఆస్తికి అనుకుని ఉన్న ప్రహరీ గోడ, పశ్చిమం: వురా శ్రీ దేవి ఆస్తి. మొదటి అంతస్తులోని ఫ్లాట్ 101 ప్రకారం సరిహద్దులు: ఉత్తరం: ఈ ఆస్తికి మరియు ఫ్లాట్ నంబర్ 102 కి ఉమ్మడి గోడ, దక్షిణం: ఖాళీ ప్రదేశం.తూర్పు: కామన్ కారిడార్ స్టైయిర్‌కేస్ మరియు లిఫ్ట్, పశ్చిమం: ఖాళీ ప్రదేశం. ఇకమీదట స్థిరాస్తిగా రెఫర్ చేయబడును.

ప్రత్యేకించి రుణగ్రహీత/హామీదారు(లు)/తనఖాదారు(లు)ను మరియు సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరిండమేమనగా SARFAESI యాక్ట్, 2002లోని సెక్షన్ 13(13) క్రింద పైన తెలిపిన స్థిరాస్తిని Arcil వారు చట్టపరముగా స్వాధీనము చేసుకున్నారు, కావున రుణగ్రహీత/ హామీదారు(లు)/ తనఖాదారు(లు) లేదా ఏవరేని వ్యక్తి ఈ నోటీస్ స్వీకరణ తరువాత Arcil వారి ముందస్తు వ్రాతపూర్వక సమ్మతి లేకుండా స్థిరాస్తి అమ్మకం, లీజు లేదా అన్యాక్రాంతముతో కూడిన ఇతర లావాదేవీల రూపములో బదిలీ చేయరాదు మరియు స్థిరాస్తితో ఎటువంటి లావాదేవీలైననూ పైన తెలిపిన మొత్తము మరియు పైన తెలిపిన మొత్తము పై అంగీకరించిన రేటు వంతున భవిష్య వడ్డీ మరియు అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, ఛార్జీలు వగైరా కొరకు Arcil వారికి చార్జ్‌కు లోబడి ఉండును. పైన తెలిపిన స్థిరాస్తిని విడిపించుకొనుటకు లభించే సమయానికి సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవల్సిందిగా రుణగ్రహీత/ హామీదారు/ తనఖాదారులను కోరడమైనది.

ప్రదేశం: గుంటూరు
తేది: 24.05.2025

సం/- అధీకృత అధికారి
అస్సెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్
Arcil-Retail Loan Portfolio-087-A-TRUST యొక్క ట్రస్టీ

Arcil Premier ARC
అస్సెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్,
CIN- U65999MH2002PLC134884 వెబ్‌సైట్: www.arcil.co.in
నమోదిత కార్యాలయం: ది రూబీ, 10వ అంతస్తు, 29 సేనాపతి బాపట్ మార్గ్, దాదర్ (వెస్ట్), ముంబయి- 400028, టెలి: +91 2266581300.

# లిక్కర్ స్కామ్‌లో జగన్‌పై నిందలు

- లేనిపోని ఆరోపణలతో అబద్ధాలు
- ప్రభుత్వ తీరుపై మండిపడ్డ సాకే శైలజానాథ్



అమరావతి, (నినాదం న్యూస్): ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో వైఎస్ జగన్‌పై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మాజీ మంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత శైలజానాథ్ మండిపడ్డారు.. సీఎం చంద్రబాబు అధికార దుర్వినియోగం చేస్తున్నారని విమర్శించిన ఆయన.. జగన్ పై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు. మద్యం అక్రమాలపై ఆధారాలు చూపాలని వైఎస్ జగన్ సవాల్ చేశారు.. దీనిపై ఏమీ సమాధానం చెప్పలేక టీడీపీ నేతలు చేతులు ఎత్తేశారని సెటైర్లు వేశారు.. నిజంగా డేటా డిలిట్ చేస్తే దాని వెనుక మొత్తం డిపార్ట్‌మెంట్ ఉన్నట్లే కదా..? అని ప్రశ్నించారు. ఆధారాల్లేవని ఒకవైపు చెప్తూనే మరోవైపు బ్యాక్‌ఎండ్ లో ఉన్నాయని రాశారు. అంటే బ్యాక్‌ఎండ్‌లో మీకు కావాల్సినట్టు ఆధారాలు తయారు చేస్తున్నారనే అనుమానం కలుగుతోందన్నారు. మద్యం కేసులో సీఎం చంద్రబాబు, డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్, ఏపీ బీజేపీ చీఫ్ పురంధేశ్వరి ఒక్కొక్కరు ఒక్కో రీతిలో ఆరోపణలు చేశారని శైలజానాథ్ ఫైర్ అయ్యారు.. నిజంగా అక్రమాలు జరిగి ఉంటే బేవరేజ్ కార్పొరేషన్ అధికారులందరి మీదా ఎందుకు కేసులు పెట్టలేదని ప్రశ్నించారు. డిస్టలరీల మీద కూడా కేసులు పెట్టి ఎందుకు విచారణ చేయలేదు..? అని నిలదీశారు. ఆధారాలు లేకుండా కట్టుకథలు చెప్పటం మానాలని సూచించారు. ప్రజలకు ఇవ్వాల్సిన సంక్షేమ పథకాలను అందించాలని డిమాండ్ చేశారు. చంద్రబాబు జనాన్ని మోసం చేసినందునే వచ్చే నెల 4వ తేదీన వెన్నుపోటు- దినాన్ని నిర్వహిస్తున్నాం అని ప్రకటించారు. నిన్నటి ప్రెస్‌మీట్‌లో జగన్ వేసిన ప్రశ్నలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

# మునిగిపోతున్న నావ.. వైకాపా

- ఢిల్లీ కన్నా ఎపి లిక్కర్ స్కామ్ పెద్దతి
- మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శలు



భీమవరం, (నినాదం న్యూస్): వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మునిగిపోయే నావ.. వచ్చే ఎన్నికలలో ఆ పార్టీకి ఆరు సీట్లు- కూడా రావన్న భయం వైసీపీ నేతలకు పట్టుకుందని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు.. పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురంలో మీడియాతో మాట్లాడిన ఆయన.. ఢిల్లీ లిక్కర్ స్కాం కేసు కంటే ఏపీ లిక్కర్స్ స్కాం కేసు చాలా పెద్దదని ఆరోపించారు.. మభ్యపెట్టడం మాయ చేయడం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నైజమని దుయ్యబట్టారు.. రైతులు, వ్యవసాయం గురించి మాట్లాడే హక్కు వైసీపీకి లేదని మండిపడ్డారు. ఇరిగేషన్ వ్యవస్థ ను భ్రష్టు పట్టించిన చరిత్ర వైసీపీదే అన్నారు.. త్వరలో గోదావరి జిల్లాలో ఇరిగేషన్ వ్యవస్థను ఆధునికరిస్తామని వెల్లడించారు.. రాడార్ తో సర్వే చేసి డీపీఆర్ రిపోర్టులు సిద్ధం చేస్తున్నాం.. కూటమి ప్రభుత్వం రైతుల పక్ష పాత ప్రభుత్వం ధాన్యం కొని 48 గంటల్లో రైతులు ఖాతాల్లో సొమ్ము జమ చేస్తున్నాం అన్నారు.. నరసాపురం మండలం సరిపల్లి గ్రామంలో డ్రైన్ తవ్వక పనులకు శంకుస్థాపన చేసిన ఏపీ నీటి పారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు.. ఈ సందర్భంగా ప్రభుత్వ పథకాలను వెల్లడిస్తూ.. గత ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు..

# మేడ్చల్ జిల్లాలో కోవిడ్-19 పాజిటివ్ కేసు

- ధ్రువీకరించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఉమా గౌరీ

మేడ్చల్ మల్కాజిగిరి, మే23,(నినాదం న్యూస్): కూకట్ పల్లి వివేకానంద నగర్ లో నివాసం ఉంటున్న పల్మనాలజిస్ట్ (శ్వాసకోశ డాక్టర్) కావడం గుర్తించబడింది. కోవిడ్ నమోదైన విషయాన్ని. జిల్లా వైద్య అధికారులు ధృవీకరించారు. ఆ వ్యక్తి ఐదు రోజుల పాటు కోవిడ్ ఐసోలేషన్ నిబంధనలను పాటించారు. కాంటాక్ట్ ట్రేసింగ్ పూర్తయింది. ఇప్పటి వరకు వాళ్ల కుటుంబ సభ్యులు ఇతరులలో ఎటువంటి లక్షణాలు కనిపించలేదు. ప్రస్తుతం ఆయనకు ఎటువంటి లక్షణాలు లేవు, పూర్తిగా కోలుకున్నారు. ఆయనకు నియంత్రణ చర్యలను కొనసాగించమని సూచించబడింది. కుటుంబ సభ్యులు సన్నిహితులు వైద్య అధికారుల పర్యవేక్షణలో ఉన్నారు. ఎవరైనా జ్వరం లేదా కోవిడ్ లక్షణాలు కనిపించిన వెంటనే ఆరోగ్య శాఖకు తెలియజేయాలని సూచించారు. ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని, పరిస్థితి పూర్తిగా నియంత్రణలో ఉందని డాక్టర్ సీ. ఉమా గౌరి భరోసా ఇచ్చారు. వైద్యఆరోగ్య, శాఖ సిబ్బంది ఏ పరిస్థితినైనా సమర్థంగా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. కోవిడ్ లక్షణాలు కనిపించిన సందర్భంలో ప్రజలు తమకు సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (పి హెచ్ సి లు) పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (యూ పి హెచ్ సిలు), బస్తీ దవాఖానాలు లేదా పల్లె దవాఖానాలను సంప్రదించాలని సూచించారు.

# వైసీపీ పాపాలే రైతులకు శాపంగా మారాయి

- మంత్రి నిమ్మల సంచలన వ్యాఖ్యలు



అమరావతి, (నినాదం న్యూస్): వైసీపీ ఐదేళ్ల పాలనలో చేసిన పాపాలే నేడు రైతులకు శాపంగా మారాయని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. 'మన రైతు-మన రామానాయుడు' కార్యక్రమంలో భాగంగా పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు మండలం గోరింటాడ గ్రామంలో రూ.12 లక్షలతో గోరింటాడ మైనర్ డ్రైన్ తవ్వకం పనులను కూటమి నాయకులతో కలిసి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రికి రైతులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో స్వాగతం పలికారు. మంత్రి రామానాయుడు మాట్లాడుతూ.. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం రైతు పక్షపాతిగా పనిచేస్తుందని, రైతులకు అవసరమైన కాలువలపై పనులను పెద్ద ఎత్తున చేపడుతున్నామని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వంలో కాలవలను పట్టించుకోలేదని, రైతుల గురించి ఆలోచన చేయలేదని మంత్రి రామానాయుడు తెలిపారు. ఈ సందర్భంగా అక్కడే ఉన్న ఉపాధి హామీ కార్మికులను పలకరించారు. వారికి వడ దెబ్బ తగల నీయకుండా మజ్జిగ పంపిణీ చేపట్టాలని గ్రామంలోని కార్యకర్తలను నాయకులను మంత్రి నిమ్మల కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో యడ్ల దుర్గ కిషోర్, ఎండిఓ ఉమామహేశ్వరరావు, డిప్యూటీ ఎంపీడీవో టి మూర్తి బాబు,ఆర్ డబ్ల్యూ ఎస్ ఏ ఈ సురేష్ బాబు, శ్రీనివాస్ డ్రైనేజీ ఏ ఈ ,మోహన్ కృష్ణ, నాయకులు కోడి విజయభాస్కర్, పాముల రజని కుమార్, గ్రామ కార్యదర్శి సుంకర గాయత్రి, మండెల ఎం.వి స్వామి, మామిడి శెట్టి లలిత కుమారి, మండేల త్రిమూర్తులు, సొసైటీ కార్యదర్శి వి వెంకటేశ్వర బాబు,పార్సి రాజబాబు, మండేల రాజేశ్వరి, శిలం సత్యనారాయణ , శ్రీ రెడ్డి బాబులు, వినుకొండ వెంకటేష్, నున్న పోయిన ప్రసాద్, అందికోటి వీరభద్రం, నిక్కింటి ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.


# శ్రీశైలంలో తెలంగాణ మద్యం పట్టివేత



శ్రీశైలం, (నినాదం న్యూస్): నంద్యాల జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీశైలంలో ఈరోజు మధ్యాహ్నం శ్రీశైలం బంజారా కాలనీలో సీఐ ప్రసాద రావు ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో రాంజీ నాయక్ అనే వ్యక్తి ఇంట్లో తెలంగాణకు చెందిన 36 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ క్రమంలో ఇంట్లో మద్యం అమ్ముతూ పట్టుబడిన రాంజీ నాయక్ ను అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటన పై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించారు. శ్రీశైలం దేవాదాయ ధర్మాదాయ శాఖ నిబంధనలను అనుసరించి క్షేత్రంలో ఎటువంటి మత్తు పానీయాలు తీసుకురావడం, విక్రయించడం వంటి వాటిపై నిషేధమని తెలిసిన కొంతమంది ఆదాయం కోసం తీసుకు వచ్చి అమ్ముతున్నారని అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ ప్రసాదరావు తెలిపారు. ఆలయ క్షేత్రం పవిత్రతకు భంగం వాటిలితే చట్టరీత్యా వారిని శిక్షిస్తామని సీఐ ప్రసాదరావు హెచ్చరికలు జారీ చేశారు.

# విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో భారీ అగ్నిప్రమాదం

- వేకువ జాము కావడంతో తప్పిన ముప్పు



విశాఖపట్టణం, (నినాదం న్యూస్): ఉక్కునగరం విశాఖ స్టీల్ ప్లాంట్ లో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఎస్ఎంఎస్-2 లో ఒక్కసారిగా మంటలు ఎగిసిపడ్డాయి. వెంటనే అప్రమత్తమైన స్టీల్ ప్లాంట్ అగ్నిమాపక సిబ్బందిమంటలను అదుపులోకి తీసుకువచ్చారు. ఆస్తి నష్టంపై అధికారులు అంచనా వేస్తున్నారు. శుక్రవారం తెల్లవారుజామున ఈ ప్రమాదం జరిగింది. అయితే ప్రమాద సమయంలో కార్మికులు విధుల్లో లేకపోవడంతో పెను ముప్పు తప్పింది. అగ్నిప్రమాదం తెల్లవారుజామున జరగడంతో కార్మికులు విధులకు హాజరు కాలేదు. ప్రమాదానికి గల కారణాలు తెలియరాలేదు. ఈ ఘటనపై స్టీల్ ప్లాంట్ అధికారులు ఇంతవరకూ స్పందించలేదు. ఆస్తి నష్టం ఏ మేర జరిగిందనే విషయాలు తెలియరాలేదు. దీనిపై అధికారులు అంచనా వేస్తున్నారు. స్టీల్ ఎ÷-లాంట్ ఎస్ఎంఎస్-2లో ద్రవపు ఉక్కు ప్రమాదాలు జరుగుతుంటాయని కార్మికులు చెబుతున్నారు. అయితే ఈ ప్రమాదంలో కార్మికులకు ఎటువంటి ప్రమాదం జరగకపోవడంతో యాజమాన్యం ఊపిరి పీల్చుకుంది. ఒకవైపు కార్మికులు చేస్తున్న దీక్ష.. మరోవైపు ఈ ప్రమాదం జరగడం.. సమయానికి కార్మికులు విధులకు వెళ్లకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పిందని అంటున్నారు. కాగా, విశాఖ స్టీల్ ప్లాంట్ కార్మికులు సమ్మె చేపట్టారు. మంగళవారం నుంచి కాంట్రాక్ట్ కార్మికులు నిరవధిక సమ్మె చేస్తున్నారు. వారి సమ్మెకు సంఘీభావంగా స్టీల్ ప్లాంట్ ఉద్యోగులు సైతం ఒకరోజు సమ్మె చేపట్టారు. ఉద్యోగులకు నోటీసులు.. కార్మికుల తొలగింపునకు నిరసనగా విధులు బహిష్కరించాలని నిర్ణయించారు. తొలగించిన 2 వేల మంది కాంట్రాక్ట్ కార్మికులను తక్షణం విధుల్లోకి తీసుకోవాలని, రెగ్యులర్ ఉద్యోగులకు 8 నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలను తక్షణం చెల్లించాలని, స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని, స్టీల్ ప్లాంట్‌ను సెయిల్‌లో విలీనం చేస్తున్నట్లు- ప్రకటించాలన్న డిమాండ్లతో కార్మికులు సమ్మెకు దిగారు. మరోవైపు కార్మికులకు మద్దతుగా ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి నిరవధిక నిరాహార దీక్ష చేపట్టారు. స్టీల్ ప్లాంట్‌లో విధుల నుంచి తొలగించిన 2 వేల మంది కాంట్రాక్ట్ ఉద్యోగుల్ని వెంటనే విధుల్లోకి తీసుకోవడంతోపాటు- వారి డిమాండ్లను కూడా యాజమాన్యం పరిష్కరించాలని షర్మిల డిమాండ్ చేశారు. కార్మికుల సమ్మెకు మద్దతుగానే తాను నిరాహార దీక్షకు దిగినట్లు తెలిపారు. బుధవారం ఉదయం హైదరాబాద్ నుంచి విశాఖ చేరుకున్న షర్మిల.. స్టీల్ ప్లాంట్ వద్ద దీక్ష ప్రారంభించారు. తమ డిమాండ్లను నెరవేర్చాలని సమ్మె చేస్తున్న కార్మికులకు ఆమె మద్దతు తెలిపారు.

# ఒక్క రోజులో రికార్డు స్థాయిలో శ్రీవారి దర్శనం..

## కొనసాగుతోన్న భక్తుల రద్దీ..!



అమరావతి, (నినాదం న్యూస్): వేసవి రద్దీ నేపథ్యంలో తిరుమలలో గత వారం రోజులుగా భక్తుల తాకిడి పెరిగింది. సాధారణంగా గురువారం ఉదయం తిరుప్పావడ సేవ, సాయంత్రం పూలంగి సేవ ఉన్న కారణంగా భక్తులకు దర్శన సాధారణంగా రెండు మూడు గంటలు పైగా తగ్గుతుంది. అందుకనే గురువారం రోజున సాధారణంగా కేవలం 62 నుంచి 63 వేల మంది భక్తులు మాత్రమే శ్రీవారిని దర్శించుకునే వీలు ఉంటుంది. అయితే అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి నేతృత్వంలో తిరుమలలోని అన్ని విభాగాలను ఎప్పటికప్పుడు సమన్వయపరుస్తూ.. అదనంగా దాదాపు పదివేల మందికి పైగా భక్తులు స్వామివారిని దర్శించుకునే వీలుని కల్పించారు. శ్రీవారిని దర్శనం చేసుకున్నారు. దీంతో తొలిసారి గురువారం రోజున 72,579 మంది శ్రీవారిని దర్శించుకున్నారు. ఈ నేపథ్యంలో భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా విశేష కృషి చేసిన అన్ని విభాగాల సిబ్బందిని అదనపు ఈవో అభినందించారు. మరోవైపు భక్తులు దర్శనం కోసం వేచి ఉండే క్యూ లైన్లలో ఈవో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.

**దర్శన క్యూలైన్లలో ఆకస్మిక తనిఖీలు**

తిరుమలలో భక్తుల రద్దీ పెరగడంతో టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి శుక్రవారం వేకువజామున దర్శన క్యూలైన్లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. కృష్ణతేజ విశ్రాంతి భవనం వద్ద క్యూలైన్లలో శ్రీవారి సేవకులు పంపిణీ చేస్తున్న అన్న ప్రసాదాలు, పాలు, తాగునీటిపై ఆరా తీశారు. అంతేకాదు టీటీడీ కల్పిస్తున్న సౌకర్యాల గురించి భక్తుల నుంచి అభిప్రాయాలు తెలుసుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.

**ఎస్వీ అన్న ప్రసాదం ట్రస్టుకు రూ.17 లక్షలు విరాళం**

హైదరాబాద్ కు చెందిన పవర్ మెక్ ప్రాజెక్ట్స్ లిమిటెడ్ ఎండీ సత్య రోహిత్ ఎస్వీ అన్న ప్రసాదం ట్రస్టుకు శుక్రవారం రూ.17 లక్షలు విరాళంగా అందించారు. ఈ మేరకు శ్రీవారి ఆలయంలోని రంగనాయకుల మండపంలో టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరికి విరాళం డీడీని అందజేశారు. ఈ విరాళాన్ని భక్తులకు మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్న ప్రసాద భవనంలో ఒక పూట మధ్యాహ్నం భోజనం వడ్డించేందుకు ఉపయోగించాలని దాత కోరారు.

# ఆస్తుల పంపకంపై నాదెండ్లతో ఉత్తమ్ చర్చలు


- పౌరసరఫరాల భవనం తెలంగాణకు అప్పగింత
- వివాదాలు లేకుండా చర్చించుకోవాలని నిర్ణయం




విజయవాడ, మే 23 (నినాదం న్యూస్): నాదెండ్ల మనోహర్ ఆధ్వర్యంలోనే ఉమ్మడి ఏపీలో తెలంగాణ బిల్లు పాస్ అయిందని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. ఆ క్రెడిట్ అప్పటి స్పీకర్‌గా నాదెండ్లకు ఇవ్వాలన్నారు. ఏపీ మంత్రి నాదెండ్ల మనోహర్‌తో భేటీ అనంతరం మీడియాతో మాట్లాడిన ఆయన.. ఇరు రాష్ట్రాల విధానాలు, బెటర్ టెక్నాలజీ గురించి చర్చించినట్లు తెలిపారు. కాకినాడ పోర్ట్ నుంచి రైస్ ఎక్స్ పోర్ట్ చేస్తున్నామని.. ఇల్లీగల్ రైస్ కట్టడి గురించి మాట్లాడినట్లు చెప్పారు. ఆస్తుల బదలాయింపు గురించి మాట్లాడుకున్నట్లు వెల్లడించారు. రాష్ట్ర విభజనలో సివిల్ స్లపై సగం బిల్డింగ్ ఏపీకి వెళ్ళిందని.. రెసిడెంట్స్ ఫ్లాట్ 16 పంజాగుట్టలో ఉన్నాయి. తెలంగాణకే రాబోతున్నాయని స్పష్టం చేశారు. తెలంగాణ సివిల్ స్లపై ఆఫీస్ బిల్డింగ్ ఇరుగ్గా ఉందని.. బయట మీటింగ్ లు పెట్టాల్సి వస్తోందన్నారు. ఫుడ్ రిలేటెడ్ డిపార్ట్ మెంట్ లు ఇక్కడే ఉండాలని ఈ ఏపీ బిల్డింగ్ అడిగినట్లు తెలిపారు. జూన్ 1 నుంచి పూర్తి బిల్డింగ్ మనకు అప్పగిస్తున్నారని స్పష్టం చేశారు. సివిల్ స్లపై ఆస్తులపై చర్చలు జరిగాయని.. కార్పొరేషన్ కు ఉన్న ఆస్తుల బదిలీ మీద మాట్లాడుతున్నట్లు- వెల్లడించారు. అనంతరం ఏపీ మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడారు. ఇరు రాష్ట్రాల మధ్య సత్సంబంధాలు ఉండాలని... ఎవ్వరూ సమస్యలు ఎదుర్కోవద్దని.. ప్రజలకు మేలు చెయ్యాలని మా ఉద్దేశం. వీలైనంత త్వరగా మంచి వాతావరణంలో కలిసి ముందుకు వెళ్లాలని నిర్ణయం. 25 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న ఏపీ సివిల్ స్లపై భవన్ ను పూర్తిగా తెలంగాణకు అప్పగిస్తున్నట్లు వెల్లడించారు. తెలంగాణలో అమల్లో ఉన్న టెక్నాలజి మార్పులను మేము అందుకుంటాం. తెలంగాణలో కొన్ని అద్భుతమైన సంస్కరణలు చేశారు. కాకినాడ నుంచి పిలిప్పిన్ కు బియ్యం ఎగుమతి చేస్తున్నాం.. దానికి అవసరమైన అన్ని సౌకర్యాల మీద చర్చించాం. ఆస్తుల బదిలీ జరగాల్సిన అవసరం ఉంది. రైతాంగానికి మేలు జరిగేలా ఆహార భద్రతలో లోపాలు లేకుండా చెయ్యాలని ఉద్దేశ్యం. జూన్ 12 నుంచి పాఠశాలల్లో సన్న బియ్యం అందించనున్నాం. ఎక్స్ పోర్ట్ మీద కూడా చర్చించాం... వినియోగదారులకు మేలు రకమైన బియ్యం అందుబాటు ధరలో ఉండాలనేది మా ఉద్దేశ్యం అని మంత్రి వ్యాఖ్యానించారు.

# మళ్లీ జడలు విప్పుతున్న కరోనా

- ఉభయ తెలుగు రాష్ట్రాల్లో కేసుల నమోదు
- అప్రమత్తంగా ఉండాలని వైద్యుల హెచ్చరిక



విజయవాడ/హైదరాబాద్, మే 23 (నినాదం న్యూస్): యావత్ ప్రపంచాన్నీ వైరస్‌తో వణికించిన కరోనా మహమ్మారి మళ్లీ జడలు విప్పుతోన్న సూచనలు కనిపిస్తున్నాయి. దేశంలో గత నాలుగు రోజులుగా అక్కడక్కడా కరోనా మాట వినిపిస్తున్న సంగతి తెలిసిందే. తెలుగు రాష్ట్రాల్లో కరోనా పాజిటివ్ కేసులు నమోదు అవుతున్నాయి. అయితే, తాజాగా తెలంగాణలో కరోనా కేసు నమోదు నమోదైంది. హైదరాబాద్ కూకట్‌పల్లిలో ఒక డాక్టర్‌కు కరోనా పాజిటివ్ నిర్ధారణ అయింది. దీంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్య ఆరోగ్యశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఇకపోతే కడపలో కరోనా పాజిటివ్ కేసు నమోదు అయ్యింది. నంద్యాల జిల్లా చాగలమర్రికి చెందిన 75 ఏళ్ల మహిళ అనారోగ్యంతో రెండు రోజుల క్రితం కడప రిమ్స్‌లో చేరింది. వృద్ధురాలికి తీవ్ర జ్వరం ఉండటంతో అనుమానించిన వైద్యులు గత రాత్రి కరోనా పరీక్షలు చేశారు. ఈ నేపథ్యంలో ఆమెకు కరోనా సోకినట్లు- రిమ్స్ వైద్యులు తేల్చారు. వృద్ధురాలికి వైద్యులు చికిత్స అందజేస్తున్నారు. ఇక కడప జిల్లాలో మరోసారి మొదటిగా ఒక కరోనా కేసు వెలుగులోకి రావడంతో జిల్లా ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇక నిన్న విశాఖలో ఓ మహిళకు కరోనా పాజిటివ్‌గా తేలింది. దీంతో ఏపీలో ఇప్పటి వరకు రెండు కరోనా కేసులు నమోదు అయ్యాయి. విశాఖలో వివాహితకు కరోనా పాజిటివ్ అని తేలింది. మద్దెలపాలెంలోని పిఠాపురం కాలనీకి చెందిన 28 ఏళ్ల మహిళకు కోవిడ్ పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యింది. వివాహిత చలి జ్వరం, తీవ్రమైన దగ్గుతో ఓ ప్రైవేటు- ఆస్పత్రిలో చేరగా.. వైద్య పరీక్షల్లో కోవిడ్ 19గా నిర్ధారణ అయ్యింది. దీంతో ఆరోగ్య శాఖ అధికారులు కేజీహెచ్‌లో మరోసారి శాంపిల్‌ను పరీక్షించగా అది కూడా పాజిటివ్ గానే నిర్ధారణ అయ్యింది. ఆమె ఆరోగ్యం నిలకడగా ఉండగా వైద్యులు ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ చేయగా హోం ఐసోలేషన్‌లో ఉంచారు. ఆ వెంటనే ఆరోగ్య శాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. మద్దెలపాలెంలో ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నారు. వివాహిత కుటుంబ సభ్యులందరికీ కరోనా పరీక్షలు నిర్వహించేందుకు నమూనాలు సేకరించి కేజీహెచ్‌కు పంపించారు. వారందరూ కూడా హోం ఐసోలేషన్‌లో ఉండాలని వైద్యులు సూచించారు. కాగా.. ఇప్పటికే ఏపీ వైద్య ఆరోగ్య శాఖ కరోనాకు సంబంధించి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై స్పష్టమైన ఆదేశాలిచ్చింది. గ్రూప్‌గా ఉన్న చోట తిరగవద్దు అంటూ పలు ఆదేశాలను ఈనెల 21నే వైద్య ఆరోగ్య శాఖ ఇచ్చింది.ప్రజలు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో మాస్కులు కచ్చితంగా వాడాలని పేర్కొంది. అలాగే చలి జ్వరం , దగ్గు, అలసట, గొంతునొప్పి, రుచి-వాసన కోల్పోవడం, తలనొప్పి, కండరాల నొప్పులు, బాడీ పెయిన్స్, ముక్కు కారడం, ముక్కు దిబ్బడ, వికారం, వాంతులు, విరోచనాలు ఉంటే వెంటనే ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని సూచించారు. రైల్వేస్టేషన్లు , బస్టాండ్లు విమానాశ్రయాలు వంటి వాటిలో కోవిడ్ నిబంధనలు పాటించాలని ఏపీ ఆరోగ్య శాఖ ఆదేశాలు జారీ చేసింది.

## గిరిప్రసాద్ వర్ధంతి సభను జయప్రదం చేయండి



ఖమ్మం,మే 23(నినాదం): భారత కమ్యూనిస్టు పార్టీ అగ్ర నాయకుడు, సాయుధ తెలంగాణ పోరాట యోధుడు నల్లమల గిరిప్రసాద్ వర్ధంతి సభ ఈనెల 24న శనివారం సాయంత్రం నాలుగు గంటలకు ఖమ్మం రిక్కా బజార్ హైస్కూల్లో జరుగుతుందని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ నేడొక ప్రకటనలో తెలిపారు. 29వ వర్ధంతి సందర్భంగా జరుగుతున్న ఈ బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా సిపిఐ జాతీయ కార్యదర్శి డాః కె. నారాయణ, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు, సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మహ్మద్ మౌలానా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఐ కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా తదితరులు హాజరుకానున్నట్లు ఆయన తెలిపారు. పాత బస్టాండ్ సమీపంలో గల గిరిప్రసాద్ విగ్రహాన్ని ముస్తాబు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. అధిక సంఖ్యలో పాల్గొని సభను జయప్రదం చేయాలని సురేష్ కోరారు. ఇటీవల ఉండగా పాత బస్టాండ్ వద్ద గల గిరిప్రసాద్ కాంస్య విగ్రహ సుందరీకరణ పనులను సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు శింగు నర్సింహారావు, కార్పొరేటర్ బిజి క్లెమెంట్ తదితరులు పరిశీలించారు.

## పలు శుభకార్యాలలో పాల్గొన్న ఎమ్మెల్యే కోరం, మేకల మల్లిబాబు యాదవ్



ఖమ్మం మే 23(నినాదం): పెళ్లిళ్లకు శుభకార్యాలకు ముహూర్తాలు బాగా ఉండటం వలన రాజకీయ నాయకులకు కూడా తీరుబడి లేకుండా భాగమైన ఎండలను సైతం లెక్కచేయకుండా ఆహ్వానించిన వారి దగ్గరకు తప్పక వెళ్లవలసిన వస్తుంది. ఈ క్రమంలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, మాజీ జెడ్పీటీసీ డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పలు శుభకార్యాలలో పాల్గొని అక్షింతలు వేసి దీవించారు. ఈ క్రమంలో కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికి చెందిన మోదుగు ఆనందరావు- రమణ కుమారుడు ప్రేమ్ కుమార్ - జ్యోతి( చింతకాని మండలం అనంతసాగర్ గ్రామానికి చెందిన సూరే పల్లి నరసింహారావు లక్ష్మి గార్ల పుత్రిక)ల వివాహ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. తదనంతరం కొత్త లింగాల ధనలక్ష్మి ఫంక్షన్ హాల్ లో జరిగిన ఆజ్మీరా బాన్ సింగ్ మల్లీశ్వరి ల కుమార్తెల సాహితీ దీక్షిత ల కు చెవులు కుట్టించు వేడుక కార్యక్రమంలో పాల్గొన్నారు. తదనంతరం ఖమ్మం 7వడివిజన్ కార్పొరేటర్ దొంగల సత్యనారాయణ – నాగమణిల మనుమడు వేదాన్ష్ ( వెంకయ్య)కు జరిగిన అన్నప్రాసన వేడుకలో పాల్గొని, ఖమ్మం నగరం ఏడో డివిజన్ కు చెందిన చింతల ఉపేందర్ ఉమా ల పుత్రికలకు నూతన వస్త్రాలంకరణ కార్యక్రమంలో పాల్గొని ఆశీర్వదించారు. మరియు ఖమ్మం నగరానికి చెందిన పసుమర్తి రామచంద్రయ్య గారి సతీమణి కోటిరత్నం దశదిన కార్యక్రమాలలో పాల్గొని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. తదనంతరం పిఏసిఎస్ కొండాయిగూడెం గ్రామంలో జరిగిన అధికారిక కార్యక్రమాలకు హాజరై పి ఎ సి ఎస్ అధ్యక్షులు డిసిసిబి మెంబర్ పుచ్చకాయల వీరభద్రం మరియు కొండాయిగూడెం పిఏసిఎస్ అధ్యక్షులు ధనియాకుల హనుమంతరావు తో కలిసి హాజరయ్యారు.ఇంకా పలు శు భ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏఘాని మహేందర్,షేక్ ఫతే మహమ్మద్, గింజల నర్సిరెడ్డి బానోతు నరసింహ నాయక్, భూక్య నాగేంద్రబాబు, శీలం పుల్లయ్య పొదిలి,భూపతి మోదుగు రాము, వల్లపు నాగేశ్వరరావు, చిలకల నాగేశ్వరరావు, ధరావత్ లాలు దాసరి గురేష్, దారావత్ సురేష్ గుండ్ల వెంకన్న గుండ్ల చిరంజీవి, మంద రవి, కోటేశ్వరరావు, మోదుగు రమేష్, నీరుడు నరేష్, జక్కంపూడి ఉపేందర్, చల్ల మల్లయ్య, పాటి బండ్ల ప్రసాదు సత్తి వెంకన్న బండారు ప్రభాకర్, బానోతు నాగరాజు, బానోతులాల్ భానోత్ చంద ,మరియు తదితర బంధుమిత్రులు పాల్గొన్నారు.

## న్యూ లిటిల్ ఫ్లవర్ సీనియర్ సెకండరీ స్కూల్ ని సందర్శించిన వీరచక్ర అవార్డు గ్రహీత



వైరా, మే 23 (నినాదం న్యూస్): వైరాలోని న్యూ లిటిల్ ఫ్లవర్ సీనియర్ సెకండరీ స్కూల్ నందు మే 21 నుండి 30 వరకు ఎన్ సి సి శిక్షణ శిబిరం నిర్వహించబడుతున్న విషయం అందరికీ విదితమే. ఎన్ సి సి కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ ఎస్.కే భద్ర మరియు ఎ.ఓ. కల్నల్ నవీన్ యాదవ్ ఆధ్వర్యంలో ఈ ఎన్ సి సి విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం జరుగుతోంది. అందులో భాగంగా శుక్రవారం న వీరచక్ర అవార్డు గ్రహీత వి.ఆర్.సి. గ్రూప్ కమాండర్ కల్నల్ సచిన్ అన్నారావు నెంబాల్ కర్ క్యాంప్ ను సందర్శించి పర్యవేక్షించారు. శిక్షణలో భాగంగా ఫిజికల్ ట్రైనింగ్, మార్షింగ్, ఆయుధ విజ్ఞానం, నైతిక విద్యా సెషన్లు, నాయకత్వ గుణాలపై వర్క్ షాప్, కమ్యూనికేషన్ స్కిల్స్ వంటి అంశాలు విద్యార్థులకు మరియు నేటి యువతకు ఎంతో అవసరం కనుక వీటినే నేర్పించేందుకు ఈ శిక్షణా శిబిరం ఏంతో ఉపయోగపడుతుంది అని అన్నారు. అంతేకాకుండా ప్రతిరోజూ రెండుగంటలు బుద్ధి వికాస కార్యక్రమాలు జరుగుతాయని అందులో దేశరక్షణ విధానాలు భారత చరిత్ర ఎన్ సి సి స్థాపన లక్ష్యాలు, సంఘజీవతత్వం మరియు స్వచ్ఛ భారత్ వంటి ప్రభుత్వ కార్యక్రమాలపై అవగాహనా పెంపొందించడం జరుగుతుంది అని వివరించి విద్యార్థులలో స్ఫూర్తిని నింపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ డా.పి. భూమేష్ రావు గారు మరియు డైరెక్టర్ కుర్రా సుమన్ మరియు ఎం సి సి కమాండింగ్ ఆఫీసర్. ఎస్.కె భద్ర , ఏ ఓ నవీన్ యాదవ్, ఏ ఎన్ ఓ థర్డ్ ఆఫీసర్ సి హెచ్. అపురూపాదేవి పాల్గొన్నారు.

## మైనర్ల చేతికి మొబైల్స్, బైకులు ఇవ్వొద్దు

- నెంబర్ ప్లేట్లు లేకుండా వాహనాలను నడపొద్దు
- ఎస్సై రామారావు



వైరా, మే 23 (నినాదం న్యూస్): తల్లిదండ్రులు మైనర్ పిల్లలకు ద్విచక్ర వాహనాలు మొబైల్స్ ఇవ్వద్దని వైరా ఎస్సై పి రామారావు అన్నారు, ఈ సందర్భంగా పి రామారావు మాట్లాడుతూ వాహనాలను తోలేటప్పుడు ఆ వాహనాలకు నెంబర్ ప్లేట్స్ లేకుండా తోలవద్దని నెంబర్ ప్లేట్స్ లేకుండా రోడ్లపై వాహనాలు కనిపిస్తే కేసులు నమోదు చేస్తాం, ద్విచక్ర వాహనాలతో పెద్దపెద్ద సై లెన్ సర్ సౌండ్ చేస్తూ నడపవద్దని అలా నడిపే వాహనాలు సీజ్ చేయడం జరుగుతుందని తెలిపారు, ముఖ్యంగా తల్లిదండ్రులు పిల్లల పట్ల ప్రత్యేక దృష్టి పెట్టాలి మైనార్టీ తీరని పిల్లలకు ద్విచక్ర వాహనాలను ఇవ్వవద్దని, అదేవిధంగా పిల్లలకు సెల్ ఫోన్లు ఇచ్చి వారి భవిష్యత్తును పాడుచేయొద్దని సూచించారు. ముఖ్యంగా యువత మద్యం మత్తులో వాహనాలు నడపద్దని ఆయన సూచించారు.

## 25న గ్రామపాలన అధికారులకు పరీక్ష

- ఏర్పాట్లపై సమీక్షించిన కలెక్టర్ గౌతమ్



మేడ్చల్ మల్కాజిగిరి, మే23,(నినాదం న్యూస్): గ్రామ పాలన అధికారి పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం నేడొక ప్రకటనలో తెలిపారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కూకట్ పల్లిలో గల మహిళా డిగ్రీ కాలేజీలో ఈనెల 25 న గ్రామ పాలన అధికారి పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని 52 మంది అర్హులైన ఆప్షన్ ఇచ్చిన విఆర్ఓలు ఈ పరీక్షకు హాజరవుతున్నట్లు, పరీక్ష ఉదయం 10:30 నుండి 1:30 వరకు జరుగుతుందని కలెక్టరు వివరించారు. పరీక్ష కేంద్రంలోనికి ఉదయం 9.30 గంటల నుండి 10.00 గంటల వరకు మాత్రమే అనుమతిస్తారని ఇట్టి విషయాన్ని అభ్యర్థులు గమనించి, అరగంట ముందే పరీక్షా కేంద్రానికి చెరుకోవాలని ఆయన పేర్కొన్నారు అభ్యర్థులకు ఏవైనా సందేహాలు ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 733 720 990 ఫోన్ నెంబర్ లో సంప్రదించగలరని కలెక్టర్ సూచించారు.

## నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడం మనందరి బాధ్యత





- ప్రజలను ఒప్పించి అభివృద్ధి పనులను పూర్తి చేయాలి
- అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల

ఖమ్మం, మే23(నినాదం): అభివృద్ధిలో ముందంజలో ఉన్న ఖమ్మం నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడం మనందరి బాధ్యతని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం మంత్రి, మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 2వ డివిజన్ లోని పాండురంగాపురంలో పర్యటించి కోటి రూపాయలతో నిర్మించనున్న స్టార్మ్ వాటర్ డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ పాండురంగాపురం ఖమ్మం నగరానికి దూరంగా ఉండేదని, నేడు కాలక్రమేణా అభివృద్ధి చెంది నగరంలో కలిసిపోయిందని అన్నారు. రెండు, మూడవ డివిజన్ లో అవసరమైన అభివృద్ధి పనులు ప్రణాళిక ప్రకారం చేపట్టాలని అన్నారు. ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం నిరుపేదలను గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాసం వంటి పథకాలను అమలు చేయాలని అన్నారు. రోడ్డు వెడల్పు, డ్రెయిన్ నిర్మాణం వంటి అభివృద్ధి పనులు ప్రజలను ఒప్పించి చేయని పక్షంలో నగరవాసులు వరదల సమయంలో మరొకసారి ఇబ్బందులకు గురవుతారని మంత్రి తెలిపారు. 50 సంవత్సరాల కాలం ఖమ్మం నగరం అభివృద్ధిని అంచనా వేస్తూ అవసరమైన త్రాగునీరు, రోడ్లు, ఇతర మౌళిక వసతులు కల్పన చేయాలని అన్నారు. వర్షాకాలం రానున్న నేపథ్యంలో మురికి కాల్వలను శుభ్రం చేయాలని అన్నారు. పాండురంగాపురం ప్రాంతాన్ని శుభ్రంగా ఉంచుతూ, మొక్కలు పెంచుకుంటే మనకు ఆహ్లాదకరమైన వాతావరణంతో పాటు మంచి ఆరోగ్యం లభిస్తుందని అన్నారు. ప్రజలను ఒప్పించి అభివృద్ధి పనులు పూర్తి చేయాలని, స్థానిక కార్పొరేటర్, ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ ఆటంకాలను అధిగమించాలని అన్నారు. డ్రెయిన్ నిర్మాణ పనులకు వెంటనే పెగ్ మార్కింగ్ చేయాలని అన్నారు ప్రభుత్వ భూములు ఆక్రమణ గురి కాకుండా చూడాలని అన్నారు. నగరంలో మంజూరు చేసిన అభివృద్ధి పనులు గ్రౌండింగ్ కావాలని, ప్రభుత్వం విడుదల చేసే నిధులను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని, త్రాగునీటి సరఫరా కోసం మరో 220 కోట్లను ప్రభుత్వం మంజూరు చేస్తుందని అన్నారు. ఖమ్మం నగరానికి చుట్టు పక్కల జాతీయ రహదారులు వచ్చాయని, రైల్వే కనెక్టివిటీ ఉందని, మంచి వైద్య సదుపాయాలు, విద్యా సంస్థలు ఏర్పడ్డాయని, వైద్య కళాశాల, స్టేడియం నిర్మాణం జరుగుతున్నాయని అన్నారు. నగరం అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో ప్రశాంతంగా, పరిశుభ్రంగా ఉంచే బాధ్యత అందరిపై ఉందని అన్నారు. మతాలు, కులాల మధ్య గొడవలు పెట్టి పబ్బం గడుపుకోవాలి అనుకునే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని మంత్రి తెలిపారు. ప్రజలంతా సోదరుల్లా కలిసి ఉంటేనే ఆనందంగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు, ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం ఆర్డిఓ నరసింహారావు, కార్పొరేటర్ లు మలీదు వెంకటేశ్వర్లు, కమర్తపు మురళి, సైదులు, దుద్దుకురి వెంకటేశ్వర్లు, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## యుద్ధప్రాతిపదికన పాలేరు సాగర్ యూటీ పనులు

- ఎట్టి పరిస్థితుల్లోనూ జూలై 10లోగా నీటిని విడుదల చేయాల్సిందే
- పనులను ఆకస్మికంగా తనిఖీచేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



ఖమ్మం, మే23(నినాదం): ఖమ్మం జిల్లాలో సుమారు నాలుగు లక్షల ఎకరాలకు సాగునీటిని అందించే పాలేరులోని నాగార్జున సాగర్ ఎడమ ప్రధాన కాలువ అండర్ టన్నెల్ ( యూటీ) నిర్మాణ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. ఎట్టిపరిస్థితుల్లోనూ వచ్చే జూలై 10వ తేదీనాటికి పూర్తిచేసి వానాకాలం సీజన్‌కు రైతాంగానికి నీటిని విడుదల చేయాలని ఆదేశించారు. శుక్రవారం మంత్రి, కూసుమంచి మండలం జుజ్జులరావుపేటలో జరుగుతున్న పాలేరు సాగర్ కాలువ పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గత ఏడాది కురిసిన భారీ వర్షాలకు సెప్టెంబర్‌లో పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి మండలం జుజ్జులరావు పేట సమీపంలో పాలేరు రిజర్వాయర్ దగ్గర ప్రధాన కాలువపై అండర్ టన్నెల్ (యూటీ) కొట్టుకపోయిందన్నారు. రైతులకు ఇబ్బంది కలగకూడదన్న ఆలోచనతో అప్పట్లో తాత్కాలిక ఏర్పాట్లు చేసి సాగునీటిని అందించడం జరిగిందని తెలిపారు. శాశ్వత ప్రాతిపదికన రూ. 14.20 కోట్లతో ఈ యూటీ కాలువ మరమ్మతులను ప్రారంభించడం జరిగిందని, ఖమ్మం జిల్లాలో వ్యవసాయ రంగానికి జీవనాధారమైన ఈ కాలువ మరమ్మతులను పూర్తిచేసి సాగునీరు అందిస్తామని అన్నారు. దీనివలన ఖమ్మం జిల్లాలో సుమారు నాలుగు లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుండగా, ఒక్క పాలేరు నియోజకవర్గంలో 1.33 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందని మంత్రి తెలిపారు. వానాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని అత్యంత ప్రాధాన్యతా క్రమంలో అవసరమైతే రోజుకు రెండు షిఫ్ట్‌ల క్రమంలో పనిచేసి గడువులోగా నిర్మాణ పనులను పూర్తి చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. మంత్రి తనిఖీల సందర్భంగా ఇరిగేషన్ ఎస్‌ఇ ఎం. వెంకటేశ్వర్లు, డిఇ రమేష్ రెడ్డి, అధికారులు, తదితరులు వున్నారు.

## రాజ్యాంగ పరిరక్షణ సదస్సుకు అధిక సంఖ్యలో పాల్గొనాలి

- మాల మహానాడు జిల్లా కార్యదర్శి ప్రభాకర్



ఆళ్లపల్లి మే 23 నినాదం న్యూస్ : మే 25 ఆదివారం పుణ్యక్షేత్రం భద్రాచలంలో కేకే ఫంక్షన్ హాల్లో జరిగే రాజ్యాంగ పరిరక్షణ సమావేశానికి ముఖ్య అతిథులు, వక్తలుగా తెలంగాణ రాష్ట్ర, జాతీయ మాల మహానాడు వ్యవస్థాపకులు, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ పాల్గొననున్నట్లు, మాల మహానాడు భద్రాద్రి జిల్లా కార్యదర్శి పరమ ప్రభాకర్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్, భద్రాద్రి జిల్లా మాల మహానాడు అధ్యక్షులు తోటమల్ల రమణమూర్తి, జిల్లా వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఏడెల్లి గణపతి, జిల్లా ఉపాధ్యక్షులు పల్లంటి రమేష్, మహిళా అధ్యక్షురాలు బోడ దివ్య, కార్యదర్శి మద్దేటి జయల సూచనల మేరకు భద్రాచలం కేకే ఫంక్షన్ (ఏసి) హాల్లోని జరిగే రాజ్యాంగ పరిరక్షణ సదస్సుకు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అదే క్రమంలో దేశవ్యాప్తంగా రాజ్యాంగం, క్రైస్తవులు, ముస్లింల వర్గాలపై జరుగుతున్న అఘాయిత్యాలు అసమానతల పట్ల అవగాహన పెంచుకునేందుకు ఎమ్మెల్సీ, డాక్టర్ దయాకర్ ఆధ్వర్యంలో ఆర్టికల్ 14,15, 17,19,25,26 చట్టాలపై ప్రత్యేక అవగాహన కల్పించనున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో ఉమ్మడి గుండాల, ఆళ్లపల్లి మండలాల్లోని హరిజన గిరిజన వెనుకబడిన మైనార్టీ వర్గాల ప్రజలందరూ రాజ్యాంగ పరిరక్షణ సదస్సుకు హాజరై విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

## మరకత శ్రీ లక్ష్మీ గణపతికి విశేషపూజలు



అల్వాల్, మే 23 (నినాదం న్యూస్) : కానాజిగూడ డైరీ ఫార్మ్ రోడ్లో వెలిసినమరకత శ్రీలక్ష్మీ గణపతి దేవాలయం కానాజిగూడ లో శుభ శుక్రవారం శ్రీవారి కి సువర్ణ పుష్పార్చన గావించిన ఆలయ వ్యవస్థాపకులు కార్య నిర్వాహకులు డాక్టర్ మోత్కూర్ సత్యనారాయణ శాస్త్రి ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో అరుదైన అత్యంత విశిష్టమైన మరకతములో మలిచిన మరకత శ్రీ లక్ష్మీ గణపతి స్వామి నీ దర్శించుకున్నచో విద్య ,ఉద్యోగ వ్యవసాయ వ్యాపారాల లో పురోగతి ఆర్థిక, రుణ సమస్యల తో బాధపడేవారు, నవగ్రహ ,నాగ, నరదృష్టి ,వాస్తు దోషాల నివారణ జరుగుతుందని పేర్కొన్నారు. ఆలయ అభివృద్ధి పరచడంలో భక్తుల సహకారాలు అందజేయాలని కోరారు.

## టీజీ డీఈఈసెట్ సందర్భంగా బీఎన్ఎస్ఎస్ 163 అమలు



నిజామాబాద్ ప్రతినిధి, మే 23 (నినాదం న్యూస్) : డివిజన్ వ్యాప్తంగా టీజీ డీఈఈసెట్ - 2025 ఎంట్రన్స్ పరీక్ష సందర్భంగా పరీక్ష కేంద్రాల వద్ద అండర్ సెక్షన్ 163 బీఎన్ఎస్ఎస్ అమలు చేస్తున్నామని సీపీ సాయి చైతన్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం జరిగే ఈ ఎంట్రన్స్ పరీక్షకు ఉదయం 7:00 గంటల నుంచి సాయంత్రం 6:00 గంటల వరకు పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా ఆదేశాలు జారీ చేసినట్లు పేర్కొన్నారు. ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు పరీక్ష కేంద్రాల వద్ద గుమికూడరాదని,నిషేదిత వస్తువులతో పరీక్ష కేంద్రాల వద్ద తిరుగవద్దని, అన్ని పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలోని అన్ని జిరాక్స్ సెంటర్ లను మూసివేసి ఉంచాలని ఆదేశించారు.

## కత్తితో దాడి చేసిన వ్యక్తి రిమాండ్



నిజామాబాద్ ప్రతినిధి, మే 23 (నినాదం న్యూస్) : బోధన్ రోడ్డు లోని మై ఫీల్ హోటల్ వద్ద చాకుతో దాడి చేసిన వ్యక్తిని రిమాండ్ కు తరలించినట్లు వన్ టౌన్ ఎస్ఎచ్ఓ బి.రఘుపతి తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం.. గత సంవత్సరం వినాయక నిమజ్జనం రోజున ఆర్య నగర్ లో జరిగిన గొడవను మనసులో పెట్టుకొని ఈనె 20న రాత్రి నిజామాబాద్ పట్టణ కేంద్రంలోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో మై ఫీల్ హోటల్ వద్ద నగరంలోని వినాయక్ నగర్ కు చెందిన దోమల సాయికుమార్ పై కత్తి తో దాడి చేసి గాయపర్చిన కేసులో వినాయక్ నగర్ కు చెందిన కన్నిగిడే సాయికుమార్ ని అరెస్టు చేసి గౌరవనీయ న్యాయస్థానం ముందు హాజరు పరిచి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు.

## విజయ్ కిసాన్ మున్నూరుకాపు సంఘం మాజీ అధ్యక్షులు శివచరణ్ మృతి

- నివాళులర్పించిన ప్రభుత్వ సలహాదారు పోచారం



నిజామాబాద్ ప్రతినిధి, మే 23 (నినాదం న్యూస్) : రిటైర్డ్ ఆర్టీవో, విజయ్ కిసాన్ మున్నూరు కాపు సంఘం మాజీ అధ్యక్షులు శివచరణ్ గురువారం అనారోగ్యంతో మృతి చెందాడు. నగరంలోని గాజుల్ పేటలోని శివచరణ్ ఇంటి వద్ద ఆయన మృతదేహానికి శుక్రవారం ప్రభుత్వ సలహాదారు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు. శివచరణ్ కుటుంబ సభ్యులను ఓదార్చారు. మంచి మిత్రుణ్ణి కోల్పోయానని చిన్ననాటి జ్ఞాపకాలను ఎమ్మెల్యే పోచారం గుర్తు చేసుకున్నారు.

## గ్రామపాలన అధికారుల రాత పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు

- అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్



నిజామాబాద్ ప్రతినిధి, మే 23 (నినాదం న్యూస్) : గ్రామ పాలన అధికారుల నియామకం కోసం ఈ నెల 25న (ఆదివారం) జరిగే రాత పరీక్ష నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ సంబంధిత అధికారులకు సూచించారు. రాత పరీక్ష నిర్వహణ ఏర్పాట్లపై శుక్రవారం ఆయన తన ఛాంబర్లో అధికారులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. గ్రామ పాలన అధికారుల రాత పరీక్ష కోసం చేపట్టిన చర్యల గురించి ఆయా శాఖల వారీగా అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా ప్రశాంత వాతావరణంలో సజావుగా రాత పరీక్ష జరిగేలా చూడాలన్నారు. జిల్లాలో 330 మంది అభ్యర్థులు గ్రామ పాలన అధికారుల నియామక రాత పరీక్షకు హాజరు కానున్నారని, వీరికి నిజామాబాద్ నగరంలోని గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 1:30 గంట వరకు పరీక్ష కొనసాగుతుందని సూచించారు. అభ్యర్థులు నిర్ణీత సమయానికి గంట ముందే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని హితవు పలికారు. పరీక్ష ప్రారంభం అయిన మీదట ఆలస్యంగా వచ్చే వారిని లోనికి అనుమతించరని స్పష్టం చేశారు. కాపీయింగ్ కు ఆస్కారం లేకుండా పర్యవేక్షణ జరపాలని, నియమ నిబంధనలు తు.చ తప్పకుండా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రంలోని అన్ని గదులలో అభ్యర్థులకు తగిన సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో ఆర్డీఓ రాజేంద్ర కుమార్, జిల్లా రవాణా అధికారి ఉమా మహేశ్వరరావు, ఏసీపీలు రాజా వెంకట్ రెడ్డి, వెంకటేశ్వర్, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, తహసిల్దార్ బాలరాజు, హెచ్ సెక్షన్ సూపరింటెండెంట్ పవన్ తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు గంటలు ట్రాఫిక్ జామ్

- మణుగూరు నుండి వరంగల్ వైపు వెళ్లే వాహనదారుల ఇబ్బందులు
- వందలాదిగా నిలిచిపోయిన ఇసుకలారీలు, అంబులెన్స్‌లు
- యుద్ధ ప్రాతిపదికపై పోలీసులు ట్రాఫిక్ క్లియరెన్స్





మణుగూరు, మే 23 (నినాదం న్యూస్): పినపాక నియోజకవర్గం లో హద్దుఅదుపులేని ఇసుక క్వారీలు, వందల సంఖ్యలో లారీలు రోడ్లపై నిలిపివేతతో నాలుగు గంటలు ట్రాఫిక్ జామ్ కావడంతో ప్రయాణికులు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మణుగూరు నుండి ఏటుకూరి నాగారం మీదుగా వరంగల్ వెళ్లే ప్రయాణికులు వాహనాలు నాలుగు గంటలు ట్రాఫిక్ లో ఇరుక్కుని తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ సంఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం మణుగూరు మండలం లో శుక్రవారం చోటుచేసుకుంది. మణుగూరు మండల పరిధిలో విజయనగరం, రామంజ్యారం, సాంబయ్య గూడెం, చిక్కుడు గుంట తదితర గ్రామాల్లో సుమారు 8 కిలోమీటర్లు నాలుగు గంటల సేపు ట్రాఫిక్ జామ్ అయింది. ఈ రహదారిపై వందలాది వాహనాలు ప్రయాణిస్తూ ఉంటాయి. దీంతో ప్రయాణికులు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సందట్లో సడే మీ అన్నట్టుగా ఈ ట్రాఫిక్ లో ఎమర్జెన్సీ పరిస్థితులలో వెళ్లే అంబులెన్సులు కూడా ఇరుక్కునిపోయాయి. దీంతో ప్రాణాపాయం స్థితిలో ఉన్న రోగులు కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అంబులెన్స్ కూడా రహదారి ఇచ్చే పరిస్థితులు లారీ డ్రైవర్ కి కనిపించలేదు. ఈ పినపాక నియోజకవర్గం లో అనుమతి లేని ఇసుక కోరీలలో గుత్తేదారుల నిత్యం ఆగడాలు మితిమీరి పాకాన పడుతున్నాయి. వాళ్లకి ప్రభుత్వము ఎక్కడ అనుమతులు ఇచ్చిందో ఈ అధికారులకే తెలియాలి, గోదావరి నిండా పెద్దపెద్ద జెసిబి లు ప్రోక్లీన్లతో సహా నదీ మధ్యలోనే ఇసుక తోడుకొని వెళ్ళిపోతున్నారు. ప్రభుత్వ నిబంధనను గోదావరి నదిలోని తొక్కిపడేశారు. వాళ్లని అదుపు చేసే అధికారులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఎవరూ లేరంటే ఇట్టే అర్థమవుతుంది. ఇష్టానుసారంగా ఇసుక లారీలు ప్రయాణిస్తూ ప్రధాన రహదారిపై అనేక వాహనాలు ప్రమాదాల కు గురై ఎంతోమంది ప్రాణాలు పోతున్న, ఆ లారీ డ్రైవర్లు వేగం మాత్రం తగ్గటం లేదు. ఇదేమని ప్రశ్నించే వారిపై కూడా లారీలు దూసుకుని వెళ్లిపోవడం స్థానిక ప్రజల్లో ఆందోళన కల్పిస్తున్నారు. నిత్యం మణుగూరు సింగరేణి కాలరీస్ నుంచి వందలాది బొగ్గు టిప్పర్లు చిక్కుడు గుంట వద్దన్న భద్రాద్రి పవర్ ప్లాంట్ కి నిత్యం బొగ్గు సరఫరా చేస్తూ ఉంటారు. దీనికి తోడు వందలాది ఇసుక లారీలు ప్రైవేటు వాహనాలు అసలు రహదారి ఎక్కడుందో ప్రయాణికుడికి కనుచూపుమేరలో కనిపించదు. ఎంత హద్దు అదుపు లేని వ్యవహారము ఇట్టే అర్థం మై పోతుంది. అనుమతులు లేని కోరిల్లో నిబంధనలకు వ్యతిరేకంగా ప్రభుత్వ ఆదాయానికి వందల కోట్ల రూపాయలు గండి కొడుతూ హైదరాబాదు, వరంగల్ ప్రాంతాలకు తరలిస్తున్నారు. అయినా స్థానిక అధికారులు ఎవరూ వీళ్ళ గురించి పట్టించుకోరు. జిల్లా అధికారులు సైతం నోరు మెదపడం లేదు అంటే ఇసుక గుత్తేదారులు కురాజకీయ నాయకులు అండదండలతో ఈ ప్రాంతంలో రెచ్చిపోవడం ప్రజా ఆగ్రహానికి గురిచేస్తుంది. స్థానిక ప్రజలు అడ్డుకుంటే గుత్తేదారులు దౌర్జన్యానికి దిగుతున్నారు. పోలీస్ స్టేషన్ కి వెళితే బాధితుల తరపున మాట్లాడే వాడే ఉండరు. పోలీసు రెవెన్యూ మైనింగ్ అధికారులు వారిని అదుపు చేయలేకపోవడం ప్రజల్లో తీవ్ర చర్చని అంశానికి దారి తీస్తుంది. గోదావరి నదిలో ప్రవహిస్తున్న నదీ ప్రవాహానికి అడ్డుకట్ట వేసి తద్వారా ఇసుక లారీలను నది మధ్య ప్రాంతంలోకి తీసుకొని వెళ్లి పెద్దపెద్ద యంత్రాలతో ఇసుకనే లోడ్ చేస్తూ నిబంధనలకు విరుద్ధంగా వందల లారీలు తిరగటం చట్టాన్ని అతిక్రమించటమేనని జిల్లా అధికారులకు తెలియదని ప్రజలు విమర్శిస్తున్నారు.

మణుగూరు నుండి ఏడూలా బయ్యారం వరకు అనగా 12 కిలోమీటర్ల ట్రాఫిక్ జామ్ అవడం ఈ ప్రాంతంలో పెద్ద రికార్డు సృష్టించింది. గుత్తేదారుల మధ్య గొడవలు పంపకాల్లో తేడాలు అమాయక గిరిజనులు ట్రాప్ లో పడటం. వారికి వచ్చిన పర్మిట్లని వీళ్లు వాడుకోవడం ఈ ప్రాంతం మొత్తం అలజడితో నిండిపోయింది. ఇదేమని గుట్టేదాలను ప్రశ్నించే వాడు లేకపోవడం ప్రశించిన వారిపై దౌర్జన్యాలకు దిగుతూ.రాష్ట్ర ప్రభుత్వమే రాష్ట్ర మంత్రులే మా పక్షాన ఉన్నారు ఎవరు ఏం చేయలేరని నిర్లక్ష్యంగా సమాధానం ఇవ్వడం ఈ ప్రాంతంలో పెద్ద చర్చని అంశంగా మారిపోయింది. ఈ ప్రాంతంలో ఇసుక లారీలను అదుపు చేస్తూ ప్రజలు ప్రాణాలను కాపాడాలని స్థానిక ప్రజానికం ముక్తకంఠంతో రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తుంది.

# ఎరువుల విక్రయాలు ఈ పాస్ మెషిన్ల ద్వారానే జరపాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**వరంగల్ బ్యూరో (నినాదం న్యూస్):** ఎరువుల విక్రయాలను ఈపాస్ మెషిన్ల ద్వారానే చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పేర్కొన్నారు. వరంగల్ శివనగర్ లోని సాయి కన్వెన్షన్ లో శుక్రవారం వరంగల్ జిల్లాలోని రిటైల్ ఎరువుల వ్యాపారులకు కొత్త 1 ఈపాస్ మెషిన్ల కంపెనీ కార్యక్రమంలో కలెక్టర్ డాక్టర్ సత్య శారద ముఖ్య అతిథిగా పాల్గొని డీలర్లకు ఈపాస్ మెషిన్ ను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డీలర్లు అందరూ తప్పనిసరిగా ఎరువుల విక్రయాలను ఈపాస్ మెషిన్ ద్వారా మాత్రమే చేపట్టాలని అన్నారు. ప్రస్తుతం ఉన్న ఈ పాస్ మిషన్ల స్థానం లో కొత్త 1 ఈపాస్ మెషిన్లను పంపిణీ చేయడానికి కేంద్ర ప్రభుత్వం ఎరువుల శాఖ వారు రాష్ట్ర ప్రభుత్వం, వ్యవసాయ శాఖ ఆదేశాల మేరకు ఈరోజు 171 ఈ పాస్ మెషిన్లను కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ కంపెనీ వారు డీలర్లకు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది తెలిపారు. రైతులకు ఎరువుల పంపిణీ పారదర్శకంగా సాగేందుకు, ప్రభుత్వ నిబంధనల మేరకు ఆధునిక సాంకేతికత వినియోగం లక్ష్యంగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు అధికారులు తెలిపారు. "ఈ-పాస్ మెషిన్లతో ఎరువుల పంపిణీ మరింత సమర్థవంతంగా సాగుతుందని. రైతులకు అవసరమైన ఎరువులు సకాలంలో, సరైన రేట్లకు అందుబాటులోకి వస్తాయని అన్నారు. డీలర్లు నిబంధనల ప్రకారం మెషిన్లను ఉపయోగించి సరఫరా జరపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, వ్యవసాయ సహాయ సంచాలకులు కే దామోదర్ రెడ్డి , జి నర్సింగం, వ్యవసాయ అధికారి రవీందర్ , టెక్నికల్ ఏవో కృష్ణారెడ్డి , కోరమండల్ ఇంటర్నేషనల్ కంపెనీ జోనల్ మేనేజర్ సుజన్ కుమార్ , సుమన్ రెడ్డి , కోరమండల్ కంపెనీ సిబ్బంది మరియు వరంగల్ జిల్లాలోని ఎరువుల రిటైల్ డీలర్లు పాల్గొన్నారు.

## చెన్నారావుపేట సొసైటీ చైర్మన్ మృతి




**నర్సంపేట, మే 23(నినాదం):** నర్సంపేట నియోజకవర్గం లోని చెన్నారావుపేట సొసైటీ చైర్మన్ ముద్దసాని సత్యనారాయణ రెడ్డి శుక్రవారం అనారోగ్యం తో స్వర్గస్తులయ్యారు. చెన్నారావు పేట మండలానికి చెందిన సత్య నారాయణ రెడ్డి గుండె పోటుతో హనుమకొండ లోని ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మరణించడం పలువురిని కలచి వేసింది.

## జిల్లా వైద్యాధికారి కోటాచలం సస్పెండ్



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి మే23 (నినాదం న్యూస్) :** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కోటాచలం ను బాధ్యతల నుంచి తొలగిస్తూ శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఇటీవల ఇండియన్ మెడికల్ కౌన్సిల్ బృందం పలు ఆస్పత్రులను తనిఖీ చేసి సీజ్ చేసిన విషయం తెలిసిందే. విధుల పట్ల నిర్లక్ష్యం వహించడం మెడికల్ మాఫియాకు సహకరించారన్న ఆరోపణలు విమర్శలు వస్తుండడంతో సస్పెన్షన్ కు గురైనట్లు తెలుస్తుంది. ఆయన స్థానంలో ఎల్బీనగర్ డిఐఎంహెచ్ వో డాక్టర్ చంద్రశేఖర్ ను జిల్లాకు ఇన్చార్జిగా నియమించినట్లు వైజాగ్ ఆరోగ్య శాఖ డైరెక్టర్ తెలిపారు.

## నూతన దంపతులను ఆశీర్వదించిన దండు రమేష్



**మల్లూర్ మే 23 (నినాదం న్యూస్):** మల్లూర్ మండలంలోని మల్లారం గ్రామంలో నేరేడుగొమ్ము రాజేశ్వర్ రావు కుమారుని వివాహ మహోత్సవానికి విచ్చేసిన కాంగ్రెస్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు దండు రమేష్ హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తమతో చదువుకున్న స్నేహితుడు నేరేడు గొమ్ము రాజేశ్వర్ రావు కుమారుని వివాహం లో స్నేహితులు అందరూ కలిసి వధూవరులను ఆశీర్వదించారు.

## శబాష్ పోలీస్



**మహదేవపూర్ మే 23 (నినాదం న్యూస్):** విధి నిర్వహణలో కఠినంగా వ్యవహరించే పోలీసుల్లో మానవత్వం ఉంటుందని నిరూపించారు ఈ పోలీసులు. ప్రజల రక్షణ కోసమే కాదు అవసరమైతే ప్రజలకు సేవ చేస్తామనే సందేశం ఇస్తున్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవ్‌పూర్ మండలం కాళేశ్వరంలో జరుగుతున్న సరస్వతీ పుష్కరాల సందర్భంగా విధులు నిర్వహిస్తున్న డిస్ట్రిక్ గార్డ్ పోలీసులు ఓ వృద్దురాలికి ఇలా సాయం చేసి పుష్కర ఘాట్ మెట్లపైకి తీసుకెళ్లారు. నడవలేని స్థితిలో ఉన్న వృద్దురాలిని ఇద్దరు పోలీసులు ఇలా ఎత్తుకుని తీసుకెళ్తుండగా నినాదం కెమెరా క్లిక్ మనిపించగా అక్కడే ఉన్న భక్తులు శబాష్ పోలీస్ అంటూ కితాబిచ్చారు.

## పత్రికా విలేకరిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**మహాదేవపూర్ మే 23, ( నినాదం న్యూస్ ):** జయశంకర్ భూపాల పల్లి జిల్లా మహాదేవపూర్ మండలం రాపల్లి కోట గ్రామానికి చెందిన పత్రిక విలేఖరి కాట్రేవుల లచ్చయ్య యాదవ్ ను శుక్రవారం మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పరామర్శించారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయనను పరామర్శించి అన్ని విధాల అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు లింగంపల్లి శ్రీనివాసరావు, తో పాటు పలువురు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

**- ఎంఏఓ సుప్రజ్యోతి**

**మహాదేవపూర్, మే23 (నినాదం న్యూస్):** రైతులకు నకిలీ విత్త నాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల వ్యవసాయ అధికారి సుప్రజ్యోతి తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఫర్టిలైజర్ యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నకిలీ విత్తనాలు అమ్మిన, ఎమ్మార్పీ రేట్ల కంటే అదనంగా తీసుకున్న, ప్రతి రైతుకు బిల్లు ఇవ్వకుండా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. నాణ్యమైన విత్తనాలు అమ్మాలని ప్రతి రైతుకు బిల్లుతోపాటు విత్తనాల ప్యాకెట్ పోయి ఉన్న నెంబర్ను నమోదు చేయాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా ఫర్టిలైజర్ యజమానుల సంఘం అధ్యక్షుడు కటకం అశోక్, డీలర్లు కడార్ల శంకర్, వెంకట్ రెడ్డి, రాజబాబు, సంపత్ తో పాటు పలిమేల మహాదేవపూర్ మండలాల డీలర్లు పాల్గొన్నారు.



# జనభేరి బహిరంగ సభను విజయవంతం చేయండి

- వనపర్తి పట్టణ అధ్యక్షుడు దేవర శివ



**వనపర్తి ప్రతినిధి, మే 23(నినాదం న్యూస్) :** వనపర్తి జిల్లాలో ఎన్నో ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న సమస్యల పరిష్కారం...హక్కుల సాధనకై బీసీ పొలిటికల్ జెఏసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ఆధ్వర్యంలో ఈనెల 28న వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించతలపెట్టిన "జనభేరి" బహిరంగ సభను విజయవంతం చేయాలని బీసీ పొలిటికల్ జెఏసి వనపర్తి పట్టణ అధ్యక్షుడు దేవర శివ విజ్ఞప్తి చేశారు. శుక్రవారం వనపర్తి పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో జనభేరి బహిరంగ సభ గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ పొలిటికల్ జెఏసి ఆధ్వర్యంలో నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్నామని, జిల్లాలోని అన్ని సమస్యలపై పోరాటం చేస్తున్న ఏకైక నాయకుడు రాచాల యుగంధర్ గౌడ్ అని, ఇటీవల వనపర్తి జిల్లాలో చేపట్టిన మార్నింగ్ వాక్ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందన్నారు. వనపర్తి జిల్లాలోని అన్ని మండలాల్లో నెలకొన్న ప్రధాన సమస్యలను జనభేరి సభలో ప్రస్తావిస్తామన్నారు అదేవిధంగా సమగ్ర కుల గణన చేపట్టి బీసీ రిజర్వేషన్లు పెంచుతూ అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేసి, కేంద్రానికి పంపిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి జనభేరి సభలో కృతజ్ఞతలు తెలుపుతామన్నారు. జనభేరి సభలో ప్రముఖ జానపద కళాకారులు జంగిరెడ్డి, జానులిరి ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కావున పార్టీలు, మతాలు, కులాలకతీతంగా ప్రతీ ఒక్కరూ తప్పనిసరిగా హాజరై బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఏసి నాయకులు అరవిందా చారి, వెంకటయ్య, నాగన్న, బాలకృష్ణ, నర్సింహా, రాములు, సురేష్, ఆశన్న, బ్రహ్మయ్య, నీరెంటి రమేష్ తదితరులు పాల్గొన్నారు

# వివాహా వేడుకల్లో హాజరైన ఎమ్మెల్యే మేఘారెడ్డి



**వనపర్తి ప్రతినిధి, మే 23 (నినాదం న్యూస్) :** వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి శుక్రవారం పలు వివాహా వేడుకల్లో హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించారు. వనపర్తి పట్టణంలోని నాగవరంలో రాజ రాజేశ్వరి ఆలయాన్ని సందర్శించిన ఆయన అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. జి గార్డెన్ లో నిర్వహించిన చీర్ల లక్ష్మన్న కుమారుడు వివాహానికి ఎమ్మెల్యే హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి పట్టణ మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# పీఆర్టీయూ యూనియన్ టీచర్లకు రక్షణ కవచం

- శాసన మండలి సభ్యులు పింగిలి శ్రీపాల్ రెడ్డి



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, మే 23(నినాదం):** ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేసే పీఆర్టీయూ యూనియన్ టీచర్లకు రక్షణ కవచంలాంటిదని శాసన మండలి సభ్యులు పింగిలి శ్రీపాల్‌రెడ్డి అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం దామెరకుంట ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తూ ఇటీవల మరణించిన పీఆర్టీయూ టీఎస్ క్రియాశీల సభ్యుడు గౌడ సంతోష్ కుటుంబాన్ని పరామర్శించిన ఆయన ఒక లక్ష 70 వేల చెక్కును ఆయన కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిఆర్టియులో సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికి సంఘం రక్షణ కవచంగా ఉంటుందని , అలాగే సంతోష్ కుటుంబానికి రావలసిన ఆర్థిక ప్రయోజనాలు ఉద్యోగ కల్పన ఇప్పించే బాధ్యత తనదేనని అన్నారు. రాబోయే కాలంలో ఉద్యోగ ఉపాధ్యాయులకు నగదు రహిత చికిత్స అందించే హెల్త్ పాలసీని రాష్ట్రంలో పనిచేస్తున్న ఉద్యోగ ,ఉపాధ్యాయులకు కాంట్రాక్టు సిబ్బందికి అందరికీ వర్తింపజేసేలా రాష్ట్ర ప్రభుత్వానికి ప్రాతినిధ్యం చేసి ఉత్తర్వులు ఇప్పిస్తానని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో సిపిఎస్ ఉద్యోగులకు డెత్ గ్రాట్యూయిటి, ఫ్యామిలీ పెన్షన్ తమ సంఘం ఇప్పిచ్చిందని , రాబోయే కాలంలో ప్రస్తుత ప్రభుత్వం తన మేనిఫెస్టోలో పెట్టిన విధంగా సిపిఎస్ విధానాన్ని రద్దు చేయించి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించేలా ప్రభుత్వాన్నీ ఒప్పిస్తానని తెలిపారు . గతంలో ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారం కారుణ్య నియామకం ఉద్యోగి మరణించిన నెలలోపు వారి కుటుంబ సభ్యులకు వచ్చేలా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రేగూరి సుభాకర్ రెడ్డి , కుసునపు కిరణ్ కుమార్, హనుమకొండ అధ్యక్షులు మందల తిరుపతిరెడ్డి , కాటారం మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆంగోత్ రవీందర్ ,అనపర్తి తిరుపతి, భూపాలపల్లి మండల అధ్యక్షులు కొండ పర్తి హరిప్రసాద్ , రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు బాబురావు, తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ కగార్ వ్యతిరేక ర్యాలీని జయప్రదం చేయండి



**ములుగు ప్రతినిధి, (నినాదం):** ఈ నెల 26న ములుగు జిల్లా కేంద్రంలో ఆపరేషన్ కగార్‌కు వ్యతిరేకంగా ఏఐకేఎంఎస్, ఏఐకేఎంకేఎస్, ఆర్‌సీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే ర్యాలీని విజయవంతం చేయాలని రైతు కూలీ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లానాయకులు మండల యుగేందర్ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలో శుక్రవారం ర్యాలీ నిర్వహణపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం రైతంగాన్నీ నిర్వీర్యం చేసే విధానాలను అవలంబిస్తుందన్నారు. రైతులను కార్పొరేట్ సంస్థలకు బానిసలుగా మార్చేనల్ల చట్టలను అమలు చేయబోతుందని, పండించిన పంటలకు మద్దతు ధర అందనిద్రాక్షగా మారిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో రద్దుచేసిన వ్యవసాయక నల్ల చట్టలను మరో రూపంలో తీసుకు రావడానికి అనేక కుయుక్తులు పన్నుతుందని, ముఖ్యంగా దేశసంపదల తరలింపులో మానవహననం ఆపరేషన్ కాగర్ పేర కొనసాగుతుందని, ఆపరేషన్ కాగర్ కు వ్యతిరేకంగా మే 26న ములుగు జిల్లా కేంద్రంలో జరుగు ర్యాలీనీ జయప్రదం చేయాలనీ ఆయన అన్నారు. బీజపూర్ నారాయణపూర్ అడవిలో ముమ్మటికి బూటకపు ఎన్కౌంటర్ జరిగిందని ఆయన స్పష్టం చేశారు. సిపిఐ మావోయిస్టు జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ నమంబళ్ల కేశవరావుతో పాటు 26మందిని క్రూరంగా చంపివేసిన మోడీ, అమిత్ షా ల నరహంతక చర్యలను ప్రజలు ప్రజాస్వామిక వాదులు ఖండించాలని ఆయన కోరారు. ఆపరేషన్ కాగర్ ను రద్దుచేయాలని, కేంద్రం తక్షణమే శాంతి చర్చలు జరుపాలని, మధ్య భారత్ లోమొహరించిన సాయుధ పోలీస్ బలగాలను వెనక్కి రప్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ నరేందర్, చంద్రగిరి శంకర్, బుల్లెట్ వెంకన్న ముంజల బిక్షపతి,పెండ్యామ్ రాజేందర్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి





**వనపర్తి ప్రతినిధి, మే 23 (నినాదం న్యూస్) :** పెబ్బేరు పట్టణంలోని సాయిరాం ఫంక్షన్ హాల్లో గుమ్మడం సూగూరు గ్రామానికి చెందిన తొండ పురుషోత్తం, అమృతమ్మ వారి ఆహ్వానం మేరకు శివకుమార్ యాదవ్, చద్రవేణి ల వివాహానికి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి హాజరయ్యారు. నూతన వధూవరులకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు. నిండు నూరేళ్ళు సుఖ సంతోషాలతో నూతన దాంపత్య జీవితాన్ని గడపాలని ఆశీస్సులు అందజేశారు. పెంచికల పాడు గ్రామానికి చెందిన చిలక టోన్ పల్లి గ్రామానికి చెందిన కొంకలి బీసమ్మ, గాలెన్న ల ఆహ్వానం మేరకు మేఘనాథ్, మాన్విక ల వివాహనికి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నూతన వధూవరులను ఈ సందర్భంగా అక్షింతలు వేసి ఆశీర్వదించారు. నిండు నూరేళ్ళు సుఖ సంతోషాలతో నూతన దాంపత్య జీవితాన్ని గడపాలని ఆశీస్సులు అందజేశారు. మాజీ మంత్రి వెంట బీఆర్ఎస్ ముఖ్య నాయకులు సత్యరెడ్డి, దిలీప్ రెడ్డి, కర్రెస్వామి, జగన్నాథం నాయుడు, గౌడ నాయక్, పెద్దింటి వెంకటేష్, రాజశేఖర్, సాయి ఎల్లారెడ్డి, గోవిందునాయుడు, సోషల్ మీడియా కన్వీనర్ వడ్డె రమేష్, చిట్యాల రాము, మొగిలయ్య, సంతోష్, మన్యం, ఎల్లారెడ్డి, వెంకటేష్, గిరి, జూదం వెంకటేష్, సిను, వేణు తదితరులు పాల్గొన్నారు

## పేదల పాలిట పెన్నిధి ముఖ్యమంత్రి సహాయ నిధి

- ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్



**చింతపల్లి, మే 23 (నినాదం న్యూస్) :** ముఖ్యమంత్రి సహాయనిధి పేదలపాలిట ఒక పెన్నిధిలాగా ఎంతో తోడ్పాటు అందిస్తుందని స్థానిక ఎమ్మెల్యే నేనవత్ బాలు నాయక్ అన్నారు. దేవరకొండలోని క్యాంపు కార్యాలయంలో ముఖ్య మంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని నియోజకవర్గంలో 271 మంది లబ్ధిదారులకు మంజూరైన ఒక కోటి ఏడు లక్షల 63 వేల 250 రూపాయల విలువగల చెక్కులను శుక్రవారం ఆయన పంపిణీ చేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి అంకితభావంతో పనిచేస్తోందని అన్నారు. ముఖ్య మంత్రి సహాయ నిధి ఆర్థికంగా వెనుకబడిన ప్రజలకు భరోసా కల్పిస్తుందని అన్నారు. నియోజకవర్గంలో అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలను అందిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవరెడ్డి, మాజీ ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్, మాజీ జెడ్పిటిసి హరిలాల్ నాయక్, మాజీ సర్పంచులు కాయిత్తి జితేందర్ రెడ్డి, దాసరి శ్రీనివాస్ యాదవ్, ఉజ్జిని హేమలత నరేందర్ రావు, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎరుకల వెంకటయ్య గౌడ్, నాగమళ్ళ గిరి,గుణమోని కొండల్ యాదవ్, సైదులు, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.


## సరస్వతీ పుష్కరాల్లో కుటుంబ సమేతంగా పాల్గొన్న ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి



**నర్సంపేట,మే 23(నినాదం):** దక్షిణ భారతదేశ త్రివేణి సంగమంగా పేరొందిన కాళేశ్వరం సరస్వతీ పుష్కరాల్లో శుక్రవారం ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి కుటుంబ సమేతంగా పాల్గొని స్నానమాచరించారు. నదీ తీరాన దీపారాధన, ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి వారికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ అధికారులు, అర్చకులు ఎమ్మెల్యే కి స్వాగతం పలికి తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే దంపతులతో పాటు భార్య,కూతురు, కుమారుడు అవియుక్తరెడ్డి పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

- నకిలీ విత్తనాలపై అధికారులతో సమీక్ష సమావేశం
- కోదాడ ఆర్డీఓ సూర్యనారాయణ



**కోదాడ, మే 23(నినాదం న్యూస్):** నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవని కోదాడ ఆర్డిఓ సూర్యనారాయణ అన్నారు. ఆర్డీవో కార్యాలయంలో శుక్రవారం నకిలీ విత్తనాలపై వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రెవెన్యూ పోలీస్ శాఖ వారితో సమన్వయ సమావేశం నిర్వహించారు. నకిలీ విత్తనాలు అమ్మితే చర్యలు తప్పవని, లైసెన్స్ కలిగిన డీలర్ లు మాత్రమే విత్తనాలు అమ్మాలని, రైతులకు బిల్లు రసీదు తప్పనిసరిగా ఇవ్వాలని, నాణ్యమయిన విత్తనాలు మాత్రమే రైతులకు ఇవ్వాలని ఆదేశించారు. నిర్లక్షం వహించిన యెడల చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కోదాడ ఆర్డివో సూర్యనారాయణ,కోదాడ టౌన్ సీఐ శివశంకర్, రూరల్ ఏఎస్ఐ మల్లయ్య, తహశీల్దార్ వాజిద్ అలీ, మండల వ్యవసాయాధికారి పాలెం రజనీ,కోదాడ మండల, పట్టణ విత్తన డీలర్స్ పాల్గొన్నారు.

## లా కాలేజీ విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే



**వనపర్తి ప్రతినిధి, మే 23 (నినాదం న్యూస్) :** వనపర్తి జిల్లా కేంద్రంలోని ఎస్ డి ఎం లా కాలేజీ విద్యార్థులను శుక్రవారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి సన్మానించారు. ఇటీవల విడుదలైన మొదటి సంవత్సరం, మూడవ సంవత్సరం ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించిన 22 మంది విద్యార్థులను శుక్రవారం ఎమ్మెల్యే కలెక్టర్ కార్యాలయంలో వారిని శాలువాలు, మెడల్ లతో సన్మానించి అభినందించారు. పాలమూరు యూనివర్సిటీ పరిధిలో వచ్చే ఈ లా కాలేజీకి మంచి పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే వారికి సూచించారు.

## ఆర్టీసీ సహకారంతో సరస్వతీ నది పుష్కర స్నానాలు



**చింతపల్లి, మే23 (నినాదం న్యూస్) :** దేవరకొండ ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బస్సు సౌకర్యాలు కారణంగా తామంతా పవిత్ర సరస్వతీ నది పుష్కర స్నానాలు ఆచరించగలిగామని మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు డిపో అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. పవిత్ర సరస్వతీ నది పుష్కరాల్లో స్నానమాచరించిన అనంతరం శ్రీ ముక్తేశ్వర స్వామిని దర్శించి నట్లు భక్తులు తెలిపారు. అనంతరం హన్మకొండలోని శ్రీ భద్రకాళి అమ్మవారిని దర్శించినట్లు వారు తెలిపారు. అయితే ప్రధానంగా శుక్రవారం ఏకాదశి రోజున అమ్మవారి జన్మ దినోత్సవం సందర్భంగా అమ్మవారికి ఒడి బియ్యం వేడుకలను ఘనంగా నిర్వహించే భాగ్యం తమకు కలిగిందని మహిళలు ఆనందం వ్యక్తం చేశారు. దేవరకొండ డిపో ఆధ్వర్యంలో తరచుగా పుణ్యక్షేత్రాల దర్శణకు బస్సుల సౌకర్యం కల్పించడం అభినందనీయమని అన్నారు. తక్కువ చార్జీలతో, తక్కువ సమయ కాలంలో ఎక్కువ పుణ్యక్షేత్రాల దర్శణకు అవకాశాలు కల్పిస్తున్న ఆర్టీసీ సంస్థకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు.

# అభివృద్ధి పథంలో కంటోన్మెంట్

- క్రీడాకారుల స్పోర్ట్స్ కాంప్లెక్స్‌కు 23.5 కోట్లు, కుదిరిన ఎంఓయూ
- మంచినీటి సరఫరా పెంచేందుకు పభుత్వం కృషి
- సద్వినియోగం చేసుకోలేని కంటోన్మెంట్ బోర్డు
- ఎమ్మెల్యే శ్రీగణేష్



మేడ్చల్ మల్కాజిగిరి, మే23,(నినాదం న్యూస్): కంటోన్మెంట్ బోర్డు కార్యాలయంలో జరిగిన సాధారణ బోర్డు మీటింగ్ లో ఎమ్మెల్యే శ్రీగణేష్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో బోర్డు పరిధిలోని పలు సమస్యలపై సిఈవో తో ఆయన చర్చించారు. కంటోన్మెంట్ లోని దోభీఘాట్ గ్రౌండ్ లో స్పోర్ట్స్ కాంప్లెక్స్ కోసం రాష్ట్ర ప్రభుత్వం 23.5 కోట్ల రూపాయలు కేటాయించిందని నిర్మాణానికి సంబంధించిన ఎంవోయూ కూడా జరిగిందని తెలిపారు. కంటోన్మెంట్ బోర్డు చరిత్రలోనే ఇది గొప్ప సందర్భమని, ముఖ్యమంత్రి, తెలంగాణ స్పోర్ట్స్ అధారిటి, కంటోన్మెంట్ బోర్డ్ సిఈవో సమన్వయంతోనే ఇది సాధ్యమైందని ఎమ్మెల్యే వారికి ధన్యవాదాలు తెలిపారు. అదే విధంగా కంటోన్మెంట్ నియోజకవర్గానికి నీటి కొరత తీర్చడానికి రాష్ట్ర ప్రభుత్వం 5.9 ఎంజిడి ఉన్న సరఫరా ను 1 ఎంజిడి పెంచి 6.9 ఎంజిడి నీళ్లు సరఫరా చేస్తుందని అవసరమైతే అదనంగా కూడా నీళు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, కాని బోర్డు లో ఆ నీటిని వినియోగించుకోవడానికి సరైన వసతులు లేవని ఎమ్మెల్యే అన్నారు. అవసరమైతే రాష్ట్ర ప్రభుత్వమే పంప్ హౌస్ లు, ఓవర్ హెడ్ వాటర్ ట్యాంకులు, స్థలం కేటాయిస్తే రిజర్వాయర్ కూడా నిర్మించడానికి సిద్ధంగా ఉందని ఈ మేరకు ముఖ్యమంత్రి వాటర్ వర్క్స్ ఎండితో కూడా మాట్లాడారని ఎమ్మెల్యే ఈ సందర్భంగా తెలిపారు. కంటోన్మెంట్ బోర్డు పరిధిలో స్థలం కేటాయిస్తే రాష్ట్ర ప్రభుత్వం మల్టిపర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మాణానికి, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షిల్ స్కూల్ నిర్మాణానికి కూడా సిద్ధంగా ఉందని, రామన్న కుంట చెరువును శుద్ధి చేసి, వాకింగ్ ట్రాక్ లు నిర్మించి అభివృద్ధి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఎమ్మెల్యే తెలిపారు. కంటోన్మెంట్ అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూర్తి స్థాయిలో సహకరిస్తున్నారని అందుకు ఆయనకు ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే తో పాటు కంటోన్మెంట్ ప్రెసిడెంట్ బ్రిగేడర్ నంజుడేశ్వర, సిఈవో మధుకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణులకు మెడికల్ కిట్లు పంపిణీ



మహేశ్వరం మే 23 (నినాదం న్యూస్) : ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు మెడికల్ కిట్ల పంపిణీ చేశారు. శుక్రవారం కల్వకుర్తి నియోజకవర్గం,తలకొండపల్లి మండలంలోని గట్టు ఇప్పల పల్లి గ్రామంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు తెలంగాణ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ అన్న గట్టు ఇప్పలపల్లి గ్రామ లో బిఆర్ఎస్ పార్టీ నాయకుల తో కలిసి గ్రామంలోని గర్భిణీ స్త్రీలకు మెడికల్ కిట్లు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అశోక్ గౌడ్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి గ్రామ అధ్యక్షులు రాజు మండల నాయకులు కృష్ణయ్య శరత్ చంద్ర అనిల్ బొంబాయి రాజు మల్లేష్ గౌడ్ విజేందర్ పవన్ పార్టీ నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## కాప్రా చెరువును మినీ ట్యాంక్ బండ్‌గా అభివృద్ధి పరచండి

- కార్పొరేటర్ స్వర్ణరాజ్



కాప్రా మే 23 ( నినాదం న్యూస్): కాప్రా చెరువును ట్యాంక్ బండ్ తరహాలో అభివృద్ధి పరచాలని కార్పొరేటర్ స్వర్ణరాజ్ సూచించారు.కాప్రా చెరువు అభివృద్ధి పనులను ఈస్ట్ జోన్ జోనల్ కమిషనర్ తో కలిసి కార్పొరేటర్ స్వర్ణరాజ్ శుక్రవారం పరిశీలించారు. చెరువు సుందరీకరణ,సంరక్షణ, మౌలిక వసతుల అభివృద్ధి కోసం అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా చెరువులో కలుషిత జలాలు ప్రవేశించకుండా ఉండే విధంగా నిర్మాణంలో ఉన్న మూడు స్టార్మ్ వాటర్ డ్రెయిన్‌ల పనులను పరిశీలించారు. ఇవి పూర్తయిన తరువాత వర్షపు నీరు మాత్రమే చెరువులోకి చేరుతుందని. దీని ద్వారా నీటి నాణ్యత మెరుగుపడడంతో పాటు పర్యావరణ సమతుల్యత కాపాడేందుకు కృషి చేస్తామన్నారు. జోనల్ కమిషనర్ పటేల్, చెరువులో ఉన్న నడక మార్గం మరమ్మత్తులు, వీధి దీపాల ఏర్పాటు, ఆకుపచ్చ కార్యక్రమాలను వేగంగా పూర్తి చేయాలని ఇంజినీరింగ్ విభాగాధికారులను ఆదేశించారు. ప్రజలకు మెరుగైన అనుభూతి కలిగేలా, చెరువు పరిసరాలను మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.అలాగే రాబోయే వర్షాకాలంలో నీటి ప్రవాహ సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు, స్ట్రాటజిక్ నాలా డెవలప్మెంట్ ప్రోగ్రామ్ పనులను వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో కాప్రా ఎమ్మార్వో సుచరిత , మల్కాజిగిరి,కాప్రా మున్సిపాలిటీ డిప్యూటీ కమిషనర్లు రాజు, జగన్ ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలకు హాజరైన సొంటిరెడ్డి పున్నారెడ్డి



కుత్బుల్లాపూర్, మే 23 (నినాదం న్యూస్): కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం 125 డివిజన్ సిటీ ప్యాలెస్ లో గైక్వాడ్ శివరాజ్ , లత ల కుమార్తె జయశీల, రవికాంత్ వివాహ మహోత్సవంలో టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించి, శుభాశీస్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దండే రాజు, దండే సతీష్ , లాల్ గిరి , సంజు వారి మిత్రబృందం పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులు ప్రారంభం

- 38 లక్షల ప్రత్యేక నిధులతో రోడ్డు నిర్మాణం
- మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్



మేడ్చల్ మల్కాజిగిరి,మే23,(నినాదం న్యూస్): మల్కాజిగిరి డివిజన్ సీతారాంనగర్, బలరాం నగర్ లలో దాదాపు 38 లక్షల రూపాయల వ్యయంతో సీసీ రోడ్డు పనులను కార్పొరేటర్ శ్రవణ్ జిహెచ్ఎంసి అధికారులు కాలనీ వాసులతో కలిసి ప్రారంభించారు. గతం లో రోడ్డు పై పొంగి పొర్లు తున్న మురుగు నీటి నివారణకు, వాటర్ వర్క్స్ ద్వారా ఇదే స్థలంలో భూగర్భ డ్రైనేజీ వెయ్యడం జరిగింది. ఇప్పుడు పూర్తి స్థాయిలో మురుగు నీరు బైటకు రావడం ఆగడం తో అదే స్థలం లో సీసీ రోడ్డు పనులను మొదలు పెట్టడం జరిగిందని తెలిపారు. మల్కాజిగిరి డివిజన్ సమగ్ర అభివృధికి పూర్తి స్థాయిలో పాటు పడుతునందుకు స్థానిక ప్రజలు కార్పొరేటర్ శ్రవణ్ కు కృతజ్ఞతలు తెలిపారు. సమస్య తీవ్రత వల్ల ప్రత్యేక నిధుల ద్వారా ఈ పనులను చేపడుతున్నట్లు కార్పొరేటర్ శ్రవణ్ తెలిపారు, ఇందుకు సహకరించిన మున్సిపల్ అడ్మినిస్ట్రేషయిన్ రాష్ట్ర కార్యదర్శి ఇలాంబర్తి ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో ఏ.ఈ నవీన్,రమేష్, శ్యామల, ప్రేమ్, రవి, బన్ సోడే, సూరజ్ సింగ్,నందు యాదవ్, మురళి,బాబాన్ సింగ్, రాఘవేంద్ర, నవీన్, పవన్, ఎస్. పి రాజ్, వెంకటేష్, కుమార్, సతీష్ మరియు పెద్ద ఎత్తున కాలనీ వాసులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులకు ఆశీర్వాదం



ఖమ్మం,మే 23(నినాదం): మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ మాజీ సర్పంచ్ మాదంశెట్టి హరిప్రసాద్,చెరుకూరి భిక్షమయ్య,కామిని రమేష్, మాదంశెట్టి హనుమంతరావు తదితర ప్రముఖులతో కలిసి నూతన వధూవరులు సందీప్ -త్రివేణిలను ఆశీర్వదించారు.అమరం వెంకటేశ్వర్లు -సీత దంపతుల ఏకైక పుత్రుడు సందీప్ పెళ్లి ఖమ్మం జిల్లా ఏన్కూరు వాస్తవ్యులు బొగ్గారపు శ్రీను-రేణుక దంపతుల ప్రథమ పుత్రిక త్రివేణితో రఘునాథపాలెం మండలం కోయచలక కేపీఎస్ ఫంక్షన్ హాలులో శుక్రవారం ఉదయం ఘనంగా జరిగింది.ఈ పెళ్లికి గాంధీ, హరిప్రసాద్,భిక్షమయ్య, రమేష్, హనుమంతరావు తదితర ప్రముఖులు హాజరై అక్షింతలు వేసి నూతన వధూవరులు సందీప్-త్రివేణిలకు తమ ఆశీస్సులు అందజేశారు.వారి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు

## ఇందిరమ్మ తరహాలో రేవంత్ పాలన



- కాంగ్రెస్ హయాంలో వేగంగా ఉమ్మడి మెదక్ జిల్లా అభివృద్ధి
- నీలం మధు ముదిరాజ్
- మంత్రులు ఎమ్మెల్యేలతో కలిసి సీఎం జహీరాబాద్ పర్యటనకు హాజరు
- హెలిప్యాడ్ వద్ద పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికి బస్వేశ్వర విగ్రహం,కేంద్రీయ విద్యాలయం, బహిరంగ సభలకు హాజరైన నీలం

పటాన్‌చెరు, మే 23 (నినాదం న్యూస్): మెదక్ పార్లమెంట్ సభ్యురాలిగా పనిచేసిన మాజీ ప్రధాని ఇందిరాగాంధీ ఉమ్మడి మెదక్ జిల్లా అభివృద్ధికి బాటలు వేస్తే సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆ ప్రగతిని మరింత ముందుకు తీసుకొని వెళుతుందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం లో సీఎం రేవంత్ రెడ్డి పర్యటనను పురస్కరించుకొని ఆయ కార్యక్రమాలలో మంత్రులు దామోదర రాజనరసింహ, కొండా సురేఖ, ఎంపీ సురేష్ షెట్కార్, ఎమ్మెల్యేలు సంజీవరెడ్డి,లక్ష్మికాంత్ రావు, మదన్ మోహన్ రావు,మాణిక్ రావు,టీజిఐఐసి చైర్మన్ నిర్మలా రెడ్డి,సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి,టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, స్థానిక ఇంచార్జ్ మాజీ మంత్రి చంద్రశేఖర్ తో కలిసి ఆయన పాల్గొన్నారు. జహీరాబాద్‌లో సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించిన బసవేశ్వర విగ్రహంతో పాటు కేంద్రీయ విద్యాలయ ప్రారంభోత్సవం, మహిళా స్వయం సహాయక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్ ప్రారంభం తో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలకు సీఎం రేవంత్ రెడ్డి ఇతర నాయకులతో కలిసి పాల్గొన్న ఆయన, అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో పాల్గొన్నారు. సిఎం రేవంత్ రెడ్డి ఇందిరమ్మ పాలన గుర్తు చేస్తూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం విశేషంగా కృషి చేస్తున్నారని కొనియాడారు. ఆనాడు ఇందిరమ్మ దయతో ఉమ్మడి మెదక్ జిల్లా పారిశ్రామికంగా అభివృద్ధి చెందితే నేడు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ప్రాంతానికి మరిన్ని నిధులు ఇచ్చి అభివృద్ధికి సహకరిస్తుందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఉమ్మడి మెదక్ జిల్లా అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని స్పష్టం చేశారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి పేదల ఆరోగ్య పెన్నిధి



కుత్బుల్లాపూర్, మే 23 (నినాదం న్యూస్): ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం పేదల ఆరోగ్య పెన్నిధి అని పలువురు బి ఆర్ ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు తెలిపారు.కుత్బుల్లాపూర్ నియోజకవర్గం చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 126 - జగద్గిరిగుట్ట డివిజన్ కూన మహాలక్ష్మీ నగర్ ప్రాంతానికి చెందిన జోడు సురేఖ (41), నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి శ్రీ సాయి నగర్ చెందిన ఎం. శాంత (47) ఆరోగ్య పరిస్థితి బాగాలేదని తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ వైద్య సహాయార్థం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి లబ్ధిదారులు జోడు సురేఖ, ఎం.శాంతలకు 2.70 లక్షల రూపాయలను మంజూరు చేయించారు. శుక్రవారం చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో బాధితులకు కార్పొరేటర్లు జగన్, రవి కిరణ్ లు ఎల్వోసీ పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. పేదప్రజల సంక్షేమం, అభ్యున్నతి కోసం పనిచేసే నాయకులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అని, ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతూ మెరుగైన వైద్యం కోసం ఎదురుచూసేవారు ముఖ్యమంత్రి సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు బొబ్బ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మల్టీస్పోర్ట్స్ కాంప్లెక్స్ డిజైన్‌ను పరిశీలించిన ఎమ్మెల్యే



నాచారం, మే 23 ( నినాదం న్యూస్): మీర్పేట్ - హెచ్‌బీ కాలనీ డివిజన్ లోని ఎన్టీఆర్ నగర్ బండబావి ప్రాంతం మల్టీస్పోర్ట్స్ కాంప్లెక్స్ చివరి దశ డిజైన్ ను ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత కేశవ్ పాటిల్ తో కలిసి పరిశీలించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ బండబావి ప్రాంతంలో మల్టీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణానికి కావలసినటువంటి డిజైన్ ప్రణాళిక రావడంతో సంతోషం వ్యక్తం చేస్తూ డిజైన్ ను పరిశీలించి, త్వరలోనే పనులు మొదలయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని జోనల్ కమిషనర్ ని కోరడం జరిగింది. కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ మాట్లాడుతూ బండబావి ప్రాంతంలో మల్టీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణానికి సంబంధించి కృషి సహకరిస్తున్న జిహెచ్ఎంసి కమిషనర్, ఎమ్మెల్యే, జోనల్ కమిషనర్ కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. త్వరలోనే ప్రణాళిక ప్రకారం పనులు ప్రారంభమయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని వారిని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాప్రా డిప్యూటీ కమిషనర్ జగన్ నాయక్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగేందర్, యుబిడి డైరెక్టర్ అన్నపూర్ణ, ఏఈ లింగారావు, వర్క్ ఇన్స్పెక్టర్ చారి, శ్రీనివాస్, డిజైన్ కన్సల్టెన్సీ ప్రతినిధులు మరియు మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాసరెడ్డి, వంజరి ప్రవీణ్ కరిపే, బీఆర్ఎస్ నాయకులు గుమ్మడి జంపాల్ రెడ్డి, ఉల్లెం బాలరాజు, సాయి కుమార్, నిసార్ అహ్మద్ గోరి, వేణు గౌడ్, వాసు చారి, మధు ముదిరాజ్, దండెం నరేందర్, నరసింహ గౌడ్, సంజయ్ నాయక్, శ్యామ్ సుందర్ పాత్రో తదితరులు పాల్గొన్నారు.

## మహిళ అదృశ్యం




మహేశ్వరం, మే 23 (నినాదం న్యూస్): మహిళ అదృశ్యమైన సంఘటన మీర్ పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలం జిల్లెల్ల గూడ వెంకట్ సాయి నగర్ కాలనీకి చెందిన మహాలక్ష్మి ( 60) వృత్తి హౌస్ వైఫ్ ఆమె ఇంటికి ఈనెల 22 న తిరిగి రాకపోవడానికి గమనించి ఆమె ఫోన్ నెంబర్లను సంప్రదించగా సెల్ ఫోన్ స్విచ్ ఆఫ్ వచ్చింది. ఇరుగు, పొరుగున బంధువుల ఇండ్లలో ఎంత వెతికినా ఆమె ఆచూకీ లభించలేదు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## వాహనాల తనిఖీ



మహేశ్వరం, మే 23 (నినాదం న్యూస్): మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై శంషుద్దీన్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బందితో వాహనాల తనిఖీని నిర్వహించారు. వాహనదారుల ఆర్సి, కాలుష్య నిర్ధారణ, ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్సును క్షుణ్ణంగా పరిశీలించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. వాహనదా రులు సరైన ధ్రువపత్రాలు కలిగి ఉండేలా చూసుకోవాలని బైక్పై త్రిపుల్ రైడింగ్ చేయవద్దని, పరిమితికి మించిన వేగంతో వెళ్ళవద్దని, మైనర్లకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వొద్దని ఎస్ఐ సూచించారు. మోటార్ వాహన చట్టంను అతిక్రమించి వాహనాలు నడుపుతున్న వాహనదారులకు ఫైన్లు విధించి వారికి కౌన్సిల్ ఇచ్చారు. కార్యక్రమంలో ఎఎస్ ఐ నాగయ్య. కానిస్టేబుల్ పాలొన్నారు.

## నేటి మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి




వైరా, మే 23 (నినాదం న్యూస్): వైరా నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పక్షాన వైరా నియోజకవర్గంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో నిరుద్యోగ యువతీ యువకులు వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ ఆధ్వర్యంలో రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సారథ్యంలో సింగరేణి సంస్థల సహకారంతో వైరా నియోజకవర్గంలో భారీ ఎత్తున నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళాలను నిరుద్యోగ యువత యువకులు సద్వినియోగం చేసుకోవాలని. నిరుద్యోగ యువతీ యువకులకు మంచి ఉజ్వల భవిష్య తీయడానికి మన శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ భారీ ఎత్తున మగా జాబ్ మేళాలు 90 కార్పొరేట్ కంపెనీలను వైరా నియోజకవర్గ కేంద్రానికి తీసుకువచ్చి ఉద్యోగ కల్పన చేస్తున్న మన ఎమ్మెల్యే కి ప్రత్యేకమైన ధన్యవాదాలు. ఈ యొక్క సదవకాశాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని కోరుకుంటున్నాము.ఈ కార్యక్రమంలో పాలేటి నరసింహారావు, వైరా నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు తోటకూర గోపి, మల్లు రామకృష్ణ, ధరవత్ శంకర్ నాయక్, కంభంపాటి సత్యనారాయణ, కుమ్మరికుంటల ఉపేందర్, చల్లగొండ్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## విశాలాక్షి సమేత విశ్వేశ్వర స్వామి ఆలయంలో ఎమ్మెల్యే పూజలు



కుత్బుల్లాపూర్, మే 23 ( నినాదం న్యూస్): కుత్బుల్లాపూర్ నియోజక వర్గం దుండిగల్ మున్సిపాలిటీ భౌరంపేటలోని డాలర్ మెడోస్ నందు గల శ్రీ విశాలాక్షి సమేత విశ్వేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించిన తృతీయ వార్షిక బ్రహ్మోత్సవ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విశాలాక్షి సమేత విశ్వేశ్వర స్వామి దయతో ప్రజలంతా సిరి సంపదలు, భోగభాగ్యాలు, ఆయురారోగ్యాలతో జీవించాలన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు బ్రహ్మోత్సవ వేడుకల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బెంబడి బుచ్చిరెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, మురళి యాదవ్, చింతా మల్లేష్, క్రిష్ణా రెడ్డి, బల్వంత్ రెడ్డి, సునీల్ కుమార్, అనంత్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు సుదర్శన్, నరసింహ శర్మ, రామకృష్ణ, లింగారెడ్డి, గోవర్ధన్ రెడ్డి, మధుసూదన్ రావు, బాల్ రెడ్డి, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## పూడికతీత పనులను పరిశీలించిన కార్పొరేటర్



నాచారం, మే 23 ( నినాదం న్యూస్) : నాచారం పెద్దనాల నుండి పూడిక తొలగింపు పనులు ఈ సంవత్సరం చాలా బాగా జరిగాయని కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ అధికారులను, కాంట్రాక్టర్ ను అభినందించారు. ఎన్నడూ లేని విధంగా పెద్దనాల నుంచి గుట్టలు గుట్టలుగా పూడిక 100% తీయడం జరిగిందన్నారు. తీసిన పూడిక గుట్టలు గుట్టలుగా రోడ్లపై ఉండడంతో ఈ రోడ్డు గుండా వెళ్లే వారికి అలాగే నాలా పక్కన ఉండే వ్యాపారస్తులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని అలాగే దుర్వాసన వస్తుందని తొందరగా మట్టి కుప్పలు ఇక్కడి నుంచి తరలించాలని కోరడం జరిగింది. తొందరగా పూడికను ఇక్కడి నుంచి తరలించాలని అధికారులకు కార్పొరేటర్ సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీ ఆర్ఎస్ పార్టీ నాయకులు సాయిజెన్ శేఖర్, సంఘం యాదగిరి, కట్ట బుచ్చన్న గౌడ్, లక్ష్మణ్, కిట్టు, యాకి, వర్క్ ఇన్స్పెక్టర్ విజయకుమార్ పాల్గొన్నారు.

## వీరాంజనేయ స్వామి 78 వార్షికోత్సవాలు



అల్వాల్, మే 23( నినాదం న్యూస్): ఓల్డ్ అల్వాల్ గ్రంథాలయం పక్కన గల ప్రసన్న ఆంజనేయ స్వామి 78 వ వార్షికోత్సవ ఉత్సవాలు ఘనంగా నిర్వహించిన వంశపారంపర్య నిర్వహకులు కృష్ణంరాజు ఉదయము ప్రత్యేక పూజలు నిర్వహించి సత్యనారాయణ వ్రతం కావించారు. భక్త బృందం భక్తి పాటలు పాడి భక్తులను పరమశింపజేశారు తదనంతరం అన్న ప్రసాద వితరణ జరిగింది.

## బీజేపీ మద్దూర్ సెల్ అధ్యక్షుడిగా నాగార్జున



అల్వాల్, మే 23( నినాదం న్యూస్): భారతీయ జనతా మజ్దూర్ సెల్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా డాక్టర్ నాగార్జున ప్రమాణస్వీకారం లో పాల్గొన్న జాతీయ (బి జె ఎం సి )అధ్యక్షులు అర్ణబ్ చాటర్జీ తదితరులు కార్మిక వర్గం లో చైతన్యాన్ని పెంపొదిస్తా : డాక్టర్ నాగార్జునఅట్టడగు స్థాయి కార్మికలోకాన్ని బలోపేతం చేయడానికి తీవ్రంగా కృషి చేస్తానని భారతీయ మజ్దూర్ సెల్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ నాగార్జున తెలిపారు. మచ్చబొల్లారం డివిజన్ కు చెందిన డాక్టర్ నాగార్జున తెలంగాణ రాష్ట్ర బి జె ఎం సి నూతన అధ్యక్షులు గా శుక్రవారం హైదరాబాద్ ప్రెస్ క్లబ్ లో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల కోసం ఐక్యంగా, కార్మికుల అభివృద్ధి కి నిబద్ధత గా బి జె ఎం సి పనిచేస్తుందని అన్నారు. తెలంగాణ లోని ప్రతి కార్మికుడి పట్ల భాద్యత తీసుకొని వారికి ఒక గౌరవం తీసుకొస్తానని అన్నారు. కార్మికుల పట్ల చిన్న చూపు చుస్తే ఊరుకోమని వారికి న్యాయంగా అందించాల్సిన ఈ ఎస్ ఐ, పి ఎఫ్ అందరికి అందేట్లు చూస్తానని తెలిపారు. కార్యక్రమం అనంతరం బి జె ఎం సి జాతీయ నాయకులతో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ను కలిసారు. బి జె ఎం సి రాష్ట్ర అధ్యక్షులు గా ఎన్నికైన సందర్భంగా శుభాకాంక్షలు తెలియచేసి, కార్మికుల శ్రేయస్సు కోసం అహర్నిశలు పనిచేయాలని గవర్నర్ సూచించినట్టు డాక్టర్ నాగార్జున తెలిపారు. కార్యక్రమం లో బీజేఎంసీ జాతీయ అధ్యక్షులు అర్ణబ్ చాటర్జీ, జాతీయ చైర్మన్ భిశ్వ ప్రియ రాయ్, జాతీయ కార్యదర్శి ప్రశాంత్, జాతీయ యువజన అధ్యక్షులు దీపక్ శర్మ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు ఖాలీపతుళ్ళ, జెనరల్ సెక్రటరీ ఖాజా అలీ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీతో లోపాయికారి ఒప్పందం ఉంది

- నేషనల్ హెరాల్డ్ పత్రిక పై ఈడి పేరుతో వేధింపులు జరుపుతున్న కేసు
- కవిత కాంగ్రెస్ పార్టీతో టచ్‌లో ఉందనడం అపోహ
- రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



కరీంనగర్, మే 23(నినాదం న్యూస్): కవిత నేరుగా పార్టీ అధ్యక్షుడిని విమర్శలు చేశారు. 2001 నుండి పార్టీలో ఉన్నవారిని ఎందుకు మాట్లాడడానికి అవకాశం ఇవ్వలేదు, బీజేపీ పై సరైన విమర్శలు ఎందుకు చేయలేదు అని ప్రశ్నిం చారు.దీనిపై పార్టీ అధ్యక్షుడు కేసీఆర్,వర్కింగ్ ప్రెసిడెంట్, కేటీఆర్ హరీష్ రావు లు ఎందుకు మాట్లాడడం లేదు.గతంలో తెలంగాణ సగటు మని షికి ఉన్న అనుమానం, కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఆరో పణలకు బలీయంగా నిజ నిర్ధారణ జరిగే విధంగా కవిత లేఖ ఉంది.కవిత అడిగిన ప్రశ్న కాంగ్రెస్ పార్టీ ,బిఆర్ఎస్ పార్టీలోని కొంత మంది బీజేపీ తో ఎందుకు స్నేహపూర్వకంగా ఉంటున్నారు. గతంలో 10 సంవత్సరాలు కేంద్రంలో బీజేపీ తో బిఆర్ఎస్ ఎందుకు స్నేహంగా ఉన్నారు అని కాంగ్రెస్ అడిగితే రాజకీయం అన్నారు. ఇంత పెద్ద ఎత్తున కేంద్రం రాష్ట్రానికి అన్యాయం చేస్తున్న దేశ వ్యాప్తంగా బీజేపీ ప్రభుత్వం తప్పు చేస్తున్న కేసీఆర్ ఎందుకు ప్రశ్నిం చడం లేదని కాంగ్రెస్ అడిగితే రాజకీయం అన్నారు. ఈరోజు కవిత అడుగుతున్నారు దానికి జవాబు చెప్పాలి.ప్రజాస్వామ్యానికి అవకాశం లేని పార్టీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కూతురు సామాన్య కార్యకర్తలకు కలవడం లేదు..ప్రజలకు అందుబా టులో ఉండడం లేదు..కార్యకర్తల కష్టాలు పంచుకో వడం లేదు.. అంతపెద్ద సభలో 2001 నుండి పార్టీ లో ఉన్న సీనియర్ లకు మాట్లాడే అవకాశం ఇవ్వలేదు అని లేఖ లో లేవనెతిన అంశాలపై పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ,పార్టీ ట్రబుల్ షూటర్ అని చెప్పే హరీష్ రావు , అధ్యక్షుడు కేసీఆర్ సమా ధానం చెప్పాలిమేము ముందు నుండి చెప్తున్నాం బీజేపీ, బిఆర్ఎస్ వేరువేరు కాదు. ఢిల్లీలో దోస్తీ గల్లీ లో కుస్తీ లాగా వ్యవహరిస్తున్నారు. దీనికి కవిత రాసిన లేఖ ఆధారం.బీజేపీ నాయకత్వం కూడా సమాధానం చెప్పాలి. మొన్న హైదరాబాద్ స్థానిక సంస్థల ఎన్ని కల్లో బిజెపి నామినేషన్ వేస్తే మద్దతు ఇస్తామని చెప్పారు. బీజేపీ లో ఉన్న వ్యతిరేకులు.. బిఆర్ఎస్ ఉన్న బీజేపీ వ్యతిరేకులు అలాంటి అవకా శం ఇవ్వలేదు. వారి రహస్య ఒప్పందం అమలు జరగలేదు ఇది ఆ ఒక్కరోజే కాదు పార్లమెంట్ ఎన్ని కల్లో చేతులెత్తిసి పార్టీని బీజేపీ కి సరెండర్ చేశారు. .ఆరోజు మేము మాట్లాడితే రాజకీయ విమర్శలు అన్నారు.కవిత నేరుగా అడుగుతున్నారు బీజేపీ ప్రత్యామ్యం అని ఎదుగుతున్న సందర్భంలో మనమే సరెండర్ చేస్తు న్నాం అని అడుగుతున్నారు.బీజేపీ అధ్యక్షుడు గా బండి సంజయ్ ఉన్నప్పుడు బిఆర్ఎస్, బిజెపి రాజకీయ అగ్రిమెంట్ ప్రకారం కేసీఆర్ సూచన మేరకే కిషన్ రెడ్డి అధ్యక్షుడు అయ్యారు. కిషన్ రెడ్డి కేసీఆర్ ప్రతిపాదించిన అధ్యక్షుడు కాదా.అని కేసీఆర్ బీజేపీ స్పందించాలి..దేశ బడ్జెట్ లో తెలం గాణకు రూపాయి ఇవ్వకపోతే , విభజన హామీలు అమలు కాక,సీలేరు ప్రాజెక్ట్ ఎత్తుకుపోతే ఎందుకు మౌనంగా ఉన్నారు.. రాష్ట్ర ప్రజలకు చెప్పాలి. దానినీ డైవర్షన్ చేయడానికి కేటీఆర్ చిట్ చాట్ చేశారు నేషనల్ హెరాల్డ్ పత్రిక పై ఈడి పేరుతో వేధింపులు జరుపుతున్న కేసు ఇది బీజేపీ వేధింపు కార్యక్రమం అన్నారు.

## వీణవంక ఎమ్మార్వోగా అంబటి రజిత



.జమ్మికుంట, మే 23 (నినాదం న్యూస్) : వీణవంక తహసిల్దార్ గా అంబటి రజిత శుక్రవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. సాధారణ బదిలీల్లో భాగంగా పెద్దపెల్లి జిల్లా నుండి బదిలీపై వచ్చిన రజిత శుక్రవారం బాధ్యతలు స్వీకరించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రజా ప్రభు త్వంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బం దులు లేకుండా సేవలు అందించడానికి మేము సిద్ధంగా ఉన్నామని మండల ప్రజలు ఏ సమస్య ఉన్న నేరుగా కార్యాలయంలోకి వచ్చి తనను సంప్రదించాలని ప్రజలకు సూచించారు. ప్రభుత్వ భూములను కబ్జా చేస్తే సహించేది లేదని రైతు సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తామని రైతులను ఎవరైనా మోసం చేస్తే కఠినంగా చర్యలు తీసుకుంటామని ఆమె పేర్కొన్నారు. కార్యాలయానికి వచ్చే బాధితులకు సిబ్బంది సహకరించి వారికి సేవలు అందించాలని సిబ్బందికి సూచించారు. రాజకీయ ఒత్తిళ్లకు భయపడకుండా చట్టానికి లోబడి ప్రజలకు సేవలు అందిస్తామని దళారులను నమ్మి ఎవరు మోస పోకూడదని ఆమె సూచించారు. నూతనంగా బాధ్యతలు తీసుకున్న తహసిల్దార్ రజితకు కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు.

## మహిళలు అన్ని రంగాల్లో భాగస్వాములు కావాలి

**-మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ అయాజ్**



.జమ్మికుంట, మే 23 (నినాదం న్యూస్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉమెన్ ఫర్ ట్రీస్ అమృత్ 2.0 లో భాగంగా మహిళలు అన్ని కార్యక్రమాలలో భాగస్వాములు అయి ఆర్థిక పురోగతిని సాధించాలని మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ ఆయాజ్ అన్నారు. శుక్రవారం జమ్మికుంట పట్టణంలోని నాయిని చెరువు ప్రాంతంలో మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ అయాజ్, మెప్మా డీఎంసీ శ్రీవాణి, మెప్మా ఇంచార్జి టి.ఎం.సి. జ్యోతి, సీ.ఎల్ ఆర్పీ మంజులలు పరిశీలించి, సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ అయాజ్, మెప్మా డీఎంసీ శ్రీవాణిలు మాట్లాడుతూ మహిళా సంఘంలోని సభ్యులు రానున్న వర్షాకాలంలో మొక్కలు నాటి, జియో ట్యాగ్ ద్వారా వాటిని విధిగా సంరక్షించాలన్నారు. మొక్కలు సక్రమంగా పెరిగే విధంగా పూర్తి భాధ్యత సంఘ సభ్యులదే ఉంటుందని అయన అన్నారు. వర్షాకాలంలో కానీ, చలి కాలంలో కానీ, ఎండ కాలంలో కానీ వాటిని సంరక్షించి, వాటి పరిరక్షించాలని అయన పిలుపు నిచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో రానున్న రోజుల్లో నాయిని చెరువును మినీ ట్యాంక్ బండ్ గా ఏర్పాటు చేయబోతున్నట్లు కమిషనర్ మహమ్మద్ అయాజ్ అన్నారు. ఈ కార్యక్రమంలో అర్పిలు, సంఘ సభ్యులు, ఈ ఈ శ్రీ కాంత్, పలువురు పాల్గొన్నారు.

## భవిష్యత్ తరానికి ప్రాథమిక విద్యే పునాది

**- కలెక్టర్ పమేళా సత్పతి**



కరీంనగర్, మే 23(నినాదం న్యూస్): పారమిత హెరిటేజ్ స్కూల్ కేంద్రంగా జరుగుతున్న గంగాధర మండల ప్రాథమిక ఉపాధ్యాయుల 5-రోజుల వృత్యంతర శిక్షణలో నాలుగవ రోజు కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించి ఉపాధ్యాయులు అందరూ శిక్షణలో నేర్చుకున్న అంశాలన్నింటిని పాఠశాలలలో అనుసరించాలని, తద్వారా నాణ్యమైన విద్యను అందిస్తూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల సంఖ్యను పెంపొందించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల అభివృద్ధి జరిగిందనే విషయాన్ని తల్లిదండ్రులకు చేరవేయాలని సూచించారు. "ప్రాథమిక విద్య దేశ భవిష్యత్తుకు పునాది" ఈ గురుతర బాధ్యతను గుర్తించి ఉపాధ్యాయులందరూ అంకిత భావం పనిచేయాలని సూచించారు. ఈ విద్యా సంవత్సరంలో మన జిల్లా ప్రాథమిక పాఠశాలల్లో వినూత్నమైన మార్పులకు శ్రీకారం చుట్టాలని దానికి ఉపాధ్యాయులు అందరూ సహకరించాలని కోరారు. అదేవిధంగా ప్రాథమిక స్థాయి శిక్షణా మాడ్యూల్ ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా క్వాలిటీ కోఆర్డినేటర్ కర్ర అశోక్ రెడ్డి , కోర్స్ డైరెక్టర్ ఎంఈఓ గంగాధర ఏనుగు ప్రభాకర్ రావు , పారమిత హెరిటేజ్ డైరెక్టర్ హనుమంతరావు, జిల్లా పరిశీలకు జె.వి శ్రీనివాస్, సంపత్, మండల రిసోర్స్ పర్సన్స్ శ్రీను రాధిక, ప్రశాంత్ ,శ్యాం కుమార్, మధు చంద్ర, చెన్నారెడ్డి, అనిల్ కుమార్ ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు అందరూ పాల్గొన్నారు.

## ఏక్తా యాత్ర విజయవంతం చేసిన హిందూ బంధువులకు ధన్యవాదాలు

**-బిజెపి కరీంనగర్ అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్**



కరీంనగర్, మే 23(నినాదం న్యూస్):హనుమాన్ జయంతి రోజున కేంద్ర మంత్రివర్యులు, కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన " హిందూ ఏక్తాయాత్ర " ను విజయవంతం చేసిన హిందూ బంధువులందరికీ, బిజెపి నాయకులు, కార్యకర్తలు అందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు బిజెపి కరీంనగర్ అసెంబ్లీ కన్వీనర్ దూబాల శ్రీనివాస్ తెలిపారు. కరీంనగర్లో 12 సంవత్సరాల క్రితం కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రారంభమైన హిందూ ఏక్తా యాత్రకు రాష్ట్రవ్యాప్తంగా ఎంతో గుర్తింపు , ప్రాధాన్యత వచ్చిందని తెలిపారు. ప్రతి ఏటా హనుమాన్ జయంతి రోజున కరీంనగర్ పట్టణంలో అత్యంత వైభవంగా హిందూ ఏక్తాయాత్ర నేడు హిందువుల సంఘటితశక్తి కి దిక్సూచిగా మారిందని పేర్కొన్నారు. 22న హనుమాన్ జయంతి రోజున హిందూ ఏక్తాయాత్ర ఎంతో వైభవంగా జరిగిందని , వర్షాన్ని లెక్కచేయకుండా అశేష సంఖ్యలో తరలివచ్చిన హిందూ బంధువుల రాకతో ఏక్తా యాత్ర గ్రాండ్ సక్సెస్ అయిందన్నారు. రాజకీయాలక తీతంగా ప్రజలు, హిందూ ధర్మం గురించి ఆలోచించే సమాజం, యువత స్వచ్ఛందంగా ఈ యాత్రలో పాల్గొన్నారని వారందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. యాత్ర విజయవంతం కోసం కృషిచేసిన బిజెపి నాయకులు కార్యకర్తలు అందరికీ యాత్రకు ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

## వ్యాపారులు నిబంధనలు అతిక్రమించొద్దు

- రైతులు ఎరువులు కొనేందుకు ఆధార్ తెచ్చుకోవాలి
- కలెక్టర్ పమేలా సత్పతి



.కరీంనగర్, మే 23(నినాదం న్యూస్): ఫర్టిలైజర్ వ్యాపారులు నిబంధనలు అతిక్ర మిస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ పమే లా సత్పతి పేర్కొన్నా రు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని గాంధీ రోడ్డు మార్గంలో పలు ఎరువుల దుకాణాలు, గోదాములను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులు పరిశీలించి విత్తనాల నిల్వ, అమ్మకాలకు సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. ఎలక్ట్రానిక్ పాయింట్ ఆఫ్ సేల్ మిషన్ ద్వారా మాత్రమే విక్రయించాలని డీలర్ కు సూచించారు. బ్లాక్ మార్కెటింగ్ ఆశ్రయించరాదని అన్ని ఎరువులు, విత్తనాలను గరిష్ట చిల్లర ధర ప్రకారమే విక్రయించాలని ఆదేశించారు. అవసరాన్ని బట్టి ఎరువులు నిల్వ చేసుకోవాలని సూచించారు. దుకాణంలో ఉన్న ఎరువులు, విత్తనాల ధరలతో బోర్డు ఏర్పాటు చేయాలన్నారు.రైతులు ఎరువులు కొనేందుకు ఆధార్ వెంట తెచ్చుకోవాలని.. పంట చేతికి వచ్చేవరకు రసీదును భద్రపరుచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ ఏడీఏ కె. రణధీర్ కుమార్, కరీంనగర్ అర్బన్ ఏవో ఎం. హరిత తదితరులు పాల్గొన్నారు.


## కరాటే మాస్టర్ ఎస్కే జలీల్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సన్మానం



జమ్మికుంట, మే 23 (నినాదం న్యూస్): హుజురాబాద్ పట్టణంలోని న్యూ కాకతీయ ఉన్నత పాఠశాలలో గ్లోబల్ ఫోటోకాన్ కరాటే అసోసియేషన్ కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షులు ఎస్కే జలీల్ ఆధ్వర్యంలో బెల్ట్ మెరిట్ టెస్టులో కరాటే విద్యార్థులు విజయం సాధించిన సందర్భంగా విద్యార్థులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఇట్టి సన్మాన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న హుజురాబాద్ టౌన్ సిఐ టీ కరుణాకర్, తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరాటే ను తన వృత్తిగా ఎంచుకొని ఎంతోమంది విద్యార్థుల ను తీర్చిదిద్దుతు వారి భవిష్యత్తుకు మంచి పునాది వేస్తున్న కృషీవలుడు కరాటే మాస్టర్ ఎస్కే జలీల్ అని మనస్ఫూర్తిగా అభినందించి నారు.కరాటే విద్యార్థులను మానసికంగా పరిపక్వత చెందే విధంగా తయారు చేయడమే కాకుండా వారిని శారీరకంగా దృఢంగా తయారు చేయడం అభినందనీయమని వారు కొనియాడారు. అంతేకా కుండా కరాటే పిల్లలలో ఆత్మ స్థైర్యాన్ని పెంపొందిస్తూ వారు సమాజంలోని ఏ సమస్యనైనా ఎదుర్కోవడానికి సంసిద్ధులుగా తీర్చిదిద్దుతుందని అన్నారు.ముఖ్యంగా ఆడపిల్లలు ధైర్యంగా ముందడుగు వేస్తూ తమను తాము రక్షించుకోవడానికి కరాటే దోహదపడుతుందని వారు విశ్వాసాన్ని వ్యక్తపరిచినారు. కార్యక్ర మంలో మాజీ సర్పంచ్ కొండా గణేష్,, అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ మాజీ అధ్యక్షులు ఖలీద్ హుస్సేన్ ,ప్రైవేట్ కాలేజ్ ప్రిన్సిపాల్ పెండ్యాల రాజిరెడ్డి, కరాటే అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు అంబాల ప్రభాకర్ , బత్తుల రాజ్కుమార్, టి.గోపాల్, కరాటే మాస్టర్లు ఎస్కే జానీ,శ్రీనాథ్ విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు.

## మహిళా పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ

**-పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఐపీఎస్**



.కరీంనగర్, మే 23(నినాదం న్యూస్): కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ గారు శు క్రవారంనాడు కరీంనగర్ మహిళా పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ , పోలీస్ స్టేషన్ సిబ్బందితో మాట్లాడి, రికార్డులను పరిశీలించి, వాటిని సక్రమంగా నిర్వహించాలని సూచించారు. బాధితులకు మహిళా పోలీస్ స్టేషన్ లో అందించే సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న కేసులను సమీక్షించారు. వాటికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. త్వరితగతిన వాటిని పూర్తి చేయాలని ఆదేశించారు. కేసుల వివరాలను పరిశీలించిన ఆయన, నిందితులకు శిక్షలు పడేలా కృషి చేయాలని అన్నారు. బాధితులకు భూమిక ద్వారా అందించే కౌన్సిలింగ్ సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. రానున్న లోక్ అదాలత్ లో రాజీపడేందుకు వీలున్న కేసులను గుర్తించి వాటిని పూర్తి స్థాయిలో పరిష్కరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో టౌన్ ఏసీపీ వెంకటస్వామి, ఇన్‌స్పెక్టర్ శ్రీలత తో పాటు ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## పేదలకు సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించడమే ప్రభుత్వ లక్ష్యం





.జమ్మికుంట, మే 23 (నినాదం న్యూస్): కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ఆరోగ్యం పట్ల,పరిస్థితి బాగోలేక ఇబ్బందుల పాలైనవారికి సీఎంరిలీఫ్ ఫండ్ చెక్కుల ద్వారా ఆదుకుంటుందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.శుక్రవారం హుజురాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జమ్మికుంట పట్టణ,మండల,వీణవంక, ఇళ్ళందకుంట మండలాలకు చెందిన 86 మంది లబ్దిదారులకు 30,44,000/- విలువ చేసే చెక్కులను లబ్దిదారులకు అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ లబ్ధిదారులు చెక్కులను వెంటనే బ్యాంక్ లో డిపాజిట్ చేసుకోవాలని,తమ దగ్గరికి వచ్చిన వెంటనే చెక్కులను పంపిణీ చేస్తున్నామని అన్నారు.రాజకీయాలతో సంబంధం లేకుండా అర్హులైన ప్రతి లబ్ధిదారునికి అందజేస్తామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పేద ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని అందించడానికి ప్రభుత్వ హాస్పిటల్స్ లో అన్ని సౌకర్యాలు కల్పించామని వారు ముఖ్యంగా గర్భిణీ స్త్రీలకు మెరుగైన సేవలు ప్రభుత్వ హాస్పిటల్ లో అందిస్తున్నామని ఎమర్జెన్సీ కేసులను కూడా డాక్టర్లు అందుబాటులో ఉండి సేవలు అందిస్తున్నారని వాటిని ప్రజల సద్వినియోగం చేసుకోవాలని ప్రణవ్ సూచిం చారు.ఈ కార్యక్రమంలో జమ్మికుంట, వీణవంక, ఇళ్ళంధ కుంట మండలాలకు చెందిన మండల అధ్యక్షులు సుంకరి రమేష్ పరశురామారావు పెద్ది కుమార్ పూదరి రేణుక శివకుమార్ గౌడ్ తోట స్వప్న కొల్లూరి కిరణ్,పట్టణ అధ్యక్షుడు,ఇళ్ళందకుంట దేవాలయ చైర్మెన్ ఇంగిలే రామారావు యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్లపల్లి నాగరాజు పలువు రు ఆలయ, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్లు,సీనియర్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల శిక్షణ శిబిరాన్ని సందర్శించిన డిఆర్పి తాళ్ల తిరుపతి



.జమ్మికుంట, మే 23 (నినాదం న్యూస్): ఉపాధ్యాయులకు వృత్యాంతర శిక్షణలో భాగంగా కెపాసిటీ బిల్డింగ్ ఫర్ ప్రైమరీ లెవెల్ టీచర్స్ 5 రోజుల శిక్షణ శిబిరాన్ని జమ్మికుంట మండల కార్యక్రమాన్ని జిల్లా పరిశీలకులు తాళ్ల తిరుపతి సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ వేసవిలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమం ఆవశ్యకతను తెలియజేస్తూ శిక్షణలో తీసుకున్నటువంటి మెలకువలను పాటిస్తూ ప్రభుత్వ పాఠశాలలో గుణాత్మక విద్యను విద్యార్థులకు అందించి కనీస అభ్యసన సామర్థ్యాలను సాధించాలని సూచించారు. అనంతరం మండల విద్యాధికారి మంతెన హేమలత మాట్లాడుతూ ఉపాధ్యాయులు గ్రామాలలో తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేసి, బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించి పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎం ఆర్ పి లు ఎండి. రజాక్ పాషా రాహుల్ .వేణుగోపాల్, రాజు, శ్రీనివాస్, సరిత, ప్రవీణ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు .

## రైతులకు కల్తీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు



.జమ్మికుంట, మే 23 (నినాదం న్యూస్): వీణవంక పోలీస్ స్టేషన్ లో విత్తనాలు ఎరువులు విక్రయించే దుకాణ యజమా నులతో ట్రైనీ ఎస్ఐ సాయి కృష్ణ వ్యవసాయ అధికారితో కలిసి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ, జమ్మికుంట రూరల్ సీఐ కిషోర్ ఆదేశాల మేరకు మండలంలోని పలు విత్తన ఎరువుల దుకాణాల డీలర్ల తో సమావేశం నిర్వహించడం జరిగిందని తెలిపారు. రైతులకు నకిలీ విత్తనాలు ఎరువులు అమ్మితే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని నకిలీ విత్తనాలు అమ్మడానికి ఎవరు ప్రయత్నం చేయకూడదని గుర్తు తెలియని వ్యక్తులకు పురుగుల మందులు అమ్మకూడదని వారికి సూచించారు. పురుగుల మందులు విక్రయించేట ప్పుడు రైతుకు సంబంధించిన ఆధార్ పాస్ బుక్ జిరాక్స్ ఫోన్ నెంబర్ తీసుకొని రిజిస్టర్లో నమోదు చేయాలని వారికి సూచించారు. అంతే కాకుండా వారికి అమ్ముతున్న విత్తనాలకు సంబంధించి లాట్ నెంబర్ బీసీ నెంబర్ సరిగా చూసి అందించాలని సరైన లైసెన్స్ ఉన్నవారే అమ్మకాలు నిర్వహించాలని తెలిపారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా క్రయవిక్రయాలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో పలువురు విత్తన కమిటీ డీలర్లు వ్యవసాయ శాఖ అధికారి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉరేసుకొని ఒకరి ఆత్మహత్య

మల్యాల, మే 23 (నినాదం న్యూస్): మండల కేంద్రానికి చెందిన బోదాస్ శంకర్( 37) శుక్రవారం దాదాపు మధ్యాహ్నం సమయంలో తన ఇంట్లో ఎవరు లేని సమయంలో ఇంటి పైకప్పు రాడుకు చీరతో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.మృతుని బంధువులు ఎవరు అందుబాటులో లేకపోవడంతో ఎవరు ఫిర్యాదు చేయలేదు మృతుడి బంధువులకు సమాచారం తెలిపి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జగిత్యాల ఏరియా ఆసుపత్రి మార్చురికి తరలించనైనది మృతునికి భార్య కొడుకు కూతురు ఉన్నారు .అతడి బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం జరుగుతుందని మల్యాల ఎస్ఐ నరేష్ తెలిపారు.

## ఆపరేషన్ సింధూర్ విజయం సైనికులదే

- భారత సైన్యానికి అండగా ప్రధాని మోడీ
- బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి
- ఘనంగా తిరంగా యాత్ర




.జమ్మికుంట, మే 23 (నినాదం న్యూస్) : ఆపరేషన్ సిందూర్ పేరు మీద పాకిస్తాన్ లోని ఉగ్రవాద స్థావరాలను నేలమట్టం చేసి,వందలాది మంది ఉగ్రవాదులను అంతమొందించి, భారతదేశ శక్తి సామర్థ్యాలను ప్రపంచానికి చాట "చెప్పిన భారత సైనికులకు మద్దతుగా జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తా నుండి మోత్కులగూడెం చౌరస్తా వరకు తిరంగా ర్యాలీ (జాతీయ జెండాలతో) బిజెపి నాయకులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బిజెపి జిల్లా అధ్యక్షు డు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ,కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆపరేషన్ సింధూర పేరిట ఉగ్రవాదులను అంతమొందిం చడమే కాకుండా వారి స్థావరాలను ధ్వంసం చేసి భారతదేశ శక్తి సామర్థ్యాలను తెలియజేసిన సైనికులకు మద్దతుగా జమ్మికుంట పట్టణంలోని స్థానిక గాంధీ చౌరస్తా నుండి మోత్కులగూడెం చౌరస్తా వరకు వందలాదిమంది బిజెపి నాయకులు జాతీయ జెండా చేత పట్టుకొని ర్యాలీ నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు. ఉగ్రవాద ముఠాను అంతమొందించడంలో భారతదేశ సైనికులు చూపిన వీరోచిత పోరాటానికి మద్దతుగా ఈ ర్యాలీని నిర్వహించడం జరిగిందని, ఆపరేషన్ సింధూరం ద్వారా భారతదేశ శక్తి సామర్థ్యాలు ప్రపంచంలో ఉన్న అన్ని దేశాలకు తెలిసిందని పేర్కొన్నారు. ప్రతిక్షణం భారతీయుల రక్షణ కోసం బార్డర్లో కాపలాగా ఉన్న సైని కులకు ఎల్లవేళలా సంపూర్ణ మద్దతు ఉంటుందని ప్రకటిం చారు. సైనికులకు మద్దతుగా భారత దేశ పౌరులు అండగా నిలవాలని భారత జాతీయ జెండాను చూస్తే ఉగ్రవాదుల్లో భయం కలిగేలా భారత ప్రభుత్వం చేస్తున్న చర్యలను ప్రపంచ దేశాలు అభినంది స్తున్నారని వారు పేర్కొన్నారు. భారత ప్రభుత్వానికి ప్రజల అండ దండలతో పాటు ఆ భగవంతుని ఆశీస్సులు కూడా ఉన్నాయని భారతదేశం వైపు ఏ ఉగ్రవాద సంస్థ అయినా చూడాలంటే వెన్ను లో వణుకు పుట్టాలని నరేంద్ర మోడీ పేరు చెబితే పాకిస్తాన్లో గజగ జ వణికి పోతున్నారని వారు అన్నారు.బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్ జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు మండల అధ్యక్షుడు సంపెల్లి సంపత్ రావు మాజీ జెడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యామ్ నాయకులు పల్లపు రవి మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్ పాల్గొన్నారు.

## కమలాపూర్‌లో కాంగ్రెస్ సంస్థాగత సన్నాహక సమావేశం

**-రాష్ట్ర పరిశీలకులు మక్సూద్ అహ్మద్, వినయ్ రెడ్డి, ప్రణవ్**

జమ్మికుంట, మే 23 (నినాదం న్యూస్):పార్టీలో కష్టపడ్డ ప్రతి ఒక్క కార్యకర్తకు తగిన గుర్తింపు ఉంటుందని కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి బలమని కాంగ్రెస్ రాష్ట్ర పరిశీలకులు మక్సుద్ అహ్మద్,వినయ్ రెడ్డి అన్నారు.శుక్రవారం రోజున కమలాపూర్ మండల కేంద్రంలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్ అధ్యక్షతన పార్టీ సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్,కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రదేశ్ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు ఈ సన్నాహక సమావేశాన్ని నిర్వహించామని అన్నారు.ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్,మండల స్థాయి,గ్రామ శాఖ అధ్యక్షుల పోటీకి పలువురు దరఖాస్తులు ఇవ్వగా వాటిని పరిశీలిస్తమని అన్నారు.అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ పార్టీ నిర్ణయాలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని,ఎవరైనా ధిక్కరిస్తే ఇకపై ఉపేక్షించేది లేదని,క్రమ శిక్షణ గల నాయకులు కాంగ్రెస్ పార్టీలో ఉన్నారని,దశల వారీగా ప్రతీ ఒక్కరికీ అవకాశం వస్తుందని,ఓపికగా ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల స్థాయి,గ్రామస్థాయి నాయకులు,చైర్మెన్,డైరెక్టర్లు పాల్గొన్నారు.

# జోష్ మీదున్న సీనియర్ నాయికలు..



సిల్వర్ స్క్రీన్ మీద ఫ్రెష్ టాలెంట్‌కి ఉన్నంత క్రేజ్ సీనియర్లకు ఉండదనే మాట ఫేడవుట్ అవుతోంది. కోలీవుడ్‌లో ఆ ఇద్దరినీ చూసిన వారు మాత్రం.. వాళ్లు పేరుకే సీనియర్లు.. వాళ్లకున్న క్రేజ్‌తో పోలిస్తే జూనియర్లు అసలు దరిదాపుల్లో కూడా నిలవలేకపోతున్నారని మాట్లాడుకుంటున్నారు. ఇంతకీ వారెవరో మీకో ఐడియా వచ్చేసినట్టేగా.. సిల్వర్ స్క్రీన్ మీద ఫ్రెష్ టాలెంట్‌కి ఉన్నంత క్రేజ్

## బేబీ అంటూ త్రిష హల్‌చల్..

సీనియర్లకు ఉండదనే మాట ఫేడవుట్ అవుతోంది. కోలీవుడ్‌లో ఆ ఇద్దరినీ చూసిన వారు మాత్రం.. వాళ్లు పేరుకే సీనియర్లు.. వాళ్లకున్న క్రేజ్‌తో పోలిస్తే జూనియర్లు అసలు దరిదాపుల్లో కూడా నిలవలేకపోతున్నారని మాట్లాడుకుంటున్నారు. ఇంతకీ వారెవరో మీకో ఐడియా వచ్చేసినట్టేగా.. ఒకటా రెండా? బ్యాక్ టు బ్యాక్ రిలీజులతో ఫ్యాన్స్ ని ఉక్కిరిబిక్కిరి చేసేస్తున్నారు త్రిష. మొన్నటికి మొన్ననే ఒకటికి రెండు రిలీజులు చూశారు. అజిత్‌తో విడాముయర్చి క్లిక్ కాకపోయినా, గుడ్ బ్యాడ్ అగ్లీ మాత్రం గట్టెక్కించేసింది. ఇప్పుడు థగ్‌లైఫ్‌లో షుగర్ బేబీ అంటూ హస్కీగా మారిపోయారీ బ్యూటీ. ఉలగనాయగన్‌తో జోడీ కడుతూ, మణిరత్నంతో బ్యాక్ టు బ్యాక్ లు చేస్తూ ఫుల్ జోష్ లో ఉన్నారు త్రిష. సేమ్ టు సేమ్ నయన్ విషయంలోనూ ఇదే జోరు కనిపిస్తోంది. సంక్రాంతికి రఫ్ఫాడించేస్తాం అంటూ రీసెంట్‌గా అనిల్ రావిపూడితో కలిసి తెలుగులో మాట్లాడుతూ హల్‌చల్ చేశారు నయన్. ఓ వైపు తమిళనాడులో లేడీ ఓరియంటెడ్ లు, మరోవైపు అవకాశం దొరికినప్పుడల్లా కంటెంట్ డ్రైవ్ చేసే ప్రాజెక్టులు, ఛాన్స్ వస్తే స్టార్ హీరోల లతో బిజీ బిజీగా కనిపిస్తున్నారు నయన్. రోల్స్ కి తగ్గట్టు తనను తాను మలచుకుంటూ దూసుకుపోతున్నారు.




## రాత్రి పూట వెల్లుల్లి తింటే ఆరోగ్యానికి ఎన్ని లాభాలో..



వెల్లుల్లిని రాత్రి పడుకునే ముందు తింటే మన శరీరానికి ఎన్నో లాభాలు కలుగుతాయి. వెల్లుల్లిలో ఉండే సహజ గుణాలు శరీరాన్ని శుభ్రం చేసి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. పచ్చి వెల్లుల్లి మన శరీరాన్ని, మనసును రిలాక్స్ చేస్తుంది. ఒత్తిడిని తగ్గించి నిద్ర సమస్యలను దూరం చేస్తుంది. మెదడు నాడీ వ్యవస్థపై మంచి ప్రభావం చూపి గాఢమైన నిద్ర పట్టేలా చేస్తుంది. నిద్రలేమితో బాధపడే వారికి ఇది చాలా ఉపయోగపడుతుంది. వెల్లుల్లి శరీరంలోని గ్లూకోజ్ స్థాయిలను బ్యాలెన్స్ చేస్తుంది. ఇన్సులిన్ పనితీరును మెరుగుపరుస్తుంది. షుగర్ ఉన్నవారికి ఇది సహజ ఔషధంలా పని చేస్తుంది. రోజూ తగిన మోతాదులో తీసుకుంటే రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి. పచ్చి వెల్లుల్లి తినడం వల్ల అధిక కొలెస్ట్రాల్ సమస్య తగ్గుతుంది. ఇది చెడు కొలెస్ట్రాల్ ను తగ్గించి శరీరానికి అవసరమైన మంచి కొలెస్ట్రాల్ ను పెంచుతుంది. దీనివల్ల గుండె జబ్బుల నుంచి రక్షణ లభిస్తుంది. వెల్లుల్లిలో యాంటీబాక్టీరియల్, యాంటీవైరల్, యాంటీఫంగల్ గుణాలు ఉంటాయి. ఇవి శరీరాన్ని రోగాల నుంచి కాపాడతాయి. తరచుగా జలుబు, దగ్గు, జ్వరం వచ్చే వారికి ఇది ఒక రక్షణ కవచంలా పని చేస్తుంది. పచ్చి వెల్లుల్లి శరీరంలోని కొవ్వును వేగంగా కరిగించడానికి సహాయపడుతుంది. ఇది మెటబాలిజంను పెంచి బరువు తగ్గాలనుకునే వారికి ఉపయోగపడుతుంది. ఆకలిని నియంత్రించడం వల్ల ఎక్కువగా తినే అలవాటు తగ్గుతుంది. ప్రతిరోజూ రాత్రి పడుకునే ముందు ఒకటి లేదా రెండు వెల్లుల్లి రెబ్బలు తినడం వల్ల మన ఆరోగ్యానికి ఎన్నో లాభాలు కలుగుతాయి. ఇది పూర్తిగా సహజమైన పద్ధతి. అయితే ఏవైనా అనూహ్య లక్షణాలు కనిపిస్తే వెంటనే నిపుణుల సలహా తీసుకోవాలి.

# అధిక బరువు తగ్గలేక అవస్థలా..?

### ఈ చిన్న వ్యాయామంతో ఈజీగా తగ్గొచ్చు!



ప్రపంచ వ్యాప్తంగా అనేక మందిని వేధిస్తున్న సమస్యల్లో అధిక బరువు ఒకటి. ఇది బాధిత వ్యక్తుల జీవనశైలిపై తీవ్ర ప్రభావం చూపుతోంది. అనారోగ్యాలకు కారణం అవుతోంది. స్ట్రోక్, గుండె జబ్బులు వంటివి కూడా దీంతో ముడిపడి ఉన్నందున అధిక బరువు లేదా ఊబకాయం సమస్యను దూరం చేసుకోవడానికి ప్రయత్నిస్తుంటారు బాధితులు. జిమ్‌లో కసరత్తులకోసం వేలల్లో ఖర్చు పెడుతుంటారు. అయితే అంత రిస్క్ లేకుండానే ఈ సమస్యను దూరం చేసుకునే అద్భుతమైన ట్రిక్ ఒకటి ఉందంటున్నారు ఫిట్‌నెస్ నిపుణులు. అదే స్కిరీప్పింగ్. నిపుణుల ప్రకారం.. స్కిప్పింగ్ (Rope jumping) కూడా అధిక బరువును తగ్గించే అత్యంత ప్రభావవంతమైన కార్డియో వ్యాయామాలలో ఒకటి. ఎందుకంటే ఇది గంటకు 600-1000 కేలరీలను బర్న్ చేయగలదు. కాబట్టి బరువు తగ్గాలంటే జిమ్‌కే వెళ్లాల్సిన అవసరం లేదు. ఇంట్లో ఉండి కూడా రోజూ స్కిప్పింగ్ ప్రాక్టీస్ చేయడం ద్వారా బరువు తగ్గవచ్చు. అయితే శరీర బరువు, వ్యాయామ తీవ్రత, స్కిప్పింగ్ చేసే సమయాన్ని బట్టి కూడా ఇది ఆధారపడి ఉంటుందని ఫిట్‌నెస్ నిపుణులు చెబుతున్నారు. స్కిప్పింగ్ శరీరానికి మంచి వ్యాయామమే కాకుండా హార్ట్‌రేట్‌ను పెంచుతుంది, జీవక్రియను వేగవంతం చేస్తుంది. కొవ్వు కరిగించడంలో సహాయపడుతుంది. ఇది శరీరంలోని దాదాపు అన్ని కండరాలను, ముఖ్యంగా కాళ్లు, చేతులు, భుజాలు, కోర్ కండరాలను బలంగా మార్చడంతోపాటు కేలరీలను వేగంగా బర్న్ చేస్తుంది. బాడీ బ్యాలెన్సింగ్‌కు, రక్తప్రసరణలో మెరుగుదలకు ప్రేరణగా నిలుస్తుంది. అందుకే రోజూ 10 నుంచి 20 నిమిషాలు స్కిప్పింగ్ చేయడంవల్ల 8 వారాలలో శరీరంలో కొవ్వుశాతం చాలా వరకు తగ్గిపోయి అధిక బరువు తగ్గుతారు. స్కిప్పింగ్‌తోపాటు ఫైబర్ అధికంగా ఉండే ఆహారాలు, తాజా పండ్లు, కూరగాయలు, తృణ ధాన్యాలు, గుడ్డు తెల్లసొన, చికెన్, చేపలు, గింజలు, అవకాడో వంటివి డైట్‌లో చేర్చుకొని మితంగా తింటూ ఉండాలి.

# బ్యాక్ పెయిన్ వేధిస్తోందా..?


## నాలుగు వారాలు ఇలా చేస్తే రమ్మన్నారాదు!



ప్రస్తుతం అనేకమందిని వేధిస్తున్న సమస్యల్లో వెన్ను లేదా నడుము నొప్పి(back pain) ఒకటి. భారత దేశంలో అయితే ప్రతీ 100 మందిలో 48 మంది ఈ సమస్యతో అవస్థలు పడుతున్నట్లు అధ్యయనాలు పేర్కొంటున్నాయి. నిశ్చల జీవనశైలి, ఆహారపు అలవాట్లతోపాటు పలు అనారోగ్యాలు ఇందుకు కారణం అవుతున్నాయి. వెన్నునొప్పి సమస్యతో బాధపడేవారు కొన్ని రకాల వ్యాయామాలు పాటించడం ద్వారా ఆ సమస్య దూరం అవుతుందని, ముఖ్యంగా 4 వారాలపాటు పైలేట్ కోర్ వ్యాయామాలు చేయడం ద్వారా వెన్నునొప్పిని సమస్యను 58% వరకు తగ్గించవచ్చునని ఇటీవలి అధ్యయనం వెల్లడించింది. వాస్తవానికి పైలేట్స్ వ్యాయామాలు కోర్ స్థిరత్వం, శరీర సమతుల్యత, కంట్రోలింగ్ బాడీ మూమెంట్స్‌పై ఫోకస్ చేస్తాయి. కాబట్టి ఇవి దీర్ఘకాలిక వెన్ను నొప్పినీ కారణమయ్యే కండరాల అసమతుల్యతను, బలహీనతలను సరిచేయడంలో సహాయపడతాయని ఆర్థోపెడిక్ నిపుణులు సైతం పేర్కొంటున్నారు. అంతేకాకుండా ఈ వ్యాయామాలు వెన్నెముక కండరాలను లక్ష్యంగా చేసుకొని, కటి ప్రాంతానికి సపోర్ట్‌ను మెరుగుపరుస్తాయి. అట్లనే శరీర సౌలభ్యం కదలికల సామర్థ్యాన్నిపెంచుతాయి. దీంతోపాటు కోర్ వ్యాయామాల మెరుగైన భంగిమ, కదలికలలో స్టిఫ్‌నెస్‌ను నివారించడం వల్ల ఆత్మవిశ్వాసాన్ని కూడా పెంచుతుందంటున్నారు నిపుణులు. లంబోపెల్విక్ స్థిరత్వాన్ని మెరుగుపరిచే కండరాలైన ట్రాన్స్‌వర్స్ అబ్డామినిస్, మల్టిఫిడస్, డయాఫ్రాగమ్, అలాగే పెల్విక్ ఫ్లోర్ కండరాలను కూడా కోర్ వ్యాయామాలు బలోపేతం చేస్తాయి. అంటే వెన్నెముకను స్థిరంగా ఉంచడంలో, కటి ప్రాంతంపై ఒత్తిడిని తగ్గించడంలో ఇవి కీలక పాత్ర పోషిస్తాయి. కాబట్టి ఈ ఎక్సర్‌సైజ్‌లు చేస్తే బ్యాక్ పెయిన్ తిరిగి రమ్మన్నా రాదని కొందరు చమత్కరిస్తుంటారు. అంతేకాకుండా కోర్ వ్యాయామాలు దీర్ఘకాలిక వెన్నునొప్పి ఉన్నవారికి నాలుగు వారాల్లోనే గణనీయమైన ఉపశమనాన్ని కలిగిస్తాయని కూడా వైద్య నిపుణులు చెబుతున్నారు.

# పంటి నొప్పితో బాధపడుతున్నారా..

## ఈ ఆహారాలకు చెక్ పెట్టకపోతే అంతే సంగతి..?



కొన్ని ఆహారాలను తినడం వల్ల పంటి నొప్పి వస్తుంది.. మీరు నొప్పిని అనుభవిస్తుంటే.. మీరు ఏమి తింటున్నారో.. ఏమి తాగుతున్నారో పరిగణనలోకి తీసుకోవడం చాలా ముఖ్యం. ఎందుకంటే కొన్ని ఆహారాలు పంటి నొప్పిని తీవ్రతరం చేస్తాయి లేదా ప్రేరేపిస్తాయి. ఉదాహరణకు.. ఆమ్ల, కారంగా లేదా చక్కెర కలిగిన ఆహారాలు సున్నితమైన దంతాలు, చిగుళ్ళను చికాకుపెడతాయి. కొన్ని ఆహారాలు పంటి నొప్పిని ఎందుకు తీవ్రతరం చేస్తాయో లేదా ప్రేరేపించవచ్చో నిపుణులు చెప్పిన విధానం ఓసారి చూద్దాం..

**ఆమ్ల ఆహారాలు:** సిట్రస్ పండ్లు, వెనిగర్ ఆధారిత ఆహారాలు అండ్ కార్బోనేటేడ్ పానీయాలు దంతాల ఎనామిల్‌ను క్షీణింపజేస్తాయి. దీనివల్ల దంతాలు క్షయం, సున్నితత్వానికి గురవుతాయి. కారంగా, ఉప్పగా ఉండే ఆహారాలు: ఇవి చిగుళ్ళను చికాకుపెడతాయి. పంటి నొప్పిని మరింత తీవ్రంగా చేస్తాయి.

**చక్కెర ఆహారాలు:** జిగటగా లేదా నమలడానికి కష్టంగా ఉండే చక్కెర ఆహారాలు ఫలకం ఏర్పడటానికి దోహదం చేస్తాయి. ఇది దంత క్షయం, పంటి నొప్పులకు దారితీస్తుంది.

**వేడి లేదా చల్లని ఆహారాలు:** అధిక ఉష్ణోగ్రతలు సున్నితమైన దంతాలను చికాకుపెడతాయి. నొప్పిని మరింత తీవ్రతరం చేస్తాయి.

పంటి నొప్పిని తగ్గించడానికి సహాయపడే ఆహారాలు:


**మృదువైన, చప్పగా ఉండే ఆహారాలు:**
పెరుగు, మెత్తని బంగాళాదుంపలు లేదా ఉడికించిన కూరగాయలు వంటి సులభంగా నమలగల ఆహారాలు సున్నితమైన దంతాలపై మృదువుగా ఉంటాయి.

**గది ఉష్ణోగ్రత లేదా గోరువెచ్చని ఆహారాలు:**
మీ దంతాలలోని నరాలను మరింత చికాకు పెట్టే తీవ్రమైన ఉష్ణోగ్రతలను నివారించండి.

**హైడ్రేషన్:**
నీరు పుష్కలంగా తాగడం వల్ల మీ నోటిని తేమగా ఉంచుకోవచ్చు. నోరు పొడిబారకుండా నిరోధించవచ్చు. ఇది పంటి నొప్పిని మరింత తీవ్రతరం చేస్తుంది.

**గమనించడం ముఖ్యం:**
పంటి నొప్పికి వివిధ కారణాలు ఉండవచ్చు. వాటిలో కావిటీస్, చిగుళ్ల వ్యాధి లేదా శరీరంలోని ఇతర ప్రాంతాల నుండి వచ్చే నొప్పి కూడా ఉండవచ్చు. గృహ నివారణలు తాత్కాలిక ఉపశమనాన్ని అందించగలవు. కానీ సరైన రోగ నిర్ధారణ, చికిత్స కోసం దంతవైద్యుని సందర్శన చాలా అవసరం. చికిత్స చేయకుండా వదిలేస్తే పంటి నొప్పిని విస్మరించడం వల్ల మరింత తీవ్రమైన దంత సమస్యలు వస్తాయి. కొన్ని ఆహారాలు పంటి నొప్పికి దోహదం చేస్తాయి లేదా తీవ్రతరం చేస్తాయి, కానీ మీరు నిరంతర నొప్పిని ఎదుర్కొంటుంటే సరైన రోగ నిర్ధారణ, చికిత్స ప్రణాళిక కోసం దంతవైద్యుడిని సంప్రదించడం కూడా ముఖ్యం.

## బెంగళూరులో యాపిల్ కొత్త స్టోర్ ఏర్పాటు



గ్లోబల్ టెక్ దిగ్గజం యాపిల్ ఇప్పటికే భారత్‌లో రెండు స్టోర్లను నిర్వహిస్తోంది. ఇటీవల కంపెనీ ఆర్థిక ఫలితాల సందర్భంగా కంపెనీ సీఈఓ టిమ్ కుక్ భారత్‌లో మరో నాలుగు కొత్త యాపిల్ స్టోర్లు ఏర్పాటు చేస్తామని, అవి బెంగళూరు, పూణె, ఢిల్లీ-ఎన్‌సీఆర్, ముంబైలలో ఉంటాయని చెప్పారు. అయితే, ఎప్పుడు, ఏ నగరంలో స్టోర్లను ప్రారంభిస్తారనే విషయంపై స్పష్టత ఇవ్వలేదు. అయితే, తాజాగా బెంగళూరు స్థిరాస్తి రంగ వర్గాలు యాపిల్ బైతారాయణపురలోని ఫీనిక్స్ మాల్ ఆఫ్ ఆసియాలో యాపిల్ స్టోర్ ప్రారంభిస్తోందని సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్‌లో వెల్లడించా యి. దీనిపై యాపిల్ అధికారికంగా స్పందించకపోయినప్పటికీ, నార్త్ బెంగళూరులోని మరికొన్ని రియల్ ఎస్టేట్ వర్గాలు ధృవీకరించాయి. ప్రస్తుతం యాపిల్ దేశీయంగా ముంబైలోని బాంద్రా కుర్లా కాంప్లెక్స్‌లో, ఢిల్లీలోని సాకెత్‌లలో రెండు స్టోర్లను నిర్వహిస్తోంది. గణాంకాల ప్రకారం, ఈ రెండు స్టోర్లు నెలకు రూ. 22,000-25,000 కోట్ల వరకు ఆదాయం సంపాదిస్తున్నాయి. భారత్‌లో యాపిల్ చేపడుతున్న విస్తరణ కారణంగా ఈ ఏడాది తొలి త్రైమాసికం నాటికి కంపెనీ మార్కెట్ వాటా గతేడాదితో పోలిస్తే 23 శాతానికి పైగా పెరిగింది. దీనివల్ల చైనా, అమెరికా, జపాన్ తర్వాత భారత్ నాలుగో అతిపెద్ద మార్కెట్‌గా మారింది.

### మన దగ్గర ఉచితంగా దొరికే జోలా..

ఫ్యాషన్ ప్రపంచంలో ఎన్నో రకాలైన డిజైన్లు, మోడల్స్ నిత్యం చూస్తుంటాం. అయితే, తాజాగా ఓ బ్యాగు డిజైన్, దాని ధరపై నెట్టింట విపరీతంగా చర్చ నడుస్తోంది. ఎందుకంటే.. ఆ బ్యాగును మన దేశంలో చీప్‌గా చూస్తుంటాం. కిరణా వస్తువులు, మార్కెట్‌లో కూరగాయలకు, ప్రయాణాల్లో స్నాక్స్ వంటివి పెట్టుకోడానికి వాడుతుంటాం. అలాంటి బట్టతో తయారుచేసే జోలా బ్యాగు ఇప్పుడు లగ్జరీ వస్తువుగా మారింది. మార్కెట్‌లో రూ.50 నుంచి రూ.100 దొరికే ఈ బ్యాగు ధర ఏకంగా రూ.4000లకు చేరింది. మీరు కూడా షాక్ అవుతున్నారా? అయితే, ఈ ధర మన దగ్గర కాదులేండి. అమెరికాకు చెంది న లగ్జరీ స్టోర్ నార్డ్‌స్ట్రోమ్ Nordstrom వెబ్‌సైట్‌లో ఈ బ్యాగు ధర 48 డాలర్లుగా ఉంది. అంటే మన కరెన్సీలో రూ.4,228. జపనీస్ బ్రాండ్ ప్యూబ్కో ఈ జోలాను 'ఇండియన్ సావనీర్ బ్యాగ్'గా పేరు మా ర్చింది. ఇక డిజైన్ విషయానికొస్తే, ప్రాథమిక తెల్లటి కాటన్ బ్యాగ్‌పై 'రమేష్ స్పెషల్ నామ్‌కీన్', 'చేతక్ స్వీట్స్' వంటి హిందీ టెక్స్ట్ ఉంది. ఇక ఇది కాస్తా సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. దీనిపై భారతీయులు రకరకాలుగా చర్చిస్తున్నారు.. 'ఇలాంటివి మా ఇంట్లో పది ఉన్నాయ్. అమ్మకానికి పెట్టాలా?' అంటూ కొందరు, 'జోలా మాఫియా విదేశీ బ్రాండ్లు మన సంస్కృతిని ఎలా వ్యాపారంగా మార్చుతున్నాయో చూడండి!' అంటూ మరికొందరు కామెంట్లు పెడుతున్నారు. కాగా, ఇలా మన దగ్గర చాలా సాధారణమై వస్తువులను విదేశాల్లో లగ్జరీ వస్తువులుగా విక్రయిచటం ఇది మొదటిసారి కాదు. గతంలో బాలెన్సియాగా వంటి లగ్జరీ బ్రాండ్లు భారతీయ స్టైలాలతో పోలిక కలిగిన బ్యాగ్‌ల ను రూ.1.5 లక్షల ధరకు విక్రయించి, భారతీయుల మధ్య నవ్వులపాలయ్యాయి.

## నినాదం మార్కెట్ NINADAM MARKET

# ప్రభుత్వానికి ఆర్బీఐ రూ.2.70 లక్షల కోట్ల డివిడెండ్..

ఈసారి ప్రభుత్వానికి కొత్త రికార్డు డివిడెండ్ చెల్లించాలని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిర్ణయించింది. నివేదిక ప్రకారం, RBI 2024-25 ఆర్థిక సంవత్సరానికి ప్రభుత్వానికి రూ.2.69 లక్షల కోట్ల డివిడెండ్‌ను బదిలీ చేస్తుంది. అంతకుముందు సంవత్సరం (2023-24)లో ఇది రూ. 2.1 లక్షల కోట్ల డివిడెండ్ చెల్లించింది. అయితే, ఈసారి డివిడెండ్ 27 శాతం పెరిగింది. ఇది ప్రభుత్వానికి ఆర్బీఐ చెల్లించే గరిష్ట డివిడెండ్ మొత్తం. 2022-23లో ప్రభుత్వానికి ఆర్‌బిఐ చెల్లించిన డివిడెండ్ కేవలం రూ.87,416 కోట్లు మాత్రమే. ప్రపంచ అనిశ్చితి, పాకిస్తాన్‌తో సరిహద్దు వివాదం వంటి సంఘటనలు భారతదేశ ఆర్థిక పురోగతికి కొంతవరకు ఆటంకం కలిగించాయి. ఈ సమయంలో ఆర్థిక వృద్ధిని పెంచడానికి ప్రభుత్వం ఈ సంవత్సరం చాలా ఖర్చు చేయడం అత్యవసరం. ఈ కారణంగా ఆర్‌బిఐ నుండి వచ్చే రూ.2.70 లక్షల కోట్లు ప్రభుత్వానికి సహాయపడతాయి. మే 15న కొత్త ఆర్‌బిఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా అధ్యక్షతన జరిగిన సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ సమావేశంలో రూ.2,68,590.07 కోట్ల డివిడెండ్ ప్రకటించాలని నిర్ణయం తీసుకున్నారు. డివిడెండ్ మొత్తాన్ని ఎకనామిక్ క్యాపిటల్ ఫ్రేమ్‌వర్క్ అనే ఫార్ములా ఆధారంగా నిర్ణయిస్తారు. ఈ ఫ్రేమ్‌వర్క్ ప్రకారం, 7.50 నుండి 4.50 వరకు ఆదాయం శాతాన్ని కంటింజెంట్ రిస్క్ బఫర్‌గా పరిగణిస్తారు. ఈ రిస్క్ బఫర్ మొత్తాన్ని నిలుపుకుని, మిగిలిన మొత్తాన్ని డివిడెండ్ల రూపంలో ప్రభుత్వానికి ఇస్తారు. ఆర్‌బిఐ ప్రతి సంవత్సరం ప్రభుత్వానికి డివిడెండ్‌లను చెల్లిస్తుంది. బాండ్ల నుండి వచ్చే వడ్డీ, ఫారెక్స్ నిల్వలలో ఉన్న ఆస్తుల పెరుగుదల నుండి వచ్చే లాభాలు మొదలైనవి RBIకి ప్రధాన ఆదాయ వనరులు.

### ఇది ఆల్‌టైమ్ హై..

ఆర్‌బిఐకి ఆదాయం ఎలా వస్తుంది?

బ్యాంకులకు రుణాలు ఇవ్వడం: ఆర్‌బిఐ వాణిజ్య బ్యాంకులకు నిర్దిష్ట వడ్డీ రేటుకు డబ్బు ఇస్తుంది. ఇది ఆర్‌బిఐకి ప్రధాన ఆదాయ వనరు.

**ప్రభుత్వ బాండ్లు:** ఆర్‌బిఐ ప్రభుత్వ బాండ్లను కొనుగోలు చేస్తుంది. ఇవి ప్రభుత్వం నుండి వడ్డీ చెల్లింపులను పొందుతాయి.

**విదేశీ పెట్టుబడులు:** ఆర్‌బిఐ తన విదేశీ మారక నిల్వలలో గణనీయమైన భాగాన్ని యుఎస్ ట్రెజరీ బాండ్ల వంటి ఆస్తులలో పెట్టుబడి పెడుతుంది. ఈ పెట్టుబడులు వడ్డీ ఆదాయాన్ని ఉత్పత్తి చేస్తాయి.

**విదేశీ మారక కార్యకలాపాలు:** భారతదేశ విదేశీ మారక నిల్వలను RBI నిర్వహిస్తుంది. డాలర్ల వంటి విదేశీ కరెన్సీలను కొనుగోలు చేయడం, అమ్మడం ద్వారా, మారకపు రేటు అనుకూలంగా హెచ్చుతగ్గులకు గురైతే RBI లాభం పొందవచ్చు. ఉదాహరణకు, వారు తక్కువ రేటుకు డాలర్లను కొనుగోలు చేసి, ఆపై వాటిని అధిక రేటుకు విక్రయిస్తే, వారు వ్యత్యాసంపై లాభం పొందుతారు.

**ఇతర ఆదాయం:** కరెన్సీ నిర్వహణ, బ్యాంకింగ్ పర్యవేక్షణ వంటి వివిధ సేవలకు సంబంధించిన రుసుముల నుండి కూడా RBI ఆదాయాన్ని సంపాదిస్తుంది.




# వాహనదారులకు అలర్ట్..

### సెప్టెంబర్ 30లోగా ఈ పని చేయకపోతే, మీ బండి సీజ్ అవ్వడం ఖాయం



మీకు తెలంగాణలో ఏదైనా వెహికల్ ఉందా? అయితే ఈ సమాచారం మీ కోసమే. మీ వెహికల్ 1 ఏప్రిల్ 2019 కంటే ముందు రిజిస్టర్ అయినట్లయితే, మీ నెంబర్ ప్లేట్ వెంటనే మార్చుకోవాలి. ఎందుకంటే సెప్టెంబర్ 30 లోపు మీరు ఖచ్చితంగా High Security Registration Plate అనగా హై సెక్యూరిటీ రిజిస్ట్రేషన్ ప్లేట్ మార్చుకోవాల్సిందే. ఒకవేళ సెప్టెంబర్ 30 తర్వాత మీరు కనుక పాత నెంబర్ ప్లేట్స్ తో రోడ్డు మీద తిరిగినట్లయితే కచ్చితంగా పోలీసులు ఆపేసి ఫైన్స్ వేస్తారు. మీకు డౌట్ వచ్చే ఉంటుంది. 30 సెప్టెంబర్ లోపు ఈ హెచ్ఎస్ఆర్పి నెంబర్ ప్లేట్స్ కి ఎలా అప్లై చేయాలి మా ఇంటికి ఆటోమేటిక్ గా వస్తాయా ఎస్ మీ ఇంటికే వస్తాయి. దానికోసం మీరు ఏం చేయాలంటే Google ఓపెన్ చేసి బుక్ మై హెచ్ఎస్ఆర్ అని చెప్పి టైప్ చేయండి. Book HSRP Number Plate వెబ్ సైట్‌ని ఓపెన్ చేయండి. ఇక్కడ హై సెక్యూరిటీ రిజిస్ట్రేషన్ ప్లేట్ విత్ కలర్ స్టిక్కర్ క్లిక్ చేయండి. ఇక్కడ మీ వెహికల్ సమాచారాన్ని ఎంటర్ చేయండి. కార్ అయితే కార, బైక్ అయితే బైక్, లారీ అయితే లారీ ఏదైనా సరే ఎంటర్ చేయండి. ఇక్కడ రూ. 125 మనం కట్టి మన అడ్రెస్ ని ఇవ్వాల్సి ఉంటుంది. అడ్రెస్ ఇవ్వగానే ఇంటికి పంపిస్తారు. ఈ విధంగా మన నెంబర్ ప్లేట్స్ ని మార్చుకోవచ్చు. కేంద్ర ప్రభుత్వం అన్ని నెంబర్ ప్లేట్లను మార్చుతూ నిర్ణయం తీసుకుంది ఇందులో భాగంగానే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా సెప్టెంబర్ 30వ తేదీలోగా నెంబర్ ప్లేట్లను మార్చాలని ఆదేశాలు జారీ చేసింది. పైన పేర్కొన్నటువంటి సమాచారం ఆధారంగా మీరు ఆన్లైన్ ద్వారా మీరు ఈ నెంబర్ ప్లేట్లను అప్లై చేసుకోవచ్చు. . మీరు ఇంకా అప్లై చేసుకోకపోతే గడువు ముగిసేలోగా వెంటనే అప్లై చేసుకోండి. నిర్ణీత తేదీలోగా నెంబర్ ప్లేట్ అప్లై చేయకపోతే, ట్రాఫిక్ పోలీసులు చలానా వేసే అవకాశం ఉంది.

## ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన డీసిహెచ్‌ఎస్ డాక్టర్ శ్రీధర్



. మంథని టౌన్ మే 23 (నినాదం న్యూస్): పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదేశాల మేరకు జిల్లా సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ శుక్రవారం మంథని పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిని,మాతా శిశు ఆస్పత్రిని సందర్శించి డాక్టర్స్ ,స్టాఫ్ అటెండెన్స్ రిజిస్టర్స్ ని తనిఖీ చేశారు.విధులకు హాజరు కాని డాక్టర్లు కు మెమోలు జారీచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల దురుసుగా ప్రవర్తించకుండా మర్యాదగా ప్రవర్తించి వారి యొక్క సమస్యను తెలుసుకుని నాణ్యమైన వైద్యాన్ని అందించాలని ఆదేశించారు. త్వరలోనే బయోమెట్రిక్ అటెండెన్స్ను అందుబాటులోకి తీసుకు వస్తున్నామన్నారు. అత్యవసర పరిస్థితుల్లో వచ్చే రోగులకు గర్భిణీలకు తక్షణమే వైద్య సేవ అందించాలని ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. భారీ వర్షాలు నేపథ్యంలో అంబులెన్సు 102 వాహనాలు సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు.

## భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి

- కలెక్టర్ కోయ శ్రీ.హర్ష
- కోనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలి



. పెద్దపల్లి, మే23(నినాదం న్యూస్): రానున్న మూడు నాలుగు రోజులపాటు పెద్దపల్లి జిల్లాలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో రైతులు,ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.వాతావరణ శాఖ సూచనల మేరకు బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం కారణంగా మన పెద్దపల్లి జిల్లాలో మే 27 వరకు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అన్నారు.కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రైతులు, ధాన్యం కొనుగోలు అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు.కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు రైస్ మిల్లులకు తరలించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన మేర టార్పాలిన్ కవర్లు సిద్ధం చేసుకోవాలని అన్నారు.రైతులు భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని, విక్రయించని ధాన్యం భద్రపర్చుకోవాలని,వాతావరణంలో వస్తున్న మార్పులను గమనిస్తూ ఉండాలని,వర్షాలు కురిసే నేపథ్యంలో ధాన్యం తడవకుండా టార్పాలిన్ కవర్లు కప్పాలని కలెక్టర్ సూచించారు.

## మాజీ మంత్రి మోత్కుపల్లికి మొదటి ఆహ్వాన పత్రిక

### -దళిత గిరిజన ఆదివాసి జె.ఏ.సి నాయకులు సురేందర్ సన్నీ



. పెద్దపల్లి మే 23 (నినాదం న్యూస్): అంబేద్కర్ అభయ హస్తం సాధనకోసం చేవెళ్ల డిక్లరేషన్ పై దళిత గిరిజన ఆదివాసి జె.ఏ.సి నాయకులు సురేందర్ సన్నీ హైదరాబాద్ లోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్ నందు నిర్వహిస్తున్న రౌండ్ టేబుల్ సమావేశానికి ఆహ్వానం పలుకుతూ, బేగం పేట లీలా నగర్ లోనీ మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు స్వగృహం యందు మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందించారు.జూన్ 26 న సోమాజిగూడ ప్రెస్ క్లబ్ యందు నిర్వహిస్తున్న రౌండ్ టేబుల్ సమావేశ కార్యక్రమానికి హాజరుకావాలని కోరుతూ,ఆహ్వాన పత్రిక ను ఆయనకు అందించచారు.ఈ కార్యక్రమంలో దళిత గిరిజన ఆదివాసి జె.ఏ.సి, నాయకులు ముత్యపాగ నర్సింగ్ రావ్,కండెల వెంకటేష్ కోరారు.

## ప్రభుత్వ బడుల్లో విద్యార్థుల సంఖ్యను పెంచాలి

### -ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్కా కొమురయ్య



. సుల్తానాబాద్, మే 23 (నినాదం న్యూస్): ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్యను బోధించి, విద్యార్థుల సంఖ్య పెంచాలని 2 విడత ఉపాధ్యా య శిక్షణ శిబిరంలో ఉపాధ్యాయులకు టీచర్స్ ఎమ్మెల్సీ మల్కాకొమురయ్య సూచించారు. శుక్ర వారం సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి మోడల్ స్కూల్ లో ఆంగ్ల, ప్రధానోపాధ్యాయులు, ఎస్ జి టి ఉపాధ్యాయుల రెండో విడత శిక్షణ శిబిరం ని ర్వహిస్తున్నారు. ఈ శిబిరానికి ముఖ్య అతిథిగా టీచర్స్ ఎమ్మెల్సీ మల్కా కొమురయ్య హాజరై మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచి, నాణ్యమైన విద్యను అందించే ప్రణాళిక తయారు చేసుకోవాలని అన్నారు. ఈ శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాల ని, నాటి విద్యార్థులే రేపటి సమాజ నిర్మాతలు అ ని, ఉపాధ్యాయులు బాధ్యతగా మెలగాలని చె ప్పారు.శిక్షణ తరగతులు సంతృప్తిగా ఉన్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఆరెపల్లి రాజయ్య, ప్రోగ్రాం అబ్జర్వర్ సిహెచ్రవృధ్యు మ్మ కుమార్ లు టీచర్ ఎమ్మెల్సీ ని ఘనంగా శా లువాతో సన్మానించారు.

## భాషా పండితులకు పదోన్నతులు కల్పించాలి

### -రాష్ట్ర అధ్యక్షుడు. ఎండి అబ్దుల్లా



. సుల్తానాబాద్, మే 23 (నినాదం న్యూస్): మిగిలిపోయిన భాష పండితులకు పదోన్నతులు కల్పిం చాలని ఉపాధ్యాయ పండిత్ పరిషత్ రా ష్ట్ర అధ్యక్షుడు ఎండి అబ్దుల్లా ప్రభుత్వాన్ని కోరా రు.శుక్రవారం సుల్తానాబాద్ మండల కేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్ గర్ల్స్ లో ఆయన మాట్లాడుతూ, ఎ న్నో ఏళ్లుగా పోరాటం చేసి హైస్కూల్లో ఉన్నటు వంటి భాషా పండితుల పోస్టులను అప్గ్రేడ్ చేసి స్కూల్ అసి స్టెంట్ భాషలుగా ఉన్నథీ కరించడం జరిగిందని అన్నారు.అలాగే మిగిలిపోయినటు వంటి లాంగ్వేజ్ భాషా పండితుల పోస్టు అన్నిటి ని కూడా స్కూల్ అసిస్టెంట్ భాషలుగా అప్గ్రేడ్ చేయుటకు కృషి చేస్తామని ఈ సందర్భంగా పే ర్కొంటూ రానున్న రోజులలో లాంగ్వేజ్ భాషా పం డితులందరూ గెజిటెడ్ పదోనోపాధ్యాయులుగా, ఎం ఈ ఓ గా పదోన్నతులు పొందాలని ఆకాంక్షిం చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యు లు జిల్లా బాధ్యులు, ఉపాధ్యాయునీ,ఉపాధ్యాయులు పా ల్గొన్నారు.రాష్ట్ర అధ్యక్షులుఎండి అబ్దుల్లా ని ఉ పాధ్యాయులు అందరూ కలిసి ఘనంగా సన్మా నించారు.

# రైతులకు నష్టం కలిగిస్తే కఠిన చర్యలు

- నిబంధనలను పాటిస్తూ విత్తనాలను విక్రయించాలి
- ప్రణాళికాబద్ధంగా విత్తనాల స్టాక్ అందుబాటులో పెట్టుకోవాలి
- అకాల వర్షాల నష్టాల నివారణ కోసం రైతులు రెండు వారాల పాటు ముందస్తు సాగు చేయాలి

కలెక్టర్ కోయ శ్రీ.హర్ష



. పెద్దపల్లి, మే23(నినాదం న్యూస్): పెద్దపల్లి జిల్లాలోని రైతులకు నిబంధనలను పాటిస్తూ విత్తనాలను విక్రయించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో సమావేశ మందిరంలో విత్తనాల విక్రయంలో ఈ పాస్ యంత్రాల వినియోగంపై రిటైల ర్లకు నేషనల్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, డిసిపి కరుణాకర్, రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ చైర్మన్ సుంకేటి అవినాష్ రెడ్డి లతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష,పెద్దపల్లి జిల్లాలో విత్తనాల డీలర్లు నిబంధనలు పాటిస్తూ రైతులకు నాణ్యమైన విత్తనాలను మాత్రమే అమ్మాలని, రాబోయే సీజన్ లో మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని కలెక్టర్ తెలిపారు.జిల్లాలో రాబోయే వానాకాలం సాగుకు అవసరం అయ్యే విత్తనాలు ఏ ప్రాంతంలో ఎంత డిమాండ్ ఉంటుందో అంచనా వేసి దానికి అనుగుణంగా అక్కడ ఆ విత్తనాలు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు. వానాకాలం పంటకు అవసరమైన ఎరువులు, డీఏపి టన్నుల స్టాక్ అందుబాటులో ఉందని, డీలర్ల వద్ద ఉన్న స్టాక్ వివరాలను ఈ పాస్ యంత్రాల్లో అప్ డేట్ చేయాలని కలెక్టర్ సూచించారు. ఎరువుల లభ్యత పై అసత్య ప్రచారాలు వ్యాప్తి చెందకుండా అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ తెలిపారు. గ్రీన్ మ్యాన్యుర్ స్టాక్ ను కూడా ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నామని అన్నారు. గత 2 సంవత్సరాలతో పోలిస్తే ప్రస్తుతం రెండింతలు అధికంగా ధాన్యం కొనుగోలు చేశామని అన్నారు.అకాల వర్షాల కారణంగా రైతులు నష్టపోకుండా పంట కాలాన్ని రెండు వారాలు ముందుకు జరపాలని కోరుతున్నామని, దానికి అనుగుణంగా అవసరమైన విత్తనాలు ఎరువులు అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు.రైతులకు ఎరువులు విత్తనాలు విక్రయించే సమయంలో పంట కాలాన్ని రెండు వారాల పాటు ముందుకు జరుపడం వల్ల కలిగే లాభాలను విస్తృతంగా ప్రచారం చేయాలని కలెక్టర్ కోరారు. నకిలీ విత్తనాలు అమ్మే వారి పట్ల కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.విత్తనాల అమ్మకం రికార్డ్ వివరాలు ఎప్పటికప్పుడు అప్ డేట్ చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు.విత్తనాలను లైసెన్స్ ఉన్న డీలర్లు, రిటైలర్లు మాత్రమే విక్రయించాలని అన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారులు తమ క్లస్టర్ పరిధిలో ఎవరైనా అనధికారంగా విత్తనాలు విక్రయిస్తే వెంటనే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. నకిలీ విత్తనాలు సరఫరా చేస్తే సంబంధిత డీలర్ల నుంచి రైతులకు శాస్త్రీయంగా నష్టపరిహారం అంచనా వేసి చెల్లించేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ చైర్మన్ సుంకేటి అవినాష్ రెడ్డి మాట్లాడుతూ, రైతులకు నేరుగా రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ నుంచి నాణ్యమైన విత్తనాలు అందే విధంగా కృషి చేస్తున్నామని, డీలర్లు సైతం ఈ విషయంలో పూర్తి స్థాయి సహకారం అందించాలని అన్నారు. రైతులకు ఎక్కడ నష్టాలు రాకుండా నాణ్యమైన విత్తనాలు అందించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు.రైతులకు ఊరు పేరు లేని విత్తనాలు అమ్మడానికి వీలు లేదని అన్నారు. దిగుబడి కూడా ప్రభుత్వ రంగ సంస్థలో తయారు చేసిన విత్తనం బాగా ఉందని అన్నారు. సన్న రకం, దొడ్డు రకం ధాన్యం విత్తనాల రకాలు అందుబాటులో ఉన్నాయని, పెద్దపల్లి జిల్లాలో కనీసం పదివేల క్వింటాళ్లు ప్రభుత్వ రంగ విత్తనాలు అమ్మాలని డీలర్లకు సూచించారు.ఈ సమావేశంలో రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ మేనేజర్ విష్ణువర్ధన్ రెడ్డి జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి, మండల వ్యవసాయ అధికారులు, డీలర్లు,తదితరులు పాల్గొన్నారు.

## ఇస్లామిక్ ఉగ్రకుట్రలను చీల్చి ఒక్కటైన భారతీయులు

- దేశంవైపు చూడటానికే భయపడేలా చేశారు
- ప్రపంచదేశాలకు భారతశక్తిని చూపించారు
- పెద్దపల్లిలో త్రివర్ణపతాకాలతో తిరంగార్యాలీ




. పెద్దపల్లి, మే 23(నినాదం న్యూస్): దేశప్రజల మధ్య మతవిద్వేశాలు రెచ్చగొట్టడం ద్వారా దేశ సమగ్రతను దెబ్బతీయాలని ముస్లిం ఉగ్రవాదులు పన్నిన కుట్రకు భారతీయులమంతా ఒక్కటేనని చాటి ఉగ్రకుట్రలను చీల్చి దేశభక్తిని చాటుకోవడం గొప్ప విషయమని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్క కొమురయ్య, మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామక్రిష్ణారెడ్డి అన్నారు. కేంద్రప్రభుత్వ ఇచ్చిన పిలుపులో భాగంగా జమ్మూ కాశ్మీరులోని పహెల్గాం వద్ద ఉగ్రవాదులు జరిపిన దాడికి ప్రతీకార దాడులను చేసి పాకిస్తాన్ దేశానికి తగిన గుణపాఠం చెప్పిన దేశ సైనికుల వెంట తామున్నామని పేర్కొంటూ జిల్లాకేంద్రంలో శుక్రవారం తిరంగా ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఇరువురు మాట్లాడుతూ, పాకిస్తానుతో జరిపిన యుద్ధంతో ప్రపంచదేశాలు భారత్ వైపు కన్నెత్తి చూడాలంటే ఘడఘడలాడేలా చేశారని అభినందించారు. ఆపరేషన్ సిందూర్ పేరుతో 34నిమిషాల్లోనే శత్రుదేశంలోకి చొరబడిమరీ ఉగ్రవాద స్థావరాలను నేలమట్టం చేయడం ఎవరూ ఊహించి ఉండరన్నారు. భారతదేశంతో పెట్టుకోవాలంటే ఒకటికిరెండుసార్లు ఆలోచించే పరిస్తితి కల్పించారని అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రాణాలకు తెగించి దేశంకోసం వీరోచితంగా పోరాడే సైనికులే దేశానికి శ్రీరామరక్షగా వారు అభివర్ణించారు..

**పాకిస్తానుకు బుద్దిచెప్పాం : ఆరీఫ్, సైనికుడు**

పహల్గాంలో జరిగిన ఘోరకలి తర్వాత పాకిస్తానుపై ఖచ్చితంగా ప్రతీకారం తీర్చుకోవాలని భావించినట్లు ఆపరేషన్ సింధూరులో పాల్గొన్న సైనికుడు ఆరీఫ్ తెలిపారు. దేశమంతా ఒక్కటిగా నిలిచి మావెనకాల ఉన్నారనే విషయం మాకు గర్వంగా ఉందనిపించిందన్నారు. యువత సైన్యంలో చేరాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం ఆరీఫును ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్క కొమురయ్య, బిజెపి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామక్రిష్ణారెడ్డి సన్మానించారు.

**.త్రివర్ణ శోభితమైన తిరంగార్యాలీ...** సిటిజన్ ఫర్ నేషన్ సెక్యూరిటీ ఆద్వర్యంలో జరిగిన తిరంగార్యాలీకి జనాలు భారీగా తరలివచ్చారు. పట్టణానికి చెందిన వ్యాపారులు, ఉద్యోగులు, అధికారులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు, న్యాయవాదులు స్వచ్ఛందంగా ర్యాలిలో పాల్గొన్నారు. జాతీయ జెండాలను చేతబట్టి భారత్ మాతా కీ జై, జైజవాన్ జై కిసాన్, తదితర నినాదాలతో హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ ఎమ్మెల్యే కాశీపేట లింగయ్య, నాయకులు కర్రె సంజీవ రెడ్డి, కందుల సధ్యారాణి, ఠాకూర్ రాంసింగ్, పల్లె సదానందం, పర్శ సమ్మయ్య, వెల్లంపల్లి శ్రీనివాసరావు, జంగ చక్రధర్ రెడ్డి, అక్కెపల్లి క్రాంతి కుమార్ బెజ్జంకి దిలీప్ కుమార్, శివంగారి సతీష్, కన్నం అంజయ్య, గనవేని రాజేందర్, ఎండి ఫహీం, బర్ల రమేష్ బాబు, మంథెన క్రిష్ణ, పుట్ట రవి, మౌరం నర్సింగం, మొలుగూరి రాజవీరు, తుడి రవీందర్, గౌరిషెట్టి సత్యనారాయన, కంకణాల జ్యోతీబసు, చాతరాజు రమేష్, మిట్టపల్లి వెంకటేషం, పిట్ట వినయ్, మేరుగు రవీందర్, ముస్త్యాల సంతోష్, కోల హిమగిరి, చాతరాజు నరేష్, పంపాటి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## స్వార్థ ప్రయోజనాల కోసం బ్రిడ్జి నిర్మాణాన్ని అడ్డుకుంటున్న ఎమ్మెల్యే

- మంచిర్యాల అంతర్గం మధ్య బ్రిడ్జి నిర్మించాలని బీజేపీ నిరసన



. మంచిర్యాల ప్రతినిధి, మే 23(నినాదం న్యూస్): మంచిర్యాల అంతర్గాం మధ్య గోదావరి పై వంతెన నిర్మిస్తే పేద ప్రజలకు ఆర్థిక భారం తగ్గుతుందని బిజెపి మాజీ జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి పేర్కొన్నారు. శుక్రవారం బీజేపీ ఆధ్వర్యంలో గోదావరి నది వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రతిపాదించిన స్థలంలోనే గోదావరి పై వంతెన నిర్మించాలని డిమాండ్ చేశారు. ఇక్కడ వంతెన నిర్మిస్తే బస్ లో వెళ్లే పేద ప్రజలకు రవాణా ఖర్చు తక్కువ అవుతుంధని తెలిపారు. ఇక్కడ వంతెన నిర్మించకపోవడం వల్ల ఏడాదిలో 80 నుండి 100 కోట్ల రూపాయల వరకు ప్రజల పై భారం పడుతుందని అన్నారు. మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు పది సంవత్సరాలు వంతెన నిర్మాణం చేపట్టకుండా కాలయాపన చేస్తే ఇప్పుడు వచ్చిన కాంగ్రెస్ ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు తన స్వార్థ ప్రయోజనాల కోసం కమిషన్లకు కక్కుర్తి పడి ఇక్కడ వంతెన నిర్మించకుండా అడ్డుకుంటున్నారని అన్నారు. ప్రజలకు ఉపయోగపడే మంచిర్యాల అంతర్గం మధ్య వంతెన నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ వంతెనకు గత ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని ఇంకో వంతెన ముల్కల్ల వద్ద నిర్మించాలని అనుకుంటే ఎమ్మెల్యే నిధులు మంజూరు చేసి వంతెన నిర్మాణం చేపట్టాలని అన్నారు. మంచిర్యాల- అంతర్గం మధ్య వంతెన నిర్మాణం వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటేశ్వర్ గౌడ్ అమిరిశెట్టి రాజ్ కుమార్, పెద్దపల్లి పురుషోత్తం, గాజుల ముఖేష్ గౌడ్, బియ్యాల సతీష్ రావు, పానుగంటి మధు, పట్టి వెంకట కృష్ణ, మోటపలుకుల తిరుపతి, ఆకుల అశోక్ వర్ధన్, జోగుల శ్రీదేవి, మాదవరపు వెంకట రమణ రావు, బొలిశెట్టి అశ్విన్, వంగపల్లి వెంకటేశ్వర్ రావు, కోడి రమేష్, మోతె సుజాత, కర్ర లచ్చన్న, సత్రం రమేష్, గడ్డం స్వామి రెడ్డి, హేమంత్ రెడ్డి, బోయిని హరి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## డీఈఈటి యాప్‌లో నమోదు చేసుకోవాలి

- డీఈఈటి యాప్‌లో నమోదు చేసుకోవాలి
- కలెక్టర్ కుమార్‌దీపక్



. మంచిర్యాల ప్రతినిధి, మే 23(నినాదం న్యూస్): జిల్లాలోని అర్హత కలిగిన నిరుద్యోగులు, వివిధ పరిశ్రమలు, విద్యా సంస్థలు, ఆసుపత్రులు, కమర్షియల్ ఎస్టాబ్లిష్మెంట్ వివరాలను డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ ఆఫ్ తెలంగాణ (డి.ఈ.ఈ.టి.) ఆన్లైన్ ఫ్లాట్ఫామ్ లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో డి.ఈ. ఈ.టి. ఆన్లైన్ ప్లాట్ఫామ్ కమిటీ పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని నిరుద్యోగులకు ఉపాధి కల్పించే విధంగా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. జిల్లాలోని అర్హత కలిగిన నిరుద్యోగులు, వివిధ పరిశ్రమలు, విద్యా సంస్థలు, ఆసుపత్రులు, కమర్షియల్ ఎస్టాబ్లిష్మెంట్లను డి. ఈ. ఈ.టి. ఆన్లైన్ ప్లాట్ఫామ్లో నమోదు చేయించాలని తెలిపారు. జిల్లాలోని ఐ.టి.ఐ. పనులను త్వరగా పూర్తి చేయాలని, జూన్ మాసంలో జాబ్ మేళాలు ఏర్పాటు చేయాలని, ఇందుకు గాను ముందుగానే కంపెనీలకు సమాచారం అందించాలని, తద్వారా నిరుద్యోగ యువతకు మేలు కలుగుతుందని తెలిపారు. జిల్లాలో జాబ్మేళా నిర్వహించేందుకు ఎక్కువగా కంపెనీలు వచ్చేలా చర్యలు తీసుకోవాలని, డిగ్రీ, పి.జి., నర్సింగ్ కళాశాలల యాజమాన్యాల సమన్వయంతో జాబ్మేళాలు నిర్వహించి యువతకు ఉపాధి కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. deet.telangana.gov.in%.వెబ్సైట్ ద్వారా వివరాలు నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ సి. రవికిరణ్, జిల్లా క్రీడా యువజన సేవల శాఖ అధికారి కీర్తి రాజ్వీరు, జిల్లా ఉపాధి కల్పన అధికారి రవికృష్ణ, బెల్లంపల్లి పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ దేవేందర్, ప్రభుత్వ ఐ.టి.ఐ. ప్రిన్సిపల్ వై. రమేష్, టాస్క్, మెప్మా, కార్మిక శాఖల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యాన్ని వేగంగా మిల్లులకు తరలించండి

### -జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



.చెన్నూర్ మే 23 (నినాదం న్యూస్): ధాన్యాన్ని వీలైనంత వేగంగా మిల్లులకు తరలించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.వర్షాభావ పరిస్థితుల కారణంగా వరి కొనుగోలు కేంద్రాలను పరిశీలించేందుకు జైపూర్ మండలంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ స్థానిక మండల అధికారులతో కలిసి పర్యటించారు.ఈ క్రమంలో శుక్రవారం ముదిగుంట,శెట్టిపల్లి, కుందారం, కిష్టాపూర్, వేలాల,పౌనూర్ అన్ని ఏజెన్సీల ప్యాడి సెంటర్ లను తనిఖీ చేశారు. మై చర్ వచ్చిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలని, హమాలీలు మూడు షిఫ్టులుగా పని చేయాలని, అమాలి కొరత ఉంటే బయట నుండి తీసుకవచ్చుకోవాలని, సెంటర్ నిర్వాహకులను ఆదేశించారు.వాతావరణ పరిస్థితులను గమనించి, ధాన్యం తడవకుండా కాపాడుకోవాలని, తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు పంపించేలా చర్యలు తీసుకోని రైతులకు చేయూతగా నిలువాలని అధికారులకు సూచించారు. సెంటర్లన్నీ ఈనెల 20వ తేదీ వరకు పూర్తి చేయాలని తెలిపారు.2 తాసిల్దార్ వనజా రెడ్డి, ఐకెపి ఎపిఎం రాజ్ కుమార్ పాల్గొన్నారు.

## రోడ్డెక్కిన అన్నదాతలు

### -ముత్తంపేట, పారిగాంలో రైతుల రాస్తారోకో



. కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, మే 23(నినాదం న్యూస్): మండలంలోని ముత్తంపేట, పారిగావ్ గ్రామాల్లో వరి కొనుగోలు కేంద్రాలలో శుక్రవారం వడ్ల కొనుగోళ్లలో జాప్యాన్ని నిరసిస్తూ రైతులు రాస్తారోకో చేశారు. సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు రైతులకు సంఘీభావంగా రోడ్డుపై కూర్చొని రాస్తారోకో కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి మరియు పౌర సరఫరాల శాఖ మంత్రి తడిసిన ధాన్యాన్ని కొంటామని చెప్తుండగా ఇక్కడేమో అధికారులు తేమ, తప్ప, తాలు అని తీవ్ర జాప్యం చేస్తూ రైతులను నట్టేట ముంచుతున్నారన్నారు. అకాల మరియు చెడగొట్టు వానల వలన కొనుగోలు కేంద్రాలలోని ధాన్యం తడిసి ముద్ద అవుతుందని రైతులు ఆందోళనకు గురవుతున్నారన్నారు. వారిని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో 60 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం పండితే ఇప్పటివరకు 3500 మెట్రిక్ టన్నులు కూడా కొనుగోలు చేయలేదని విమర్శించారు. యాసంగి ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు.అడిషనల్ కలెక్టర్ (సివిల్ సప్లైస్) డేవిడ్ దీక్ష శిబిరాన్ని సందర్శించి వరి కొనుగోళ్లను వేగవంతం చేస్తామని హామీ ఇచ్చారు.సిర్పూర్ ఎమ్మెల్యే డా.పాల్వాయి హరీష్ బాబు సివిల్ సప్లై కమిషనర్ చౌహన్ తో మాట్లాడి తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు కమిషనర్ తడిసిన ధాన్యాన్ని కూడా కొంటామని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో పుష్పలత, ఎంపీడీవో రమేష్, ఏవో ప్రేమలత, భాజపా జిల్లా అధ్యక్షులు ధోని శ్రీశైలం, జిల్లా కార్యదర్శి రాజేందర్ గౌడ్, మాజీ జడ్పీటీసీ ఎల్ములే మల్లయ్య, మాజీ ఎంపిటిసి దుర్గం మోతిరాం, తాళ్లపల్లి తిరుపతి గౌడ్, ఒడ్డేటి నాని, కుంచాల సత్తయ్య, శివరాం, నర్సింగ్ రావు, బాలాజీ, సురేష్, శ్రీను, సాయి తదితరులు పాల్గొన్నారు.

## నీటి గుంతలో పడి ఇద్దరు బాలికల మృతి



. కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, మే 23(నినాదం న్యూస్): కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలంలోని తాటి పెల్లి గ్రామ శివారులో నీటి గుంతలో పడి ఇద్దరు బాలికలు మృతి చెందారు. కౌటాల ఎస్సై జి. విజయ్ ప్రకారం బోయర్ లక్ష్మి (13), సిందే హన్సిక (11) ఇద్దరమ్మాయిలు ఆడుకుంటూ మధ్యాహ్నం గ్రామ శివారులోని మొరం తీసిన గుంత వద్దకు కాలకృత్యాలకు వెళ్లారు. మొరం గుంత నీటిలో ఉన్న వాటర్ బాటిల్ తీయడానికి ప్రయత్నిస్తుండగా ప్రమాదవశత్తు లక్ష్మి నీటి గుంతలో పడిపోయింది. ఆమెను రక్షించడానికి హన్సిక చెయ్యి పట్టుకోగా ఇద్దరు నీటిలో మునిగి మృతి చెందినట్లు ఎస్ఐ తెలిపారు. మృతురాలైన బాలిక లక్ష్మీ తల్లి బోయర్ మనీషా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై విజయ్ తెలిపారు.

# ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లండి

**రాహుల్ గాంధీ ఆలోచనలు, కాంగ్రెస్ పార్టీ విధి విధానాలపై అవగాహన కల్పించండి**

**యువజన కాంగ్రెస్ నాయకులకు మంత్రి శ్రీధర్‌బాబు దిశా నిర్దేశం**



**హైదరాబాద్, (నినాదం):** దేశంలో భారతీయ జనతా పార్టీ(బీజేపీ) సాగిస్తున్న నియంతృత్వ పాలనకు చరమగీతం పాడేందుకు రాహుల్ గాంధీ ఆలోచనలు, కాంగ్రెస్ పార్టీ విధి విధానాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని యువజన కాంగ్రెస్ నాయకులకు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సూచించారు. తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఆధ్వర్యంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర బాల వికాస కేంద్రంలో నిర్వహిస్తున్న "వైట్ టీ షర్ట్" శిక్షణా శిబిరాన్ని శుక్రవారం ఆయన సందర్శించారు. అనంతరం యువజన కాంగ్రెస్ నాయకులకు దిశా నిర్దేశం చేశారు. రాహుల్ గాంధీ అత్యంత ప్రతిష్టాత్మంగా చేపట్టిన "వైట్ టీ షర్ట్" ఉద్యమం చాలా గొప్పదన్నారు. కరుణ, ఐక్యత, అహింస, సమానత్వం, అందరికీ పురోగతి లాంటి అయిదు మార్గదర్శకాలకు "వైట్ టీ షర్ట్" చిహ్నంగా నిలుస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీకి యువజన యువజన కాంగ్రెస్, కాంగ్రెస్ పార్టీకి వెన్నెముక అన్నారు. దేశ రాజకీయాలను ప్రభావితం చేసే శక్తిగా యువజన కాంగ్రెస్ అవతరించిందన్నారు. ఆ స్ఫూర్తితో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చేందుకు, రాహుల్ గాంధీని ప్రధానిగా చేసేందుకు చిత్తశుద్ధితో కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా డీసీసీ ప్రెసిడెంట్ హరివర్ధన్ రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షులు వజ్రేష్ యాదవ్, రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఇంచార్జ్ సయ్యద్ ఖలీద్, జాతీయ యువజన కాంగ్రెస్ కార్యదర్శి శ్రవణ్ రావు, నాయకులు నితీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ కోసం పనిచేసే వారికే పదవులు

**కాంగ్రెస్ సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశం పాల్గొన్న**

**మంత్రి పొన్నం, ఎమ్మెల్యే నాయిని**



**ఎలుకతుర్తి, మే 23 (నినాదం న్యూస్):** కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశంలో భాగంగా ఈ రోజు హనుమకొండ జిల్లా, ఎలకతుర్తి మండల కేంద్రాల్లో మండల స్థాయి కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ మంత్రి పొన్నం ప్రభాకర్, హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు , ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి జిల్లా ఇంచార్జ్ మక్సూద్ అలీ కాంగ్రెస్ పార్టీ క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేందుకు రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్‌గౌడ్ ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతున్నారని, పార్టీ కష్టకాలంలో ఉన్న వారికి, పార్టీకోసం అధిక సమయం కేటాయించే వారికి బాధ్యతలు అప్పగించాలని సూచించారు. గ్రామ స్థాయి నుంచి జిల్లాస్థాయి వరకు కార్యకర్తల ఆమోదం తప్పనిసరి అని చెప్పారు. అన్ని సామాజిక వర్గాలలోను సమానత్వం చేస్తూ నూతన కమిటీలను ఏర్పాటు చేయాలని అన్నారు. పార్టీ పునర్నిర్మాణంలో గతంలో ఎక్కువకాలం చేసిన వారు కొత్తవారికి స్వచ్ఛందంగా అవకాశాలు కల్పించాలని అన్నారు. పదవిలో ఉండి పార్టీ కార్యక్రమాల పట్ల ఆసక్తి చూపని వారిని గుర్తించి నూతన ఉత్సాహవంతులని నియమించాలని సూచించారు. బ్లాక్ కాంగ్రెస్, మండల పార్టీ, గ్రామ శాఖ అధ్యక్ష కమిటీలను త్వరగతిన ఏర్పాటు చేయాలని కోరారు. ప్రభుత్వం ఏర్పాటులో కార్యకర్తల భాగస్వామ్యం కీలకమని, పార్టీ కోసం అకుంఠితంగా పనిచేసిన వారికి నేడు నటరాజన్ నాయకత్వంలో పార్టీ పదవులు దక్కుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ స్థాయిలో మరింత బలోపేతం కావడానికి, రానున్న రోజుల్లో జరిగే ప్రతి ఎన్నికల్లో అభ్యర్థులను గెలిపించే సత్తా చాటాలని నూతన ఒరవడితో ముందుకు వెళ్తుందని అన్నారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షులు, ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి టిపిసిసి సభ్యులు అశోక్ రెడ్డి మాజీ మండల అధ్యక్షులు సుకినే సంతాజి. అంబాల శ్రీకాంత్ ముప్పు శ్రీనివాస్, దాట్ల ప్రవీణ్, ముప్పుకుమార్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సుందరి సురేష్‌కే అధ్యక్ష పీఠం..

**మెండుగా పొదెం వీరయ్య ఆశీస్సులు**

**సురేష్ వైపే మొగ్గు చూపుతున్న కార్యకర్తలు**

**ఆది నుంచి కాంగ్రెస్ కుటుంబం కావడం ప్లస్**



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి (నినాదం) :** చర్ల మండల కాంగ్రెస్ అధ్యక్ష పదవి కోసం 11 మంది దరఖాస్తు చేసినప్పటికీ సుందరి సురేష్‌కే ఆ కీలక పదవి దక్కే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. సురేష్ కాంగ్రెస్ పార్టీ కోసం అంకితభావంతో పనిచేయడమే గాకుండా తన తాత సుందరి జగపతిరావు తుదిశ్వాస వరకు పార్టీకి చేసిన సేవలు, జగపతిరావు వారసుడిగా ఆయన పనితీరు, పార్టీ పట్ల ఆయన కుటుంబం చూపించే కమిట్మెంట్‌ని తదితర అంశాలు పరిగణలోకి తీసుకునే చాన్స్ కనిపిస్తోంది. అధ్యక్ష మార్పిడి జరిగితే పార్టీ తొలి ప్రాధాన్యత సురేష్‌కే ఇస్తుందని పార్టీలోని సీనియర్ నాయకులు, కార్యకర్తలు చెప్పడం గమనార్హం. ప్రస్తుతం మండల కాంగ్రెస్ అధ్యక్షుడుగా ఉన్న ఆవుల విజయ భాస్కర్‌రెడ్డి కూడా మరోమారు పదవి తనకే కావాలని పట్టు పడుతున్నప్పటికీ ఆయనని మార్చాలనే ఆలోచనలో అధిష్టానం ఉన్నట్లుగా విశ్వసనీయ సమాచారం. విజయ భాస్కర్‌రెడ్డిని మార్చితే తను సూచించిన వ్యక్తికే కాంగ్రెస్ అధ్యక్ష పదవి ఇవ్వాలని భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. పార్టీలో పాత, కొత్త అనే విభేదాలకు తావులేకుండా పార్టీ కోసం పనిచేసే వారికి అధ్యక్ష పదవి ఇవ్వాలని ఆయన కాంగ్రెస్ ఎన్నికల పరిశీలకులను కలిసి కోరారు. అయితే పార్టీ నిబంధనల ప్రకారం కొత్తవారికి (అధికారం తర్వాత పార్టీలోకి వలస వచ్చినవారికి) కీలక పదవులు లభించే చాన్స్ లేదు. దీంతో తన అనుకూలురకు ఎమ్మెల్యే అధ్యక్ష పదవులు ఇప్పించుకోలేని పరిస్థితి కనుక వస్తే పార్టీలోకి వలస వచ్చిన తన వర్గాన్ని వ్యతిరేకించే వారికి మాత్రం ఎట్టిపరిస్థితుల్లో కాంగ్రెస్ అధ్యక్ష పీఠం దక్కకుండా ఆయన అడ్డుకోవడం ఖాయంగా కనిపిస్తోంది.

**ప్రస్తుత అధ్యక్షినిపై అధిష్ఠానం పెదవి విరుపు**

ప్రస్తుత చర్ల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఆవుల విజయభాస్కర్ రెడ్డిపై పార్టీ ఉమ్మడి ఖమ్మం జిల్లా పెద్దలు అంత సంతృప్తిగా లేనట్లు తెలుస్తోంది. ఉప ముఖ్యమంత్రి భట్టికి భద్రాచలం నియోజకవర్గంలో కుడిభుజంగా వ్యవహరిస్తున్న టీపీసీసీ సభ్యులు నల్లపు దుర్గాప్రసాద్ (చర్ల) పార్టీలో తనకున్న పలుకుబడితో గతంలో ఆవుల విజయ భాస్కర్‌రెడ్డికి మండల కాంగ్రెస్ అధ్యక్ష పదవి ఇప్పించారు. మండల కేంద్రమైన చర్లలో అందుబాటుగా ఉండేవారికి అధ్యక్ష పదవి ఇవ్వాలని పార్టీ శ్రేణులు బలంగా కోరినప్పటికీ చర్లలోని ముఖ్య నాయకులందరిని దుర్గాప్రసాద్ మెప్పించి అధ్యక్ష పదవిని గొమ్ముగూడెం పంచాయతీకి చెందిన విజయ భాస్కర్‌రెడ్డికి ఇప్పించుకున్నారు. మండలంలో అందరు విజయ భాస్కర్‌రెడ్డిని నల్లపు దుర్గాప్రసాద్ కుడిభుజంగా చెప్పుకునేవారు. కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంగా ఉన్నప్పుడు విజయ భాస్కర్‌రెడ్డి బాగానే పనిచేశాడనే టాక్ వినిపించింది. అయితే ఎలక్షన్స్ సమయంలో పార్టీపంపిన డబ్బులు సరిగా పంపిణీ చేయలేదంటూ పార్టీలోకి కొందరు నాయకులు ఆయనపై తిరుగుబాటు చేసి డీసీసీ అధ్యక్షుడు పొదెం వీరయ్యకి పిర్యాదు చేసినా నల్లపు దుర్గాప్రసాద్ సపోర్టుతో ఆ ఆరోపణలను తిప్పికొట్టి అప్పట్లో పదవీగండం నుంచి బయటపడ్డారు. బిఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్‌లో చేరిన భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావుకి కాలక్రమేణా విజయ భాస్కర్‌రెడ్డి కొంత దగ్గర కావడం పొదెం వర్గీయులకు ఏమాత్రం నచ్చలేదు. ఓవైపు తెల్లం, మరో వైపు పొదెం గ్రూపుల నడుమ విజయ భాస్కర్‌రెడ్డి నలిగి పోతున్నారని చెప్పక తప్పదు. అందుకే ఆయన గోడమీది పిల్లివాటం వ్యవహరిస్తున్నట్లు కార్యకర్తలే బహిరంగంగా చెబుతున్నారు. పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత దుర్గాప్రసాద్‌కి ఆవుల విజయ భాస్కర్‌రెడ్డికి నడుమ దూరం పెరిగిందనే టాక్ వినిపిస్తోంది. ఈ దూరమే విజయ భాస్కర్‌రెడ్డిని చర్ల మండల కాంగ్రెస్ అధ్యక్ష పదవికి దూరం చేయబోతోందనే టాక్ మొదలైంది. అయితే ఇది గమనించిన విజయ భాస్కర్‌రెడ్డి పొదెం మద్దతు కోసం చాలా తెలివిగా ముందుచూపుతో తెల్లంపై వ్యతిరేక స్వరం స్టార్ట్ చేసినట్లు పార్టీలో బహిరంగంగా చర్చించుకుంటున్నారు. విజయ భాస్కర్‌రెడ్డి మెతక వైఖరి కారణంగానే పార్టీలో సీనియర్లకి గుర్తింపు లేకుండా పోయిందని, ఫలితంగానే వలస వచ్చిన పొంగులేటి వర్గం పెత్తనం చేస్తోందనే టాక్ నెలకొంది. తెల్లం వర్గాన్ని ఢీకొట్ట గలిగే వారికే మండల కాంగ్రెస్ అధ్యక్ష పదవి ఇవ్వాలని పాతతరం కాంగ్రెస్ శ్రేణులు డిమాండ్ చేస్తున్నారు. యంలో తుమ్మల వర్గం సపోర్టు తీసుకొని తెల్లం వర్గానికి చెక్ పెట్టాలని పొదెం వర్గం యోచిస్తోంది.

**సురేష్‌కి అందరి ఆశీస్సులు..**

చర్ల మండల కాంగ్రెస్ అధ్యక్ష పదవి రేసులో ఉన్న సుందరి సురేష్‌కి మాజీ ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షులు పొదెం వీరయ్య ఆశీశ్శులు మెండుగా ఉన్నాయని, అదే క్రమంలో తెల్లం వర్గం కూడా సురేష్‌ని వ్యతిరేకించదనే టాక్ పార్టీలో బాగా వినిపిస్తోంది. పార్టీలో అందరిని సమన్వయం చేయగల సత్తా, పార్టీ కోసం అవసరమైతే ఖర్చు చేయగల కెపాసిటీ ఆయనలో ఉన్నాయని పార్టీ శ్రేణులు చర్చించుకుంటున్నారు. సురేష్‌కి అధ్యక్ష పదవి ఇవ్వాలని యూత్ నుంచి సీనియర్లపై వత్తిడి కనిపిస్తోంది. ఈ విధంగా సుందరి సురేష్ అధ్యక్ష పదవి రేసులో ముందు వరుసలో ఉన్నారని క్యాడర్ భావిస్తోంది.

# మా సీఈఓలను మార్చకండి..

**వారి సమిష్టి కృషితోనే**
**వడ్ల కొనుగోలులో పెద్దపల్లి టాప్**

**సన్న వడ్లకు రూ.60 కోట్ల బోనస్**
**రైతులకు చెల్లించి రాష్ట్రంలోనే ముందంజ**

**కేడీసీసీబీ సుల్తానాబాద్ బ్రాంచ్**
**నూతన భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే**

**పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట**
**విజయ రమణారావు**





**సుల్తానాబాద్, మే 23 (నినాదం న్యూస్):** మా సీఈఓలను మార్చకండి, మంచిగా పని చేస్తుంద్రు అని కేడీసీసీబీ అధ్యక్షుడు కొండూరు రవీందర్‌రావుకు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు చెప్పారు. శుక్రవారం రూ.2 కోట్ల 50 లక్షలతో నిర్మించిన కేడీసీసీబీ సుల్తానాబాద్ బ్రాంచ్ నూతన సొంత భవనాన్ని ఎమ్మెల్యే విజయ రమణారావు, జిల్లా కేడీసీసీబీ అధ్యక్షులు రవీందర్‌రావు,స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 2012 లో కాంగ్రెస్ ప్రభుత్వహయాంలో పౌరసరఫరాల శాఖ మంత్రిగా శ్రీధర్‌బాబు ఉన్నప్పుడు మొదటిసారిగా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో సింగిల్ విండోలకు కొనుగోలు సెంటర్లను అప్పగించడం జరిగిందన్నారు. నాటి నుండి వాటిని విస్తరించి గ్రామ గ్రామాన రైతులకు అందు బాటులోకి తీసుకురావడం జరిగింది అని తెలిపారు. వీటితో రైతుల కష్టాలు గట్టెక్కిధాన్యాన్ని అమ్ముకోవడం సులభతరం అయిందన్నారు. ఇందులో కేడీసీసీబీ అప్పటి అధ్యక్షుడు రవీందర్రావు ముఖ్య భూమిక పోషించారని తెలిపారు. ఎలాంటి క టింగులు లేకుండా వడ్లు కొనుగోలు చేయడంలో పెద్దపల్లి నియోజకవర్గం తెలంగాణ రాష్ట్రంలోనే అగ్రభాగాన నిలవడం తనకుఎంతో గర్వంగా ఉందన్నారు. అలాగే, పెద్దపల్లి నియోజకవర్గంలో రూ.60 కోట్లను సన్నవడ్లకు బోనస్‌గా రైతులకు చెల్లించి రాష్ట్రంలోని ముందు ఉండడం జరిగిందని చెప్పారు.

**సింగిల్ విండోలకు సోలార్ యూనిట్లు**
**కేడీసీసీబీ అధ్యక్షులు రవీంద్రరావు**

రాష్ట్రంలో తొలిసారిగా పెద్ద పల్లి జిల్లాలో పిఏసిఎస్ లకు ప్రభుత్వం సోలార్ యూనిట్లు మంజూరు చేయడం ఎంతో సంతోషకరమని కేడీసీసీబీ అధ్య క్షుడు కొండూరు రవీందర్రావు అన్నారు.రైతుల సం క్షేమానికి తమ బ్యాంకు అభివృద్ధికి సింగిల్ విండోల అభివృద్ధికి ఎమ్మెల్యే విజయ రమణారావు ఎంతో కృషి చేస్తున్నారని చెప్పారు.పెద్దపల్లి నియోజకవర్గంలో రెండు, మంథని, రామగుండంలో ఒకటి చొప్పున సోలార్ యూనిట్లు ఏర్పాటు చేసి విద్యుత్ ఉత్పత్తి చేయడం జరుగుతుందని, ఈ ఉత్ప త్తుల ద్వారా ఆయా సింగిల్ విండోలు ఆర్థికంగా లాభాలు గడిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాశరా వు,కేడి సిసిబి ఉపాధ్యక్షులు పింగళి రమేష్, బ్యాంకు డైరెక్టర్స్ శ్రీగిరి శ్రీనివాస్, దేవరానేని మోహన్‌రావు, గోపాల్ రావు, వుచ్చిడి మోహన్‌రెడ్డి, సహకార సంఘాల జిల్లా అధికారి శ్రీమాల, కేడీసీసీబీ జిల్లా సిఈఓ సత్యనారాయణరావు, సింగిల్ విండో చైర్మన్లు జూపల్లి సందీప్‌రావు, కోట వీణ రాజ మల్లారెడ్డి, గడ్డం మహిపాల్ రెడ్డి, విజయ భాస్కర్‌రెడ్డి, డీజీఎం బ్రహ్మానందం రావు, ఏజీఎం మహేష్, సూపర్వైజర్ సాగర్ రెడ్డి,మున్సిపల్ కమిషనర్ మొహమ్మద్ నియాజ్, సంఘం సీఈవోలు బూరుగు సంతోష్ కుమార్, బొంగోని శంకరయ్య,వల్లకొండ రమేష్, సతీష్, నబియోద్దీన్‌లతో పాటు మాజీ ప్రజా ప్రతి నిధులు, రైతులు పలువురు పాల్గొన్నారు.

# రైస్ మిల్లుల వద్ద సకాలంలో ధాన్యం దించుకోవాలి



**జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

**నిర్దేశిత గడువు లోగా సిఎంఆర్ రైస్ డెలివరీ పూర్తి చేయాలి**

**సుల్తానాబాద్ లోని మిథీలా రైస్ మిల్లును ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**

**సుల్తానాబాద్, మే 23 (నినాదం న్యూస్):** రైస్ మిల్లుల వద్ద ధాన్యం సకాలంలో దించుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సుల్తానాబాద్ మండలం పూ సాల గ్రామంలోని మిథీలా ఇండస్ట్రీ రైస్ మిల్లును ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలుకేంద్రాల వద్ద నాణ్యత ప్రమాణాలను పూర్తిస్థాయిలో పరిశీలించిన తర్వాతే కొనుగోలు చేసి రైస్ మిల్లులకుతరలిస్తున్నామని, మిల్లులో వద్ద ధాన్యం వేచి ఉండకుండా వెంటనే దించుకోవాలని, ఎక్కడ ఎటువంటి కోతలు విధించడానికి వీలు లేదని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వం అందించిన ధాన్యానికి సంబంధించి సీ.ఎం.ఆర్. రైస్ ను నిర్దేశిత గడువులోగా సరఫరా చేయాలని కలెక్టర్ తెలిపారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్, డి.టి.సి.ఎస్.లు మహేష్, రవీందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



NINADAM CINEMA



# రాజమౌళితో మహేశ్ మూవీ..

**తదుపరి ఎవరంటూ అప్పడే ఊహాగానాలు**



'సూపర్ స్టార్' మహేష్ బాబు ప్రస్తుతం ఎస్ఎస్ రాజామౌళి దర్శకత్వంలో ఎస్ఎస్ఎంబీ 29 చేస్తున్న సంగతి తెలిసిందే. హాలీవుడ్ రేంజ్‌లో తెరకెక్కుతున్న ఈ సినిమా షూటింగ్ ఇటీవలే మొదలైంది. కొన్ని కీలక షెడ్యూల్స్ పూర్తి చేశాడు జక్కన్న. కానీ ఈ సినిమా ఎప్పుడు కంప్లీట్ అవుతుంది, అసలు షూటింగ్ ఎంతవరకు వచ్చిందనే విషయంలో అఫీషియల్ కన్ఫర్మేషన్ లేదు. కానీ మహేష్ నెక్స్ట్ ప్రాజెక్ట్ ఎస్ఎస్ఎంబీ 30 ఎవరితో చేయబోతున్నాడనే చర్చ మాత్రం జరుగుతోంది. ఎస్ఎస్ఎంబీ 29 రిలీజ్ అయ్యాక మహేష్ బాబుకి హాలీవుడ్ రేంజ్ స్టార్ డమ్ రావడం పక్కా. కాబట్టి నెక్స్ట్ ప్రాజెక్ట్ ను అంత ఈజీగా తీసుకునే ఛాన్స్ ఉండదు. ఖచ్చితంగా ఎస్ఎస్ఎంబీ 30 అంతకుమించి అనేలా ప్లాన్ చేయడం గ్యారెంటీ. మరి ఆఫ్టర్ ఎస్ఎస్ఎంబీ 29ని, మహేష్ బాబుని హ్యాండిల్ చేసే దర్శకుడు ఎవరంటే.. ఇద్దరు పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. లేటెస్ట్ ట్రెండ్ ప్రకారం.. ఇద్దరిలో ఎవరో ఒకరు ఫైనల్ అయ్యేలా కనిపిస్తున్నారు. పుష్ప సినిమాతో పాన్ ఇండియా బాక్సాఫీస్‌ను షేక్ చేసి, రాజమౌళి రికార్డ్ బ్రేక్ చేసిన సుకుమార్ మరోసారి మహేష్‌తో వర్క్ చేసే ఛాన్స్ ఉందని అంటున్నారు. వన్ నేనొక్కడినే సినిమాతో మహేష్ బాబుకి హిట్ ఇవ్వలేకపోయిన సుకుమార్.. ఈసారి ఆ ఛాన్స్‌ను వదులుకునేలా లేడు. కాబట్టి.. రాజమౌళి సినిమా తర్వాత సుకుమార్ సినిమా ఉండే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఇక సెన్సేషనల్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగ, మహేష్ బాబుతో సినిమా చేయడానికి ఎప్పటి నుంచో ప్రయత్నాల్లో ఉన్నాడు. ఆ మధ్య ఓ స్టోరీ లైన్ కూడా వినిపించినట్టుగా టాక్ వచ్చింది. ప్రస్తుతం ప్రభాస్‌తో స్పిరిట్ చేస్తున్న సందీప్.. ఆ తర్వాత రణబీర్ కపూర్‌తో యానిమల్ పార్క్ చేయనున్నాడు. కాబట్టి ఎస్‌ఎస్ఎంబీ 30 సందీప్ చేసే ఛాన్స్ లేకపోలేదు. మొత్తంగా.. సుకుమార్, సందీప్ రెడ్డిలలో ఎవరో ఒకరు మహేష్ నెక్స్ట్ ప్రాజెక్ట్ టేకప్ చేసేలా ఉన్నారనే చెప్పాలి. ఈ ఇద్దరు డైరెక్టర్లు చేసిన చివరి సినిమాలు పాన్ ఇండియా లెవల్లో హిట్ కొట్టాయి. కాబట్టి ఎవరు చేసినా పర్లేదు అని మహేష్ ఫాన్స్ అంటున్నారు.

# కేన్స్ ఫెస్టివల్‌లో ఐశ్వర్య ప్రత్యేకం

**డ్రెస్‌పై భగవద్గీత శ్లోకంతో ఆకట్టుకున్న అందాలరాశి**

కేన్స్ ఫిలం ఫెస్టివల్‌లో అందాల రాశి ఐశ్వర్యారాయ్ తన ప్రత్యేకతను చాటుకుంటోంది. 22వ సారి కేన్స్ వేడుకలకు హాజరయ్యారు ఐశ్వర్యారాయ్... మొదటిరోజు హాఫ్ వైట్ శారీలో భారతీయత ఉట్టిపడేలా రాయల్ లుక్‌లో కనిపించింది. రెండో రోజూ తన ప్రత్యేకతను చాటుకున్నారు. మోడ్రన్ దుస్తులు ధరించినప్పటికీ భారతీయ సంస్కృతి సంప్రదాయలకు విలువనిచ్చారు. తన డ్రెస్‌పై భగవద్గీత శ్లోకంతో అందరి దృష్టిని ఆకర్షించారు. ఈ ఫొటోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. ప్రముఖ డిజైనర్ గౌరవ్ గుప్తా ఈ విషయాన్ని వెల్లడిస్తూ ఫొటోలు షేర్ చేశారు. 'ఐశ్వర్య ధరించిన డ్రెస్‌కు ఒక ప్రత్యేకత ఉంది. ఆ బనారసీ కేప్‌పై 'భగవద్గీతలోని 'కర్మణ్యేవాధికారస్తే మా ఫలేషు కదాచన' అనే శ్లోకాన్ని చేతితో సంస్కృతంలో ఎంబ్రాయిడరీ చేశారు' అని తెలిపారు. దీంతో ఈరోజు ఐశ్వర్య ఆధ్యాత్మిక ప్రాముఖ్యతను, భగవంతుడు అందించిన అమూల్య సంపద భగవద్గీత గొప్పతనాన్ని ప్రపంచానికి చాటిచెప్పారు. ఐశ్వర్య రెండోరోజు లుక్‌పై నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు. అలాగే భగవద్గీతకు ఇటీవల యునెస్కో (జఔఇఃూఅక్ష) మెమొరీ ఆఫ్ వరల్డ్ రిజిస్టర్‌లో చోటు లభించిన విషయం తెలిసిందే. ఈ విషయాన్ని ఐశ్వర్య ప్రపంచానికి చాటిచెప్పడం కోసం ఈ డ్రెస్ ధరించి ఉంటారని అభిప్రాయపడుతున్నారు. తొలిరోజు కూడా ఈ కేన్స్ క్వీన్ తన లుక్‌తో అందరి దృష్టిని ఆకర్షించారు. కొన్నేళ్లుగా కేన్స్‌లో మెరుస్తున్న ఈ భామ ఈసారి భారతీయత ఉట్టిపడేలా.. చీరకట్టుతో నుదుటిన సిందూరం పెట్టుకొని సినీప్రియుల దృష్టిని ఆకట్టుకున్నారు.



# డైరెక్టర్ బాబీకి చిరు కానుక



మెగాస్టార్ చిరంజీవి, డైరెక్టర్ బాబీకి ఉన్న అనుబంధం అందరికీ తెలిసిందే. చిరంజీవికి స్వయంగా ఫ్యాన్ అయిన బాబీ.. ఫ్యాన్ బాయ్ సినిమా అంటూ గతంలో చిరుతో వాల్తేరు వీరయ్య మూవీ తీసి మంచి హిట్ ఇచ్చాడు. అప్పటి నుంచి ఇద్దరి నడుమ మంచి సాన్నిహిత్యం కొనసాగుతోంది. త్వరలోనే చిరుతో మరో మూవీ తీసేందుకు కూడా రెడీ అవుతున్నాడు. ఈ క్రమంలోనే చిరంజీవి డైరెక్టర్ బాబీకి ఖరీదైన గిఫ్ట్ ఇచ్చాడు. తాజాగా ఆ ఫొటోలను పంచుకున్నాడు బాబీ. చిరంజీవి ఖరీదైన వాచ్ ను బాబీకి గిఫ్ట్ ఇచ్చాడు. దీనిపై బాబీ స్పెషల్ ట్వీట్ చేశాడు. 'చిరంజీవి గారి నుంచి నాకు మెగా సర్ ప్రైజ్ వచ్చింది. ఈ బహుమతికి అస్సలు వెలకట్టలేను. థాంక్యూ అన్నయ్య. ఈ గిఫ్ట్ ను ఎప్పటికీ గుర్తుంచుకుంటా' అంటూ రాసుకొచ్చాడు బాబీ. ఈ ట్వీట్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. చిరంజీవి గతంలో చాలా మందికి ఇలాంటి గిఫ్ట్ లు ఇచ్చారు. ఇంటికి పిలిచి భోజనాలు పెట్టి వారిని ఎంకరేజ్ చేస్తుంటారు. ఇప్పుడు బాబీకి కూడా అలాంటి గిఫ్ట్ తో ఎంకరేజ్ చేశారని ఆయన ఫ్యాన్స్ అంటున్నారు.

Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741